Dwaraka

సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Fallow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

శుక్రవారం ● 5 జనవరి 2018 ၊ సంపుటి : 20 సంచిక : 160 ၊ ఎడిటర్ : వి.వి.రమణమూర్తి ၊ 8 పేజీలు ၊ వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

మౌన పోరాటం



వీఎస్ఈజెడ్‌లో గిరిజన మూగ బాలికపై జరిగిన అత్యాచారానికి నిరసనగా బదిరులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. మాట్లాడలేని వాళ్ల ఆగ్రహం వెనుక ఉన్న ఆవేదన చూపరుల గుండెను పిండేసింది. -న్యూస్‌లీడర్-విశాఖపట్నం

హెచ్‌బీఎల్‌పై ఈగ వాలనివ్వడం లేదు



- ముగ్గురి అరెస్టుతో సరిపెట్టేసిన పోలీసులు
- అసలు సూత్రధారులను వదిలేసారు
- కాంట్రాక్టర్‌పైనా చర్యలు తప్పనిసరి

విశాఖక్రైం,న్యూస్‌లీడర్: దువ్వాడ వీఎస్ఈజెడ్‌లో గల హెచ్‌బీఎల్ పవర్ ప్రాజెక్ట్స్ సంస్థపై పోలీసులు ఈగ వాలనివ్వడం లేదు. ఆ కంపెనీకిపై ఖాకీలకు ఎందుకంత మమకారమో తెలియడం లేదు.మూగ గిరిజన బాలికపై జరిగిన అత్యాచారం కేసులో హెచ్‌బీఎల్ పవర్ ప్రాజెక్ట్స్ సంస్థను పోలీసులు పక్కన పెట్టడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసుకు సంబంధించి ఇంత వరకు పోలీసులు ఎ1గా బస్సు డ్రైవర్ చింతాడ విశ్వనాథం, ఎ2గా అసిస్టెంట్ సెక్యూరిటీ అధికారి సూర్య ప్రకాశరావు, ఎ3గా బస్సు యజమాని అప్పలరాజును పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేయకుండా ఉండేందుకు బాధితురాలికి డబ్బు ఆశ చూపిన నేరం కింద సెక్యూరిటీ అధికారి సూర్యప్రకాశరావుని, బస్సు యజమాని అప్పలరాజుకి కేసులో బాధ్యులను చేస్తున్నట్టు పోలీసులు తమ విచారణ పత్రంలో పేర్కొన్నారు. కానీ నిజానికి కేసును రాజీ చేసేందుకు గాను బాలికకు లక్ష పాతిక వేల రూపాయలు ఇచ్చేందుకు జరిగిన చర్చల్లో హెచ్‌బీఎల్ వైజాగ్ ఇన్‌ఛార్జి ఉమాపతి, హెచ్ఆర్ శ్రీనివాస్ కూడా ఉన్నారు. బాలికకు ఇచ్చిన డబ్బులో పాతిక వేల రూపాయలు తీసుకుని ఇప్పుడు పోలీసులు అరెస్టుచేసిన వారితో పాటుగా వీళ్లు కూడా మందు పార్టీ చేసుకున్నారు. కానీ పోలీసులు హెచ్‌బీఎల్‌కు చెందిన ఇద్దరు అధికారులను, సంస్థను విడిచి పెట్టేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనపై హెచ్‌బీఎల్ పరిశ్రమ విధానం చాలా మొండిగా ఉంది. తమ కంపెనీ పరిధిలో జరగలేదు గనుక తమకు ఏమిటి సంబంధం అని ప్రశ్నిస్తోంది. మరి తమ కంపెనీ పరిధిలో జరగని ఘటనను రాజీ చేసేందుకు ఆ కంపెనీ ప్రతినిధులు ఎందుకు చర్చలు జరిపారన్నదే ఇక్కడ ప్రశ్న. అలాగే హెచ్‌బీఎల్‌కు సంబంధం లేకపోతే ఘటన వీఎస్ఈజెడ్ ఆవరణలోనే జరిగినందున కనీసం వీఎస్ఈజెడ్ అయినా బాధ్యత వహించాల్సి ఉంటుంది. కానీ ఎస్ఈజెడ్ అసిస్టెంట్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాసరావు తమకు ఎలాంటి

మిగతా 2లో ▶

ఆట అపహాస్యం

జాగింగ్ షూలతో ఫుట్‌బాల్
యూనిఫాం కూడా లేని వైనం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖలో జరుగుతున్న నకిలీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో కనీస విలువలు పాటించడం లేదనే విమర్శలు

మిగతా 2లో ▶



ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఫుట్‌బాల్ క్రీడాకారులు

పంజా విసురుతున్న భూతాపం

- మానవాళి మనుగడకి పెనుసవాలు మారిన వైనం
- 1.5 డిగ్రీలకు దాటకూడదన్న అధ్యయనాలు
- రెండు డిగ్రీలకు చేరితే అనర్థాలే
- కార్బన్ ఉద్గారాల నియంత్రణ అత్యవసరం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: భూతాపం వల్ల సమీప భవిష్యత్తులో అనర్థాలు తప్పవని వివిధ అధ్యయనాలు చాలా కాలం నుంచి వెల్లడిస్తూనే ఉన్నాయి. నానాటికీ పెరుగుతున్న కాలుష్యం, గ్రీన్‌హౌస్ ఉద్గారాల విడుదల మొదలైన వాటితో భూతాపం ఆందోళనకర స్థాయిలో పెరుగుతోంది. రాబోయే ప్రమాదాన్ని గుర్తించి ప్రపంచ దేశాలు ఇప్పటికే భూతాపాన్ని తగ్గించే అంశంపై అనేక సార్లు సమావేశాలు నిర్వహించి, పలు నిర్ణయాలు తీసుకున్నాయి. వివిధ పరిశోధనల నివేదికలను అధ్యయనం చేసిన పిదప భూతాపం రెండు డిగ్రీలకు మించకూడదని నిర్ణయిస్తూ, అందుకు కావలసిన చర్యలను అన్ని దేశాలు చేపట్టాలని నిర్ణయించుకున్నాయి. దీని ప్రకారం ఎక్కువ మొత్తంలో గ్రీన్ హౌస్ ఉద్గారాల విడుదలకు కారణమవుతున్న దేశాలన్నీ తమ పరిశ్రమల ఉద్గారాలను

మిగతా 3లో ▶

ఒక్కటై ఉద్యమించారు

వీఎస్ఈజెడ్‌లో అత్యాచారంపై అడుగడునా ఆందోళనలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : గిరిజన బదిర బాలికపై అత్యాచార ఘటనను ఖండిస్తూ గిరిజన, మహిళా, బదిర, వికలాంగ, విద్యార్థి సంఘాల ప్రతినిధులు గళమెత్తారు. సమాజం తలదించుకునేలా జరిగిన సంఘటను తీవ్రంగా ఖండించారు. గిరిజన బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని, విషయం బయటకు రాకుండా సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ), గిరిజన సంఘం, ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బధిరులతో కలిసి జీవీయంసీ ఎదురుగా గల గాంధీ విగ్రహం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులు

మిగతా 2లో ▶



జీవీఎంసీ ఎదురుగా గాంధివిగ్రహం వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం

కేప్‌టౌన్‌లో తలకిందులుగా త్రివర్ణ పతాకం



కేప్ టౌన్: జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఏవైనా పోటీలు జరుగుతుంటే ఆతిథ్యం ఇస్తున్న దేశంతో పాటు ఆ టోర్నీలో పాల్గొన్న ఆయా దేశాల జాతీయ జెండాలు రెపరెపలాడుతూ కనిపిస్తుంటాయి. అలాగే క్రికెట్‌లో ఆతిథ్య దేశ జాతీయ జెండాతో పాటు ఆ దేశ క్రికెట్ బోర్డుకు సంబంధించిన జెండా, అలాగే పర్యాటక జట్టు జెండాలు మైదానంలో ఓ పక్కన ఎగురుతూ ఉంటాయి. ఇప్పుడు

మిగతా 2లో ▶

అగ్రశ్రేణి నుంచి ధోనీ ఔట్ ?

ఎసరు పెట్టాలనుకుంటున్న బీసీసీఐ



దిల్లీ: భారత మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ 'ఎ' గ్రేడ్‌కు బీసీసీఐ ఎసరు పెట్టినట్లు తెలుస్తోంది.అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు ప్రకటించిన ధోనీని బీసీసీఐ అగ్రశ్రేణి కాంట్రాక్టులో ఉంచడంపై ఇప్పటికే పలువురు అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తాజా కాంట్రాక్టులో అతడి పేరును అగ్రశ్రేణి నుంచి తప్పించాలని బీసీసీఐ అడ్మినిస్ట్రేషన్ కమిటీ(సీవోఏ) భావిస్తున్నట్లు సమాచారం. ఆటగాళ్ల జీతాలు

మిగతా 3లో ▶

జగమేమాయ!



ఇదివరకటిలా మనం కష్టపడక్కర్లేదు సార్... సాక్ష్యాలు, వీడియోలు వాళ్ళే ఇస్తున్నారు.. మనం అరెస్టులు, సస్పెన్షన్లు చేస్తే చాలు..!

సిగ్గులేని సిటీ పోలీసులు

- నిందితులుగా మారుతున్న పోలీసులు
- అయితే లంచం లేదంటే లైంగిక వేధింపులు
- పోలీసు అధికారుల తీరుపై విమర్శల వెల్లువ



విశాఖ క్రైం, న్యూస్‌లీడర్ : సిటీ పోలీసులకు పూర్తిగా సిగ్గు లేకుండా పోతోంది. వారున్న స్థాయిని, బాధ్యతను మర్చిపోయి జులాయిల కంటే హీనమైన బుద్ధితో వ్యవహరిస్తున్నారు. నేరాలను అదుపు చేయాల్సిన వారే నేరాలు చేస్తూ దోషులుగా నిలబడుతున్నారు. అయితే లంచాలు, లేకుంటే లైంగిక వేధింపులు. ఏదో ఒకటి చేస్తూ నిత్యం వార్తలకెక్కుతూ పోలీసు శాఖ పరువు తీస్తున్నారు. ప్రజలకు చేరువకండి. మెరుగైన సేవలు అందించండి. న్యాయం చేయండి అంటూ పోలీస్ కమిషనర్ పదేపదే చెబుతున్నప్పటికీ వాళ్ల చెవికెక్కడం లేదు. ఖాకీలంటే గౌరవం,

మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | శుక్రవారం 5-1-2018



హెచ్‌బిఎల్‌పై ఈగ వాలన్విడం లేదు

(మొదటిపేజీ తరువాయి)

సంబంధం లేదని, వుడా చూసుకుంటుందని చెప్పడంతో ఎవరికి వారుగా తప్పించుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు బయటపడుతున్నాయి. హెచ్‌బీఎల్ సంస్థ యాజమాన్యం కూడా కనీసం స్పందించడం లేదు. హెచ్‌బీఎల్ అధికారుల ప్రమేయాన్ని పోలీసులు రుజువు చేయకపోతే కేసును నీరు గార్చినట్లే అవుతుంది. ఈ మేరకు వారిని కూడా బాధ్యులను చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది.

వాస్తవం ఇది...

అత్యాచారం తర్వాత కేసు మాఫీకి జరిగిన చర్చల్లో హెచ్‌బీఎల్ వైజాగ్ ఇన్‌ఛార్జి ఉమాపతి, హెచ్ఆర్ శ్రీనివాస్ హెచ్‌బీఎల్ సిబ్బంది మొత్తం పాల్గొన్నారు. విషయాన్ని అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ ప్రకాశరావుకు తెలియజేయగా ఆయన ఆ సమయంలో విజయగనరంలో ఉన్నానని చెప్పారు. అలాగే ఈ విషయాన్ని వారు వీఎస్ఈజెడ్ డవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాస్‌కు తెలియజేయగా ఆయన అదే విషయాన్ని జేడీసీ త్రినాథ్ కుమార్‌కి కూడా తెలిపారు. కానీ వీఎస్ఈజెడ్ కమిషనర్‌కు మాత్రం సమాచారం ఇవ్వలేదు. అలాగే పోలీసులకు కూడా తెలియనివ్వలేదు. ఇన్‌ఛార్జి ఉమాపతి, హెచ్ఆర్ శ్రీనివాస్ హెచ్‌బీఎల్ కాల్‌డేటాను పోలీసులు పరిశీలిస్తే గనుక నిజాలు బయటకు వచ్చే అవకాశాలున్నాయి.

రక్త స్రావంతోనే నడుచుకుంటూ.....

అత్యాచారం తర్వాత బాధితురాలితో బేరం మాట్లాడిన హెచ్‌బీఎల్ అధికారులు తదుపరి ఆమె తన నివాస ప్రాంతానికి వెళ్లేందుకు కనీసం వాహనం కూడా ఏర్పాటు చేయలేదు. వీఎస్ఈజెడ్ నుంచి దువ్వాడ గ్రామానికి వెళ్లేందుకు ఆటోలు ఉండవు. దాంతో బాధితురాలు తీవ్ర రక్త స్రావంతోనే సుమారు నాలుగు కిలో మీటర్లు నడుచుకుంటూ వెళ్లాల్సి వచ్చింది.

వైద్యం ఎవరు చేయించారు ?

బాధితురాలికి 20వేల రూపాయల ఖర్చుతో వైద్యం చేయించినట్లుగా పోలీసులు తమ విచారణ పత్రంలో పేర్కొన్నారు. అయితే ఆ డబ్బు ఎవరి చేతుల మీదుగా ఖర్చు పెట్టారనేది తేలాల్సిన విషయం. అలాగే వైద్యం ఎక్కడ చేయించారు ? దానికి సంబంధించి బిల్లులు ఎక్కడ ఉన్నాయి ? అనేది కూడా తెలియాలి. కానీ పోలీసులు ఇవేవీ విచారించకుండానే వదిలేశారు. అంటే మొత్తానికి హెచ్‌బీఎల్ అధికారుల ప్రస్తావన తేకుండానే పోలీసులు తమ విచారణను ముగించాలని చూస్తున్నట్టు తెలుస్తోంది.

ఎవరా కాంట్రాక్టర్ ?

అభం శుభం తెలియని మూగ గిరిజన బాలికను తోట పనిలో పెట్టిన కాంట్రాక్టర్ ఎవరనేది కూడా ఇప్పుడు తెలియాల్సిన అవసరం ఉంది. అతనికి వుడా ఎప్పుడు కాంట్రాక్టు అప్పగించింది ? కాంట్రాక్టు విలువ ఎంత ? ఆ బాలికకు ఎంత చెల్లిస్తున్నారు ? వాస్తవంగా కనీస వేతనం ఎంత చెల్లించాలి ? అనేవన్నీ ఇక్కడ కీలకమే. ఎందుకంటే మైనర్ బాలికను పనిలో పెట్టుకోవడం అనేది చిన్న విషయం కాదు. అలాగే అతడు అలా పనిలో పెట్టడం వలనే ఈ ఘటన జరిగిందనే కోణంలోను ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్ ఎవరనేదానిపై విచారణ చేపట్టి, మైనర్ బాలికను పనిలోకి తీసుకోవడం ద్వారా పరోక్షంగా అత్యాచారానికి కారకుడిగా భావించి శిక్షించాలని ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఒక్కటై ఉద్యమించారు

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ పొట్టగడవక కూలి పని కోసం అరకు నుంచి విశాఖ వచ్చి, దువ్వాడ వీఎస్ఈజెడ్‌లో గార్డెనింగ్ పనిచేసుకుంటున్న గిరిజన బధిర యువతిపై అత్యాచారం చేసి, హింసించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంతేగాక విషయం బయటకు రాకుండా మానానికి వెలకట్టి సెటిల్‌మెంట్ చేయడం దారుణమన్నారు. నిందితులపై నిర్భయ కేసును నమోదు చేయాలన్నారు. మైనర్ బాలికను ఉద్యోగంలో చేర్చుకోవడం చట్ట విరుద్ధమని, ఇందుకు బాధ్యులైన కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. బాధితురాలికి సత్వర న్యాయం చేకూర్చాలని, రూ. 30 లక్షతో పాటు ఉద్యోగం, ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డి) రాష్ట్ర అధ్యక్షుడు అప్పలనాయుడు, ప్రతినిధి లక్ష్మి, గిరిజన సంఘం సహాయ కార్యదర్శి వరలక్ష్మి, పృథ్వి రాజు, జిల్లా బధిరుల సంఘం నాయకులు చంద్రశేఖర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ద్రాక్షాయణి, నగర అధ్యక్షురాలు బి.సూర్యమణి, గాజువాక శాఖ కార్యదర్శి సంతోషి, కంచరపాలెం కార్యదర్శి బి.ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆట అపహాస్యం

(మొదటిపేజీ తరువాయి)

వినిపిస్తున్నాయి. విజయవాడ దరి మైలవరంలో అధికారిక ఫుట్‌బాల్ టోర్నీ జరుగుతుండగా , సంఘ అధ్య క్షుడిగా చెప్పుకుంటున్న గోపాలకృష్ణ ఆధ్వర్యంలో అంతర్ జిల్లా బాలుర ఫుట్‌బాల్ టోర్నీ నిర్వహించడం పట్ల ఆది నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్త మైంది. అయితే ఈ టోర్నీలో పాల్గొ న్న చాలా జట్లు ఆటకు సంబంధించి కనీస అవసరాలైన స్పోర్ట్స్ కిట్, యూనిఫాం సైతం వినియోగించక పోవడాన్ని ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఆఖరకు ఆటలో జాగింగ్ షూస్‌ను వినియోగిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కేవలం నామమాత్రం పంతం నెగ్గించుకోవ దం కోసమే గోపాలకృష్ణ ఈ అర్థరహిత పోటీలను నిర్వహిస్తున్నా రనేది నిస్సందేహం. అయితే విలు వలు గాలికొదిలేయడం బాధాకరం. కొద్ది కాలం క్రితం గోపాలకృష్ణ అనే వ్యక్తి అధ్యక్షుడిగా జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్‌కు కార్యవర్గం ఎన్నికైం దంటూ ప్రకటనలు వెలువడ్డాయి. వెనువెంటనే దీనిని సంఘ జిల్లా అధ్యక్షుడు యల్లపు రఘురాం ఖండించారు. కోర్టు వ్యాజ్యం నడుస్తున్నందున ఆ ఎన్నిక చెల్లదని, ఈ మేరకు క్రీడా శాఖ అధికారులను అప్రమత్తం చేయాలని కలెక్టర్‌ను కోరారు. విజయవాడలో సమావేశం ఏర్పాటు చేసి షోకాజ్ నోటీసు జారీ చేశారు. అయినా గోపాలకృష్ణ మారలేదు. తానే అధ్యక్షుడినంటూ ఇక్కడ టోర్నీ ఏర్పాటు చేశారు. పైగా అది కూడా కనీస నియమాలు పాటించకుండా. దాంతో ఫుట్‌బాల్ అసోసియేషన్ పరువు పోతోంది. జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి గోపాలకృష్ణపై చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరుతున్నారు.

త్రివర్ణ పతాకం

(మొదటిపేజీ తరువాయి)

ఇదంతా ఎందుకంటే దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌లో మన త్రివర్ణ పతాకాన్ని తిరగేసి ఎగురవేశారు. ఆ తర్వాత గుర్తించి సరి చేశారు. ప్రస్తుతం కోహ్లీ సేన దక్షిణాఫ్రికాలో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. కేప్‌టౌన్‌లో న్యూలాండ్స్‌లో టీమిండియా గత కొద్ది రోజుల నుంచి క్రమం తప్పకుండా ప్రాక్టీస్ సెషన్స్‌లో పాల్గొంటోంది. ఇరుజట్ల మధ్య మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జనవరి 5న మొదటి టెస్టు ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో కేప్‌టౌన్ మైదానాన్ని సిబ్బంది మ్యాచ్ కోసం సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా మన దేశ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఆ తర్వాత ఎవరో వచ్చి భారత పతాకాన్ని తప్పుగా ఉంచినట్లు గుర్తించి మైదానం సిబ్బందికి సూచించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది తమ తప్పును సరిదిద్దుకున్నారు. సిబ్బంది తప్పును సరిదిద్దుకునేలోపే ఇందుకు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడం మొదలుపెట్టాయి.

సిగ్గులేని పోలీసులు

(మొదటిపేజీ తరువాయి)

భయం పోయి ప్రజలను వారు అసహ్యించుకునే స్థాయికి దిగజారిపోతున్నారు. న్యాయం కోసం పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కాలంటే వణికి పోతున్నారు. సమస్యకు పరిష్కారం కోసం వెళ్తే అక్కడ కొత్త సమస్యలు ఎదురవుతాయని భయపడుతున్నారు. విశాఖ నగర పోలీసు అధికారుల తీరు తరచుగా వివాదాస్పదమవుతోంది. తమ అధికారంతో బెదింపులకు పాల్పడడం, లొంగకపోతే తప్పుడు కేసులు పెట్టడం పరిపాటిగా మారింది. ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నవారు ఓ అడుగు ముందుకేసి ఏకంగా నేరగాళ్లతోనే చేతులు కలిపి చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. నగర పరిధిలో పనిచేస్తున్న కొంతమంది పోలీసు అధికారుల తీరుతో అభం శుభం ఎరుగని అమాయక ప్రజలకు క్షణక్షణం గండంగా మారింది. మగాడు పోలీసు స్టేషన్‌కెళ్తే జేబు దండిగా ఉండాలి. ఆడవాళ్లు వెళ్తే అన్నీ అర్పించేసుకోవాలి. లేకుంటే నిత్యం వేధింపులు, బెదిరింపులు. ఇది నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీసుస్టేషన్‌ల్లో అధికారుల తీరు. కొంత మంది సీఐల పరిస్థితి ఎలా ఉందంటే భర్త తనను ఇబ్బంది పెడుతున్నాడని ఒక భార్య స్టేషన్‌కెళ్తే కేసు పెట్టి భర్తను జైలుకు పంపుతున్నారు. ఉత్తర క్షణంలో ఆ ఒంటరి ఆడదానిపై లైంగిక వేధింపులకు దిగుతున్నారు. ఇంతటి దయనీయ పరిస్థితి ఇక్కడ నెలకొంది. ఒక పక్క తప్పుడు అధికారులకు శిక్షలు పడుతూనే ఉన్నా మార్పు రావడం లేదు.

దాసరి రవిబాబు కేసు...

ఇటీవల చోటు ఏసీపీ దాసరి రవిబాబు కేసు భారీ సంచలనం రేపింది. మాజీ ఎంపీపీ కాకర పద్మలతను శారీరకంగా అనుభవించి ఆమె పెళ్లి చేసుకోమనే సరికి చంపించడం అనేది తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఎంతో బాధ్యతాయుతమైన పోలీసు అధికారిగా ఉంటూ హత్య చేయించిన కేసులో ఆయన ప్రస్తుతం జైల్లో ఊసలు లెక్కబెడుతున్నాడు. ఈ ఘటనతో పోలీసు శాఖ పరువు పోయింది.

రాజస్థాన్‌లో అరెస్టయి...

దొంగలను పట్టుకోవడానికి రాజస్థాన్ వెళ్లిన నగర పోలీసులు దొంగల నుంచి లంచం తీసుకుంటూ అక్కడి ఏసీబీకి పట్టుబడిన సంగతి తెలిసిందే. చోరీ సొత్తును రికవరీ చేయాల్సింది పోయి దొంగలతో వాటాలు పంచుకోవాలని చూసినందుకు ఇప్పటి వరకు వాళ్లు అక్కడ జైల్లోనే ఉన్నారు. వాళ్లకి కనీసం బెయిల్ రావడం లేదు. ఈ సంఘటనతో ఖాకీల పరువు పూర్తిగా మంటగలిసిపోయింది.

తాజాగా త్రీటౌన్ సీఐ...

మహిళను లైంగికంగా వేధించిన కేసులో తాజాగా త్రీటౌన్ సీఐ బెండి వెంకటరావుపై సస్పెన్షన్ వేటు పడింది. కీచక భర్త నుంచి రక్షణ కావాలని పోలీసులను ఆశ్రయించిన మహిళలను ఆయన లైంగికంగా వేధించాడు. ఫోన్ కాల్స్, వాట్సాప్‌లో అసభ్య మెసేజ్‌లు చేశాడు. ఆయా ఆధారాలతో ఆమె నగర పోలీసు కమిషనర్‌ను ఆశ్రయించగా అతను వెంటనే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ తాజా ఘటనతో పోలీసు శాఖపై ఉన్న కొద్దిపాటి నమ్మకం కూడా పోయింది.

గతంలో ఇలాంటి సంఘటన..

ఆరిలోవ పోలీస్‌స్టేషన్ సీఐగా ఉన్నప్పుడు ఎలియాబాబు అధికారాన్ని అడ్డుగా పెట్టుకొని విచారణ పేరుతో ఓ మహిళను లోబరుచుకోవడానికి ప్రయత్నించారు. విసుగుచెందిన బాధితురాలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. విచారణలో ఆరోపణలు వాస్తవంగా తెలిసింది. సీఐ బాధితురాల్ని మాటలతో వేధించి బెదిరించారు. తనకు లొంగకపోతే కేసు బనాయిస్తామని బెదిరింపులతో లోబర్చుకునే ప్రయత్నాలు చేశారు. ఆమెను శారీరకంగా లోబరుచుకునేందుకు సిద్ధపడ్డారు. నిఘా కెమెరాలు ఆధారంగా సీఐ ఆమెను సినిమాలకు తీసుకు వెళ్లి బెదిరించినట్టు తేలింది. ఈ వరుస సంఘటనలు పోలీసుల పరువును రోడ్డున పడేయగా, ప్రజల నుంచి మాత్రం తీవ్ర వ్యతిరేకత, విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కొరడా ఝుళిపించిన సీపీ యోగానంద్

పోలీస్‌శాఖ పరువు తీసేలా వ్యవహరిస్తున్న ఖాకీలపై నగర పోలీస్ కమిషనర్ టి.యోగానంద కొరడా ఝుళిపించారు. త్రీటౌన్ సీఐ వెంకటరావుపై వేటు వేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో వివాదాల్లో తలదూర్చి అడ్డగోలుగా వ్యవహరించే ఖాకీల్లో కలకలం ప్రారంభమైంది. గతంలో రవిబాబు విషయంలోను ఆయన గట్టిగానే స్పందించారు. రాజస్థాన్‌లో పోలీసులు అరెస్టయిన సందర్భంలో కూడా మన పోలీసులదే తప్పు అంటూ నిజాయితీగా వ్యాఖ్యా నించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారెవరైనా చర్యలు తప్పవని ఆయన హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

Dwaraka

సంచలన వార్తాపత్రిక **లీడర్** విశాఖపట్నం సిటీ

5న డయల్ యువర్ యూనివర్సిటీ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రతినెల మొదటి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ వర్సిటీ కార్యక్రమం ఈ నెల 5వ తేదీ శుక్రవారం జరుగుతుందని ఏయూ డిప్యూటీ రిజిస్ట్రార్ జె. ఆదిలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు,వారి తల్లిదండ్రులు శుక్రవారం ఉదయం 10.30గంటల నుంచి 11.30గంటల మధ్యకాలంలో 089 12844455 నెంబర్‌కు ఫోన్ చేసి నేరుగా అధికారులతో మాట్లాడి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

బాధితులందరికీ న్యాయం చేస్తాం


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కారెం శివాజీ

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
బాధితులందరికీ తగిన న్యాయం చేస్తామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ హామీ ఇచ్చారు. నగరానికి విచ్చేసిన ఆయన ప్రభుత్వ అతిథి గృహంలో గురువారం వివిధ సమస్యలపై బాధితులు, ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెర్రిపోతులపాలెం సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టేందుకు నగరానికి విచ్చేశానని తెలిపారు. ఇప్పటికే బాధితురాలు దుర్గకు న్యాయం చేసామని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకొని పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దువ్వాడ వీఎస్ఈజెడ్‌లో గిరిజన బాలికపై అత్యాచారం దారుణమన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విశాఖ జిల్లాలో మహిళలపై దాడుల సంఘటనలు ఎక్కువవుతున్నాయని ఆందోళన చెందారు. పోలీసు, రెవిన్యూ శాఖ వైఫల్యం వల్లే సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో పోలీసులు కేసు నమోదు చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసులను సీరియస్‌గా తీసుకొని సత్వరమే అట్రాసిటీ కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. దువ్వాడలో గిరిజన యువతిపై అత్యాచారిని పాల్పడిన నిందితు డిపైన, కేసులో సంబంధం వున్న అందిరిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తనకు పూర్తిస్థాయిలో న్యాయం చేకూర్చాలని జెర్రిపోతుల పాలెంనకు చెందిన బాధిత మహిళ దుర్గ ఎస్సీ, ఎస్టీ ఛైర్మన్‌కు అందజేశారు. తనకు ప్రభుత్వం న్యాయం చేసిందని, అయితే తనపై, మిగతా వారిపై అక్రమంగా బనాయించిన కేసులను కూడా తొలగించాలని కోరారు.

రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నిలపడమే లక్ష్యం


జన్మభూమి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి గంటా

మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో నంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతగానో శ్రమిస్తున్నారని మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. దక్షిణ నియోజకవర్గ పరిధిలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో గురువారం మంత్రి గంటా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన తరువాత లోటు బడ్జెట్‌లో వున్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తు న్నారన్నారు. జన్మభూమిలో భాగంగా పేద ప్రజలకు ఇళ్ళు, రేషన్‌కార్డులు, పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రూ.40 కోట్లతో ఫిషింగ్ హార్బర్‌ను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి చంద్రబాబు పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల సత్తా ఒక్క చంద్రబాబుకు మాత్రమే ఉందన్నారు. ఆయన నాయకత్వంలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారుర. విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంతో ప్రజలందరికీ భరోసా లభిస్తోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ నియోజకవర్గంలో క్రమం తప్పకుండా డయల్ యువర్ ఎమ్మెల్యే, ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మహిళలకు ముగ్గులు పోటీలు, వంటలు నిర్వహించారు. గర్భిణీలకు శ్రీమంతం జరిపి, సారె అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక అధికారి, ఏపీఈపీడీసీఎల్ ఎం.ఎం.నాయక్, జీవీయంసీ కమిషనర్ హరినారాయణన్, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

7న ఆంధ్రా వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:
ఆంధ్రా బాడీలిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న ఆంధ్రా వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు ఎస్. శివశంకర్ తెలియజేశారు.
ప్రముఖ బాడీ బిల్డర్ స్వర్గీయ కిలాని అప్పల నారాయణ జ్ఞాపకార్థం 7వ తేది ఉదయం 9 గంటల నుండి వెయిట్‌చెకప్ జరుగుతుందని, 10 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా 60 కేజీల లోబడి, రెండు విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో పాల్గొనదలిచిన వారు వయస్సు ధృవీకరణ, ఆధార్ జిరాక్స్ కాపీలు తీసుకురావాలని అన్నారు.
పోటీలలో విజేతలకు 20, 21 అమృత్‌సర్‌లో జరిగే 9వ జాతీయ పోటీలకు ఆంధ్రరాష్ట్ర జట్టును పంపిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు ప్రధాన కార్యదర్శి కిలాని గణేష్ 8852 03519, 98666 03715 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్న బీజేపీ



ఆమ్ ఆద్మీ పార్టీ ఆగ్రహం

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్:
ఢిల్లీ రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వానికి పెరు గుతున్న జనాదరణను ఓర్వలేక కేంద్ర బీజేపీ ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు సృష్టించి ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకోవడం తగదని దీనిని ఖండిస్తున్నామని ఆమ్ ఆద్మీ పార్టీ విశాఖ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ శీతల్ విమర్శించారు. గురువారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం అనేక పథకాలను , విధానాలను ప్రవేశ పెట్టిందని వెల్లడించారు. ఆప్ ప్రభుత్వం నేరుగా ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందివ్వడానికి పథకాలు అమలు చేస్తుందని, ప్రభుత్వపరంగా అన్ని రకాల సర్టిఫికేట్లు, జనన, మరణ, ఆదాయ, చిరునామా, పెన్షన్, కుల, తదితర సేవలు ప్రజల ఇంటివద్దకే చేరవేయడానికి పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానా లను నిలబెట్టుకుందని తెలిపారు. అవినీతి రహిత సుపరిపాలనను అందిస్తుందని అన్నారు.దీని మూలంగా ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వానికి జనాదరణ విప రీతంగా పెరిగిందన్నారు.బిజెపి ప్రభుత్వం ఊర్వ లేక రాష్ట్ర గవర్నర్ అనిల్ బైజల్ ద్వారా ప్రజా శ్రేయస్సు కోసం పెట్టిన విధానాలను అడ్డుకునే విధంగా ప్రతి ఫైలు పై సంతకాలు పెట్టకుండ కుండా తిరిగి పంపించే ధోరణితో వ్యవహరిస్తు న్నారని పేర్కొన్నారు. దీన్ని ముక్త కంఠంతో ఖండిస్తున్నామని బిజెపి ప్రభుత్వం ఈ వైఖరి మానుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

అమరణదీక్షకు వెనుకాడం

మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి నాయకులు


దీక్షలో మాట్లాడుతున్న నీలకంఠం

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:
అత్యంత వెనుకబడిన మత్స్యకారులను ఎస్టీ జాబితాల్లో చేర్చేందుకు ఈ నెల 13వ తేదిలోపు ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోతే అమరణ దీక్షకు దిగుతామని మాజీ కార్పొరేటర్, మత్స్యకార నాయకులు బుద్దా నీలకంఠం తెలియజేశారు. మత్స్యకార ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం 9వ రోజు రిలేనిరహార దీక్ష ఫిషింగ్ హార్బర్ పీసీ అప్పారావు, ముక్కార గ్రామం సర్పంచ్ గరికిన రాము అధ్యక్షతన జరిగింది. ఈ మేరకు నీలకంఠం మాట్లాడుతూ మంత్రి గంటా శ్రీనువాసురావు మద్దతు పలికారని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి డిమాండ్‌ను అమలుకు కృషి చేస్తామన్నారు. విశాఖకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబుతో తమ గోడు విన్నవించేందుకు అవకాశం కల్పిస్తారన్నారన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఇచ్చిన ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన తమ న్యాయమైన డిమాండ్‌పై స్పష్టమైన ప్రకటన చేయాలని లేకుంటే అమరణ దీక్షకు కూడా వెనుకాడమని హెచ్చరించారు.
శ్రీకాకుళంలో నేటికి దీక్ష చేపట్టి 22 రోజులు పూర్తిఅవుతున్న ప్రభుత్వానికి చలనం లేకపోవడం దారుణమన్నారు. ఎన్నిక మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామి మేరకు అర్హత వున్న మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని డిమాండ్ చేశారు. మత్స్యకార నాయకులు, మాజీ కార్పొరేటర్ బుద్దా నీలకంఠం మాట్లాడుతూ అనేక ప్రభుత్వాలు తమని ఓటు బ్యాంకు మాత్రంగానే చూస్తు మోసం చేస్తున్నాయని అన్నారు. తమ ఓర్పును చేతకానితనంగా చూస్తే వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చూపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార ఎస్టీ సాధన సమితి నాయకులు, వైసీపీ నాయకులు కోలాగురువులు, గరికిన గౌరీ, పేర్ల విజయచంద్ర, కో ఆర్డినేటర్ మూగి శ్రీరామమూర్తి, బి. కొండబాబు, డి. రామకృష్ణ, మూగి సూర్యనారాయణ, మూగి రాముడు,లండా ప్రకాష్, తిరుపతి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి సినీ రచయితలకు వర్క్‌షాప్


మాట్లాడుతున్న సినీ దర్శకులు దవళ సత్యం

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:
వర్థమాన సినీ రచయితల కోసం ఈనెల 26, 27,28 తేదిలలో మూడు రోజులపాటు రామాటాకీస్ దరి వున్న విశాఖహ్యాపీ ఫంక్షన్ హాల్‌లో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు ప్రముఖ నాటక, సినీరచయిత, తెలుగు సినీ రచయితల వెల్ఫేర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అతెళ్ళ వెంకట సూర్యనారాయణ తెలియజేశారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. 26 నుంచి నిర్వహించే వర్క్‌షాప్ ప్రతిరోజు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఔత్సాహిక సినీ రచయితల కోసం ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గతంలో స్క్రీన్‌ప్లే క్లాసులు పదిసార్లు ఇప్పటికే నిర్వహించామని చెప్పారు. వర్థమాన రచయితలు వారి రచన సామర్థ్యాన్ని పెంచుకునే విధంగా సినీ రంగానికి వారి సేవలు దోహదపడేవిధంగా సినిమా కథ, కథా విస్తరణ, పాత్రల రూపకల్పన సన్నివేశాల కూర్పు, స్క్రీన్‌ప్లే, సీనిక్ ఆర్డర్, చిత్ర సంభాషణ రచన, తదితర అంశాలుపై శిక్షణ అందిస్తామన్నారు. ఆశక్తి గల రచయితలు హైదరాబాద్‌లో 9989 990 229, విశాఖలో 79892 68223, 98492 84739 ఫోన్ నెంబరులకు సంప్రదించి నామమాత్రపు విరాళలతో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రముఖ సినీ దర్శకులు దవళ సత్యం మాట్లాడుతూ ఇటీవల సినీ రంగంలో రచయితల కొరత అధికంగా వుందని, సినీ రంగంపై ఆశక్తిగల కథారచయితలకు ఉన్నతగా తీర్చిదిద్దేవిధంగా లక్ష్యంతో ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సంస్థ నిర్వాహకులు నరవ ప్రకాష్‌రావు, శివ శ్రీ పాల్గొన్నారు.

6న హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ డిజిటల్ క్యాంపైన్



సమావేశంలో మాట్లాడుతున్న కె. మేఘన

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్:
పాఠశాలల విద్యార్థులు ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడానికి అవసరమైన హెల్త్ జన్ ఎడ్యుకేషన్- డిజిటల్ అండ్ ఫిజికల్ క్యాంపైన్ ను విశాఖలో మొదటి సారిగా ఉక్కు నగరం చైతన్య పబ్లిక్ స్కూల్ లో రాష్ట్ర విద్యా, మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు ఈ నెల 6న ప్రారంభిస్తున్నట్లు అన్నపూర్ణ చారిటబుల్ సొసైటీ ఫౌండర్ కె.మేఘన తెలియజేసారు. గురువారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి గౌరవ అతిదులుగా స్టీల్ ప్లాంట్ సి ఎం డి .పి.మధు సూధన్, పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి , స్టీల్ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.పి.శ్రీ వాస్తవ్, పైడా విద్యా సంస్థలు అధినేత పైడా కృష్ణప్రసాద్, పోలీసు కమిషనర్ టి.యోగానంద్ లు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. చైతన్య పబ్లిక్ స్కూల్, సృష్టి వరల్డ్ స్కూల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మధు మేహం, పోశకాహారా లోపం, ఊబకాయం, ద ృష్టి లోపం, తదితర ఆరోగ్య సమస్యల పై వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యం కోసం తగు సూచనలు చేయడం జరుగుతుందని తెలిపారు.పాఠశాల పిల్లల శారీరక, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారు విద్యలో ముందంజలో ఉంటారని పేర్కొన్నారు. ఈ విషయంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు, అధ్యాపకుల కు , యాజమాన్యానికి తగిన అవగాహన కల్పిస్తామని చెప్పారు. పిల్లల ఆరోగ్య సమస్యలకు నివారణోపాయాలు, చికిత్స పద్ధతులు తెలియజేస్తామన్నారు.ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు చైతన్య పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రిక, సృష్టి వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏ. శైలజ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

ప్రభుత్వ విప్ మాణిక్య వరప్రసాద్


వరప్రసాద్‌ను సత్కరిస్తున్న మాదిగ సంక్షేమ సంఘం సభ్యులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
పేద వర్గాలకు అండగా నిలబడి, న్యాయం పక్షాన నిలబడటం తన నైజమని ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. విశాల విశాఖ మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ తాను కుల, మతాలకు అతీతం అని, ఏ వర్గానికి చెందిన వారైనా పేదల పక్షాన నిలబడటం తనకు ఇష్టం అని చెప్పారు. కష్టపడి, నిష్పక్షపాతంగా పని చేయటం అంటే ఇష్టమని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళు న్న చంద్రబాబు నాయకత్వంలో పనిచేయటం సంతోషంగా ఉందన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే సత్తా చంద్రబాబుకే ఉందన్నారు. మాదిగ లంతా కలిసి ఉండి, సమస్యల పరిష్కారానికి ముందుకు సాగాలని సూచించారు. వ్యక్తిగత విమర్శలకు పాల్పడకుండా, కలిసి అడుగు వేయాలన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు ఎస్.ఎ.రహమాన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాలంతా కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అంతా కలిసి బలం పెంచుకొని ముందుకు సాగినపుడే ఏదైనా సాధించగలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాల విశాఖ మాదిగ సంక్షేమ సంఘం ప్రతినిధి కొప్పుల వెంకటరావు, సంఘం అధ్యక్షుడు నరసింగరావు, రెల్లి సంక్షేమ సంఘం నేత అదమ్స్, తదితరులు పాల్గొన్నారు.

11న స్మార్ట్ సిటీలో సంక్రాంతి సంబరాలు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:
పల్లె వాతావరణం ప్రతిభింబించే విధంగా సంక్రాతి పండుగను ముందుగానే ఈ నెల 11న స్మార్ట్‌సిటీ విశాఖలో వైభవంగా నిర్వహించనున్నట్లు మా సంస్కృతి కళాపరిషత్ వ్యవస్థాపకురాలు దువ్వాడ లక్ష్మీభార్గవి తెలియజేశారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ద్వారకానగర్ బీవీకె కళాశాల ఎదురుగా శ్రీ కృష్ణవిద్యా మందిర్ ప్రాంగణంలో సంబరాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో భాగంగా ముగ్గులు, పతంగుల పోటీలు, సంక్రాతి సాంప్రదాయ వంటల పోటీలు నిర్వహిస్తు న్నామని చెప్పారు. వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, సిటీలో కనుమరుగౌవుతున్న సాంప్ర దాయాన్ని ప్రతిభింభించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయ దం ఆనందాయకమని అన్నారు. విజేతలుగా నిలిచిన మొదటి ముగ్గురుకు ముఖ్య అతిథిగా మానవనురుల శాఖ మంత్రి గంటాశ్రీనువాసురావు చేతులు మీదుగా అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆ రోజు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జానపద, నృత్య, కళారూపాల ప్రదర్శన జరుగుతుం దన్నారు. ప్రతి ఒక్కరు ఈ వేడుకులును తిలకించాలని ఆయన కోరారు. ఆసక్తి గల వారు 97050 11144 నెంబరును సంప్రదించాలని తెలిపారు. సంయుక్త కార్యదర్శి దాడి రవికుమార్ పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీభార్గవి

మంత్రి అయ్యన్న పెద్ద గంజాయి దొంగ

- మంత్రి గంటా భూకబ్జా కోరు
- ఎమ్మెల్యే వెలగపూడి హత్యానేరస్తుడు
- వైఎస్ఆర్ సీపీ నగరప్రధాన కార్యదర్శి మూర్తియాదవ్

విశాఖసిటీ,న్యూస్‌లీడర్:
గంజాయి స్మగర్లు,భూకబ్జాకోరులు,హత్యలు చేసిన టీడీపీ నాయకులు వైసీపీని దొంగల పార్టీఅనడం విడ్డూరంగా వుందని వైసీపీ నగర ప్రధాన కార్యదర్శి పీతల మూర్తియాదవ్ ఆందోళన వ్యక్తంచేశారు.గురువారం మద్దిలపాలెం తూర్పు నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వైసీపీని దొంగల పార్టీ అనడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి జరుగుతున్న గంజాయి అక్రమరవాణా ప్రధాన సూత్రదారి స్థానిక మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడేనన్నారు. అయ్యన్న అటవీ శాఖా మంత్రిగా వుంటూ గెస్ట్‌హౌస్‌లో అమ్మాయిలతో కులుకుతూ వ్యభిచారం చేస్తూ మీడియాకి దొరికిపోయింది నిజంకాదా? అని ప్రశ్నించారు. వంగవీటి రంగా హత్యకేసులో విజయవాడనుంచి విశాఖకు దొంగచాటుగా పారిపోయి వచ్చి ఇక్కడ తలదాచుకున్న తూర్పునియోజకవర్గ ఎంఎల్‌ఏ వెలగపూడి రామకృష్ణబాబుని మంత్రి వెనకేసుకురావడం తప్పుడుపనికాదా? అని నిలదీశారు. మంత్రి గంటా శ్రీనివాసరావు భూకబ్జాలు, రికార్డుల ట్యాంపరింగ్, అధికారులను బెదిరించి తన పనులు చక్కబెట్టుకోవడం, ప్రభుత్వభూములను తాకట్టుపెట్టి బ్యాంకులలో రుణాలుతీసుకుని వాటినిఎగ్గొట్టడం నిజంకాదా? ఇలాంటి తప్పుడుపనులు,అవినీతి చర్యలు,హత్యారాజకీయాలు చేసే వీళ్ళా వైసీపీ గురించి మాట్లాడేది అని ఎద్దేవాచేశారు. ఎవరి బాగోతం ఏమిటో తెలిసిపోతుంది బహిరంగ చర్చకు సిద్ధమా? అనిసవాల్ విసిరారు.మంచి చేస్తాడని తూర్పు నియోజకవర్గం ప్రజలు వెలగపూడిని గెలిపిస్తే కోడి పందాలు,గుర్రపురేసుక్లబ్‌ల నిర్వహణ ప్రోత్సహించడం,చూడం ఆడించడం వంటి అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ బడుగు,బలహీన, మధ్యతరగతి ప్రజలను వ్యసనపరులుగా మారుస్తున్నాడన్నారు.మహిళలు బెల్టుషాపులు, ఆదర్శనగర్ రేస్‌క్లబ్ తొలగించాలని ఎన్నిసార్లు ఉద్యమాలు ,ఆందోళనలు చేసినా స్థానిక మంత్రులు,ఎంఎల్‌ఏ పట్టించుకోకుండా నిర్వాహకులకు కొమ్ముకాస్తున్నారన్నారు.హైకోర్టుఉత్తర్వులను బేఖాతరుచేసి సంక్రాంతికి ముడసర్లోవ పార్కువెనుక రామకృష్ణానగర్‌లో కోడిపందాలకు సర్వం సిద్ధం చేస్తున్న ఎంఎల్‌ఏ వెలగపూడికి మహిళలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేఖవిదానాలపై వైసీపీ ఎల్లప్పుడూ పోరాడుతోందన్నారు. వైసీపీ పై అవాకులు, చవాకులు పేలిన మంత్రిఅయ్యన్న తక్షణమే క్షమాపణ చెప్పకపోతే నడిరోడ్డుపై వైసీపీ శ్రేణులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి మొల్లి అప్పారావు, రాష్ట్ర ప్రచారకమిటీ కార్యదర్శి అలీ,వైసీపీ నాయకులు పైడా నారాయణరావు, పతివాడ కనకరాజు,ముగడ సురేష్, పెసల శ్రీను, రాగత అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

పంజా విసురుతున్న భూతాపం

(మొదటిపేజీ తరువాయి)

తగ్గించుకోవాలని తీర్మానం జరిగింది. సమావేశాల్లో పాల్గొన్న దేశాలన్నీ ఈ తీర్మానాలకు కట్టుబడి ఉండటానికి అంగీకారం తెలిపాయి. మానవాళి శ్రేయస్సును కాంక్షిస్తూ అంతర్జాతీయ స్థాయిలో ఇటువంటి సమావేశాలు జరగడం, తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించడం ఒక శుభపరిణామం. అయితే ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఈ లక్ష్యం సరిపోదని తాజాగా జరిగిన పరిశోధనల్లో వెల్లడయ్యింది. భూతాపం రెండు డిగ్రీలకు చేరితే భూమండలంలో దాదాపు నాలుగో వంతు ఎడారిగా మారుతుందని ఇంగ్లండ్, చైనాలకు చెందిన విశ్వవిద్యాలయాల పరిశోధనల్లో తేలింది. ఇప్పటివరకు ఉన్న రెండు డిగ్రీల లక్ష్యం, రానున్న ప్రమాదాన్ని నివారించలేదని తేలడంతో ఈ అంశంపై మళ్ళీ ప్రపంచ దేశాలు తీర్మానాలు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ తాజా పరిణామంతో ప్రపంచ దేశాలన్నీ మళ్ళీ సమావేశమయ్యి, తీర్మానాలను పున: సమీక్షించుకోవలసిన అవసరం ఏర్పడింది. తాజా పరిశోధనల దృష్ట్యా కొత్త తీర్మానాలను చేసి, గ్రీన్ హౌస్ ఉద్గారాలకు ప్రధానంగా కారణమవుతున్న దేశాలన్నీ ఈ తీర్మానాలకు అనుగుణంగా తమ కర్మాగారాలకు అవసరమైన మార్పులు చేయాల్సి ఉంటుంది. ఇది ఆ దేశం ఉత్పాదకతపై ప్రభావం చూపుతుంది. అయితే మొత్తం మానవాళి శ్రేయస్సు దృష్ట్యా త్యాగాలు అనివార్యం. భూతాపం అనేది ఏదో ఒక దేశానికో ఒక ప్రాంతానికో సంబంధించిన సమస్య కాదు. చూస్తూండగానే మొత్తం ప్రపంచాన్నే ఎడారిగా మార్చే మహమ్మారి. వాతావరణంలో నానాటికీ పెరుగుతున్న కాలుష్యం, గ్రీన్‌హౌస్ ఉద్గారాల ప్రభావంతో వాతావరణం వేడెక్కి మొత్తం భూమండలం ఉష్ణోగ్రత పెరిగి వినాశానికి దారితీస్తుంది. అనేక జీవరాశులు అంతరించిపోతాయి. జీవవైవిధ్యం ప్రమాదంలో పడుతుంది. ప్రకృతి సమతౌల్యత దెబ్బతింటుంది. ప్రపంచ దేశాలన్నీ కలిసి ఒక నిర్ణయాన్ని తీసుకొని అమలు చేస్తేనే రాబోయే వినాశాన్ని నివారించడం సాధ్యమవుతుంది. అప్పుడే భవిష్యత్ తరాలకు ఈ భూమి మీద బతకడానికి అవసరమైన వాతావరణం అందించగలుగుతాం.

అగ్రశ్రేణి నుంచి ధోనీ ఔట్ ?

(మొదటిపేజీ తరువాయి)

పెంచాలని గత ఏడాది నవంబరు 30న సారథి విరాట్ కోహ్లి, ధోనీతో పాటు కోచ్ రవిశాస్త్రి బీసీసీఐ సీవోఏను కోరిన సంగతి తెలిసిందే.దీనిపై కసరత్తులు చేపట్టిన సీవోఏ కొన్ని మార్పులు, చేర్పులతో ఇప్పటికే తుది నివేదిక తయారు చేసిందట. దీన్ని త్వరలో బీసీసీ ఫైనాన్స్ కమిటీకి అందజేయనుంది. ఏ ప్లస్, ఏ, బీ, సీ ఇలా నాలుగు శ్రేణుల ద్వారా ఆటగాళ్లకు జీతాలు అందజేయా లనుకుంటుంది. ఈ తాజా నివేదికలో ధోనీ తన అగ్రశ్రేణి కాంట్రాక్టును కోల్పోయినట్లు తెలుస్తోంది. ఎందుకంటే అంతర్జాతీయ క్రికెట్‌లో టెస్టు, వన్డే, టీ20 ఈ మూడు ఫార్మాట్లు ఆడే ఆటగాళ్లను మాత్రమే ఏ ప్లస్ శ్రేణిలో చేర్చినట్లు సమాచారం. దీంతో టెస్టులకు వీడ్కోలు పలికిన ధోనీ అగ్రశ్రేణి కాంట్రాక్టును కోల్పోక తప్పదు.గతంలో టాప్ కాంట్రాక్టులో ఉన్న ఆటగాడికి వేతనంగా ఏడాదికి రూ.2 కోట్లు అందేవి. ఇప్పుడు ఇది భారీ మొత్తంలో పెరిగి రూ.5కోట్లకు పెరిగినట్లు సమాచారం. టెస్టుల్లో మాత్రమే ఆడుతోన్న రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్.. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్-5లో కొనసాగుతున్నారు. దీంతో వీరికి టాప్ కాంట్రాక్టే దక్కనున్నట్లు సమాచారం. ఎవరు ఏ శ్రేణిలో చోటు దక్కించుకుని ఎంతెంత అందుకుంటారో తెలియాలంటే కొన్ని రోజులు వేచి ఉండాల్సిందే.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్
పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు పుష్యమాసం శుక్లపక్షం
బ.చవితి సా.7:02 వరకు
మఘ రా.2:06 వరకు
వర్జ్యం మ. 2:55 నుండి 4:25 వరకు
దు.ము: మ. 12-22 నుండి1-18 వరకు
రా.కా: ప. 10-37 నుండి12-11 వరకు
4
విశాఖపట్నం
శుక్రవారం 5-1-2018


విలువలేని పదవులు

పాలకుల కేంద్ర స్థానాలు అందులో భాగస్వాములుగా ఉన్న సచివులను నామమాత్రులను చేస్తున్నాయి. ఇప్పుడు మంత్రుల పరిస్థితి పేరుగొప్ప ఊరు దిబ్బ. ప్రధానమంత్రి కార్యాలయం, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కార్యాలయాల ముందు మంత్రుల అధికారాలు దిగదుడుపే. నోరూ, పేరూ ఉన్న వాళ్లే ఏదో బతికేస్తున్నారు. అందరి అధికారాలనూ పీఎంఓ, సీఎంఓలే తనవిగా చేసుకుని శ్వాసించి శాసిస్తున్న పరిస్థితి. ఉత్తరభారతాన ఇలాంటి దృశ్యాలు కనిపించవు. దక్షిణాదిలో కూడా కొన్ని రాష్ట్రాల్లోనే ఇలాంటి పరిస్థితి. అందుకే ముఖ్యమంత్రులు బలవంతులుగా, మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోతున్నారు.ప్రభుత్వమంటే ముఖ్యమంత్రులే కాదు, మంత్రులు కూడా! కానీ అధికారులు సీఎంలకు ఇచ్చే విలువ, ఆయన తర్వాత వరసలో ఉండే మంత్రులకు ఇవ్వరు. సీఎంలు కూడా వారినీ గౌరవించాలని చెప్పడం లేదు. తమ ఒక్కరికి విలువ ఇచ్చి మిగిలిన వారిని పట్టించుకోకున్నా ఫర్వాలేదనే కాంగ్రెస్ మార్కు సంప్రదాయం కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్‌లో నేతలు ఢిల్లీలో లొంగిపోయి, సొంత రాష్ట్రాల్లో ఎవరితో గొడవ పెట్టుకున్నా అధిష్ఠానం పట్టించుకోదు. పైగా ప్రోత్సహిస్తూ వాటిని తమాషా చూస్తుంటుంది.ఢిల్లీ, అక్కడున్న పీఎంఓనే తీసుకుందాం. ఢిల్లీలో కేంద్రమంత్రులు చలికంటే మోదీని చూసే ఎక్కువగా వణికిపోతుంటారన్నది నిర్వివాదం. సంఘ్‌తో సన్నిహిత సంబంధాలున్న గడ్కరీ వంటి సీనియర్ మంత్రులు తప్ప, మిగిలిన వారంతా ఉత్సవ విగ్రహాలే. అందరిపై అడుగడుగునా నిఘా. ఏ మంత్రి ఎక్కడికి వెళుతున్నారు? ఎవరిని కలుస్తున్నారు? ఎంతసేపు భేటీ అయ్యారు? ఏ స్థాయి వ్యక్తులు కలుస్తున్నారు? అన్న దానిపై కూపీలు లాగడమే పీఎంఓ పనయిపోయిందని చాలామంది మంత్రులు, ఇతర పార్టీల ఎంపీలు కలసినప్పుడు తమ గోడు వెళ్లబోసుకుంటున్న వైనం పత్రికల్లో చూసినవే. ఫోన్లలో కూడా స్వేచ్ఛగా మాట్లాడుకోలేని దుస్థితి వారి సొంతం.సొంత శాఖల్లో స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోలేని దయనీయం. ప్రతి మంత్రి వద్ద ఏబీవీపీ లేదా సంఘ్‌లో పనిచేసిన వారుంటారు. ఒకరిపై మరొకరి నిఘా. ఏ ఫైళ్లపై సొంత నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ లేదు. అంతా ప్రధానమంత్రి కార్యాలయమే. రాజ్‌నాథ్‌సింగ్ వంటి నలుగైదుగురు సీనియర్లు నియమించుకున్న పీఎలనే తిరస్కరించి పంపిన బలమైన వ్యవస్థలో, నోరూ వారూ లేని మిగిలిన మంత్రుల పరిస్థితేమిటని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. చాలామంది మంత్రుల పరిస్థితి పైకి నవ్వుతూ లోపల తలుపులు వేసుకుని రోదించడమే. అందుకే చాలామంది మంత్రులు కాంగ్రెస్‌లో మాదిరిగా, ఎక్కువ కాలం ఢిల్లీలో గడపకుండా పని ఉన్నప్పుడే ఢిల్లీకొస్తున్నారు. కాంగ్రెస్‌లో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు. అత్యంత కీలకమైన నిర్ణయాలు, భారీ ప్రాజెక్టులయితే తప్ప మిగిలిన అన్ని అంశాల్లో మంత్రులకు స్వేచ్ఛ ఉండేది. పీఎంఓ బదులు అహ్మద్‌పటేల్ వంటి ఒకరిద్దరు అంతఃపుర గంధర్వులే కాగల కార్యాలను తీర్చేవారు కాబట్టి పీఎంఓకి అంత సీను ఉండేది కాదు. అప్పట్లో అసలు పీఎంకే అధికారాలు లేనందున, ఇక కొసరు కార్యాలయం సంగతి చెప్పేదేముంటుంది? ఇప్పుడు పీఎంఓ సహా కీలక శాఖలో అధికారులంతా గుజరాతీయులే. మోదీ ఎవరినీ ఒక పట్టాన నమ్మరని, అందుకే గుజరాతీయులనే కీలక శాఖల్లో ప్రతిష్ఠ చేస్తుంటారన్న మాటలు వినిపిస్తుంటాయి. అంత కఠినంగా ఉన్నందుకే కుంభకోణాలు లేవన్న వాదనలో నిజం లేకపోలేదు. కానీ, మంత్రులకు విలువ లేని మంత్రివర్గంపై ఏం గౌరవం ఉంటుంది? రెండు తెలుగు రాష్ట్రాల్లో కొందరు కీలకశాఖల్లో ఉన్నారు. కానీ వారికెలాంటి అధికారాలుండవన్నది సంగతి సామాన్యుడికీ అర్ధమవుతే నేతలుగా వారికేం విలువ ఉంటుంది?పీఎం అయినా, సీఎంలయినా తమకు ఇష్టమైన వారినే తమ దగ్గర నియమించుకుంటారు. దీన్ని తప్పుపట్టలేం. కానీ వారిచ్చిన చనువు, స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తేనే సమస్యలు వస్తాయి. చాలామంది సీఎంఓ అధికారులు సీఎంల ఇష్టాలు, అలవాట్లు, కోరికలకు అనుగుణంగా పనిచేస్తుంటారు. అంతవరకూ ఫర్వాలేదు. కానీ సీఎం చనువిచ్చారు కదా అని మంత్రులు, సహచర అధికారులపై పెత్తనం చేస్తే అది వికటిస్తుంటుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో మంత్రుల కంటే సీఎంఓనే సుప్రీం. మంత్రులు కూడా సీఎంఓ ముఖ్య కార్యదర్శుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న దుస్థితి. కొంతమంది అధికారులైతే మంత్రులొస్తే లేచి కూడా నిలబడని వాతావరణం ఉంది. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు కూడా దీనిని బాగా వొంటపట్టించుకుంటున్నారు.సీఎంలు మంత్రులను గౌరవిస్తున్నారన్న సంకేతాలు వెళితే, ఆయన కింద పనిచేసే అధికారులూ దానిని అనుసరిస్తారు. లేకపోతే సీఎంను అనుకరిస్తారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు జరుగుతున్నది ఇదే. కర్నూలులో ఒక ఐపిఎస్ అధికారిని అధికారపార్టీ ఎమ్మెల్యే ఒకరు కలిసినప్పుడు, మీరు సీఎంతో ఎంతసేపు మాట్లాడతారని ప్రశ్నించారట. అందుకా ఎమ్మెల్యే అపాయింట్‌మెంట్ ఇస్తే ఓ ఐదు నిమిషాలు మాట్లాడతాం. అయినా సార్ అపాయింట్‌మెంట్ దొరకడం కష్టం కదా అని బదులిచ్చారు. అందుకు సదరు ఐపిఎస్ ఇప్పుడు నేను మీ ముందే సీఎం గారితో ఫోన్‌లో మాట్లాడమంటారా? అని అనేసరికి సదరు ఎమ్మెల్యే తన దుస్థితికి తానే జాలిపడాల్సివచ్చిందట. నిజమే. రోజూ సీఎంలు నేరుగా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడుతుంటే ఇక ఆ జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులకు ఏం గౌరవం ఉంటుంది? ఏ అధికారి మాత్రం వారిని లెక్కచేస్తారు? తెలంగాణలో కూడా మంత్రులది ఇదే పరిస్థితి. ఎమ్మెల్యేలు ఏ పనికోసం వచ్చినా సార్‌తో మాట్లాడుకోండి. మేమేం చేయలేమని చెబుతున్న పరిస్థితి. ఓసారి వైఎస్ విశాఖకు వచ్చినప్పుడు జిల్లా పర్యటన కోసం హెలికాప్టర్ తెప్పించారు. అందులో సీఎంతోపాటు వెళ్లేందుకు అప్పటి ఓ అధికారి ప్రయత్నించగా, వైఎస్ ఆయనను పట్టించుకోకుండా మంత్రులను ఎక్కించుకుని వెళ్లిపోతే, సదరు అధికారి రోడ్డుమార్గం పట్టాల్సి వచ్చింది.

ప్రకృతి వ్యవసాయమే శ్రీరామరక్ష



ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం వ్యవసాయ రంగానికి సంబంధించి ఒక శుభ పరిణామంగా చెప్పుకోవాలి. సుమారు రెండు దశాబ్దాలకు క్రితమే సుభాష్ పాలేకర్ ప్రకృతి వ్యవసాయంపై విస్తృతంగా పరిశోధనలు జరిపి అద్భుతమైన ఫలితాలను సాధించారు. పెట్టుబడి లేకుండా వ్యవసాయం చేసి ఉత్తమమైన ఫలాలను పొందడం దీని ప్రత్యేకత. పాలేకర్ కృషి ఫలితంగా మనదేశ వ్యవసాయ రంగంలో ఒక నూతన అధ్యాయం ఆవిష్కృతమైందని పలువురు మేధావులు అప్పట్లో వ్యాఖ్యానించారు. దీనిని భారతీయ సాంప్రదాయ విధానంలో జరుగుతున్న హరిత విప్లవంగా అభివర్ణించారు. ఎటువంటి రసాయన ఎరువులూ, వాడకుండా ప్రకృతి సిద్ధంగా పశువుల నుంచి, చెట్ల నుంచి లభించే వ్యర్థాలతో సహజ ఎరువులను, క్రిమి సంహారక మందులను తయారు చేయడం ఈ విధానంలో ప్రధానమైనది. వీటిని కూడా రైతులు ఎక్కడకక్కడ సొంతంగానే తయారు చేసుకోవచ్చు. వాస్తవానికి ఇది పురాతన కాలం నుంచి మనదేశంలో ఉన్న విధానమే. పూర్వం వ్యవసాయం, పశువుల పెంపకం రెండు ఉమ్మడిగా సాగేవి. వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులను, వ్యర్థాలను పశువులకు, పశువుల వ్యర్థాలు వ్యవసాయానికి వినియోగిస్తూ రైతులు రెండిటి వల్ల ప్రయోజనాలు పొందేవారు. రాను రాను వ్యవసాయంలోకి యంత్రాలు రావడం మొదలైంది. దీంతో పశువుల పాత్ర క్షీణిస్తూ వచ్చింది. రసాయన ఎరువులు భారతీయ వ్యవసాయ రంగంలోకి వచ్చాక పశువుల భాగస్వామ్యం తగ్గిపోయింది. కాలక్రమంలో ఆధునిక వ్యవసాయ విధానాల ప్రవాహంలో పడి ప్రకృతి వ్యవసాయానికి రైతులు దూరమైపోయారు. ఈ విధానం వల్ల లెక్కకు మించిన ప్రయోజనాలు ఉంటాయి. రసాయన ఎరువుల దిగుమతికి విదేశాలకు చెల్లించే కోట్లాది రూపాయల ఖర్చు తగ్గుతుంది. దీంతో విదేశీ మారక ద్రవ్య నిలవలు పెరుగుతాయి. అధిక దిగుబడి కోసం రసాయన ఎరువుల వినియోగించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత తగ్గుతోంది. ఆహార ఉత్పత్తుల్లో సహజ పోషక విలువలు లోపిస్తున్నాయి. అంతే కాకుండా వీటి వినియోగం వల్ల రకరకాల వ్యాధులు సంక్రమిస్తున్నట్టు శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా జీవనశైలికి సంబంధించిన వ్యాధులు నానాటికీ పెరగడానికి కారణం రసాయన ఎరువులే అని తెలుస్తోంది. రసాయన ఎరువులు క్రిమిసంహారక మందులు వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. పశువులు, పక్షులు మరణిస్తున్నాయి. నదులు, వాగులు, చెరువులు కలుషితం అవుతున్నాయి. చివరకు భూగర్భ జలాలు సైతం కలుషితం అవుతూ జనం రోగాల బారిన పడుతున్నారు. అవగాహనా లోపంతో రైతులు ఎరువులను మోతాదుకు మించి వాడడం మరిన్ని అనర్థాలకు కారణమవుతోంది. రసాయన ఎరువుల వినియోగం ప్రత్యక్షంగా ఇన్ని సమస్యలకు కారణమవుతుండడమే కాక పరోక్షంగా మరెన్నో సమస్యలు దీనివల్ల ఉత్పన్నమవుతున్నాయి. ఇక పాలేకార్ విధానంలో పై సమస్యలకు తావులేదు. పంటలకు కాని, మనుషు లకు కాని, వాతావరణానికి కాని ఎటువంటి హాని కలిగించని ప్రకృతి సిద్ధమైన ఎరువులనే ఇందులో వినియోగించడం జరుగుతుంది. రైతులు తమకు కావలసినంత ఎరువును పొలాలకు దగ్గరలోనే, సొంతంగా తయారుచేసుకోవచ్చు. వీటికోసం ఎవరిమీదా ఆధారపడవలసిన అవసరం ఉండదు. కొంతమంది రైతులు




సుభాష్ పాలేకర్



కలిసి కూడా వీటిని తయారుచేసుకోవడం ద్వారా మరింత లాభదాయకంగా ఉంటుంది. కూరగాయలు, పప్పు దినుసు లు, ఆహార ధాన్యాలు అన్ని రకాల పంటలకు ఈ ఎరువులను వాడవచ్చు. వీటి ద్వారా నాణ్యమైన ఉత్పత్తులు పండించవచ్చు. ఈ ఉత్పత్తులకు ఉత్తమ మైన పౌష్టికాహార విలువలు ఉంటాయి. కాబట్టి వీటి వినియోగం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. ఇన్ని ఉపయోగాలు ఉన్నా ఈ విధానం అవలంబించడంలో జాప్యం జరిగిందనే చెప్పవచ్చు. ప్రకృతి వ్యవసాయ ఫలితాలు ఇరవయ్యేళ్ళ క్రితమే అన్ని ఆధారాలతో రుజువైనా, ఇప్పటికీ ఈ విధానాన్ని ఎక్కువ మంది అవలంబించడం లేదు. పాలేకర్ చాలాకాలం నుంచే స్వయంగా రైతులకోసం శిక్షణా తరగతులు నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నారు. అయితే ప్రభుత్వం నుంచి వీటికి చెప్పుకోతగ్గ మద్దతు లభించలేదు. దీంతో ప్రకృతి వ్యవసాయం చాలా తక్కువమందికి మాత్రమే పరిమితమైంది. అయితే ఇటీవల కాలంలో ప్రకృతి వ్యవసాయం మీద చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. రసాయన ఎరువులతో వచ్చే ఉత్పత్తుల విని యోగం వల్ల కలిగే చెడు ప్రభావాల కారణంగా చాలామంది ప్రకృతి ఉత్ప త్తుల పట్ల ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్వయంగా శిక్ష ణా తరగతులు నిర్వహించడం హర్షించదగ్గ విషయం. పంటను రసాయన ఎరువుల నుంచి సహజ ఎరువులకు మార్చడంలో తొలినాళ్ళలో పంట దిగుబడి తగ్గుతుంది. దీంతో రైతులు ప్రకృతి వ్యవసాయంలోకి మారడానికి వెనుకంజ వేస్తున్నారు. అయితే ఒకసారి పొలం ప్రకృతి వ్యవసాయానికి అలవాటు పడ్డాక పంట దిగుబడి సాధారణ స్థాయి కంటే అధికంగా ఉంటుంది. ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకొని రైతులను ప్రోత్సహించాలి. దిగుబడి తగ్గిన సమయంలో రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి. దిగుబడి తగ్గడం తాత్కాలికమే అనీ, ఇది పెట్టుబడి లేని వ్యవసాయ విధానమని రైతులకు తెలియజెప్పాలి. ఇప్పటికే ప్రకృతి వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులను సాధిస్తున్న రైతులతో అవగాహనా శిబిరాలను ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో ప్రతి జిల్లా నుంచి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. వీరంతా శిక్షణ పొందాక, ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేసేలా ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలి. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు సలహాలు సూచనలు అందజేయడానికి ప్రాంతీయ వ్యవసాయ క్షేత్రాల్లో సదుపాయం కల్పించాలి. ఒకసారి రైతులు ప్రకృతి వ్యవసాయానికి అలవాటు పడితే దాని ప్రయోజనాలు తెలుస్తాయి. అయితే రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని మొదలు పెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రోత్సాహకాలు అందించాలి. అప్పుడే ప్రకృతి వ్యవసాయం ఆశించిన స్థాయిలో విస్తృతమవుతుంది.

బుద్ధుడు సందేశాలు



సంసారపరిత్యాగం

అప్పుడు కృశ గౌతమి, "నిర్వాణాన్ని పొందేదెలా?" అని అడిగింది. ఆ ప్రశ్నకు తానే ఇలా సమాధానం చెప్పింది. "కామాగ్ని చల్లారితే నిర్వాణం వస్తుంది. మానసికమైన అశాంతి, ఆందోళనలు, గ్రుడ్డి నమ్మకాలు, తదితర దోషాలు నిర్మూలనమైతే నిర్వాణం చేజిక్కుతుంది. " సిద్ధార్థుడు తన కిచ్చిన ఉప దేశానికి సంతసించి మెడలోని ముత్యాల హారాన్ని తీసి కృశ గౌతమికి బహూకరించాడు. తదనంతరం ఇంటికి తిరిగి వచ్చాడు. రాజభవనంలోని సంపదలు, వైభోగాలపట్ల ఆయనకు విరక్తి కలిగించింది. మీ దుఃఖానికి కారణమేమిటని భార్య అడిగింది. సిద్ధార్థుడు ఆమెతో ఇలా అన్నాడు. "ఎక్కడ జూచినా అన్నీ మార్పు చెందుతున్నట్లు కనిపిస్తున్నవి. అందుకే నా హృదయం బరువెక్కింది. మనుష్యులు ముసలి వాళ్లవుతారు. రోగాల బారిన పడతారు. తర్వాత చచ్చిపోతారు. జీవితంపట్ల మమకారాన్ని పోగొట్టడానికి ఇది చాలు." తన కుమారుడు భోగాలపట్ల విరక్తుడయ్యాడని తండ్రికి తెలిసింది. శుద్ధోదనుడు విచారగ్రస్తుడయ్యాడు. ఆ దిగులు ఆయన గుండెను తొలచివేసింది.

సంసార పరిత్యాగం

అది రాత్రి సమయం. హంస తూలికా తల్పంపై పవళించినా సిద్ధార్థునికి నిద్ర పట్ట లేదు. లేచి తోటలోకి వెళ్లాడు. ఈ లోకమంతా అజ్ఞానంలో, అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నది. బ్రతుకు బాధలను ఎలా నయం చేయాలో తెలిసిన వారెవరూ కనిపించడం లేదు, అని ఆయన విచారించాడు. తనికిష్టమైన నేరేడు చెట్టుక్రింద కూర్చొని ఆలోచించసాగాడు. చావు బ్రతుకులు, రోగాలు రొష్టులు గురించి చింతించాడు. మనస్సును కేంద్రీకరించాడు. అలా ఆలోచించసాగాడు. చావు బ్రతుకులు, రోగాలు రొష్టులు గురించి చింతించాడు. మనస్సును కేంద్రీరించాడు. అలా ఆలో చించగా ఆయనకు సందేహాలు తొలగిపో యాయి. హృదయంలో సాధారణమైన కోరిక లన్నీ మాయమయ్యాయి. సంపూర్ణ శాంతి లభించింది. ఆయన హృదయం కరుణతో నిండిపోయింది.

దిన ఫలాలు

శుక్రవారం -5-1-2018

మేషం: వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు.

వృషభం: బంధువుల కోసం మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవలసి వస్తుంది. నిరుద్యోగుల కృషికి తగిన ప్రతిఫలం త్వరలోనే లభిస్తుంది.

మిథునం: స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత ముఖ్యం. ఉద్యోగస్తులు తోటివారి నుంచి ఆసక్తికరమైన విషయాలు గ్రహిస్తారు.

కర్కాటకం: సాంస్కృతిక కార్యక్రమాల పట్ల శ్రద్ధ వహిస్తారు. ప్రత్యర్థులు మీకు అనూహ్యంగా మద్దతు ఇస్తారు. మీలో ప్రతిభ వెలుగులోనికి వస్తుంది.

సింహం: గృహంలో మార్పులు, చేర్పులు వాయిదాపడతాయి. మీ అభిరుచికి తగిన వ్యక్తితో పరిచయం ఏర్పడుతుంది. బ్యాంకు వ్యవహారాల్లో చికాకులు అధికమవుతాయి.

కన్య: ఉద్యోగస్తులకు పెండింగ్ పనుల పూర్తిలో సహోద్యోగుల సహకారం లభిస్తుంది. కోర్టు కేసులు ఉపసంహ రించుకుంటారు. ఎంత ధనం వచ్చినా ఖర్చుకు సిద్ధంగా ఉంటాయి.

తుల: ఉద్యోగ యత్నాలు ఒక కొలిక్కి రావడంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. వ్యాపార లావాదేవీలు నిరుత్సాహం కలిగిస్తాయి. నిరుద్యోగులకు ఏ చిన్న అవకాశం లభించినా సద్వినియోగం చేసుకోవడం మంచిది.

వృశ్చికం: వృత్తుల వారికి ప్రముఖులతో సంబంధాలు మరింత బలపడతాయి. ప్రైవేట్, ఫైనాన్స్ సంస్థల్లో పొదుపు చేయడం మంచిది కాదని గమనించండి.

ధనస్సు: గృహంలో ప్రశాంతత లోపం, ఆరోగ్యంలో సమస్యలు వంటి చికాకులు ఎదుర్కొనక తప్పదు. పాత మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

మకరం: చేపట్టిన పనులు అయిష్టంగానే పూర్తి చేస్తారు. దైవకార్యక్రమాలలో ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. సోదరీ, సోదరులలో అవగాహన లోపం.

కుంభం: ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఒత్తిడి, పని భారం అధికం. మీ శ్రీమతి కోరికలు, అవసరాలు తీర్చగలుగుతారు. మీ అభిరుచికి తగిన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది.

మీనం: బంధువుల మధ్య అనురాగ వాత్సల్యాలు పెంపొందుతాయి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మాటపడవలసి వస్తుంది.

ఆరోగ్యం



పరగడుపునే 1 లీటర్ నీటిని తాగితే మంచిది

నీరు సమస్త ప్రాణికోటికి జీవనాధారం. ఏ జీవి కూడా నీరు లేకుండా ఎక్కువ రోజులు బతకలేదు. నీటిని తాగేందుకే కాదు, ఎన్నో రకాల అవసరాలకు మనం ఉపయోగిస్తున్నాం. దీని వల్ల మనకు ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. అయితే రోజూ పరగడుపున కనీసం ఒక లీటరు నీటిని తాగితే ఎన్నో రకాలుగా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే బరువు కూడా తగ్గవచ్చని తెలియ జేస్తున్నారు. కనుక రోజూ పరగడుపునే 1 లీటర్ నీటిని తాగితే ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

పరగడుపున లీటరు నీటిని తాగితే అది మెటబాలిజం ప్రక్రియను వేగవంతం చేస్తుంది. దీంతో కొవ్వు కరుగుతుంది. త్వరగా ఆకలి వేయదు. బరువు తగ్గించుకునేందుకు ఈ చిట్కా బాగా పని చేస్తుంది.

మద్యం, పొగ తాగేవారు, కాలుష్యం బారిన పడేవారు, జంక్ ఫుడ్ ఎక్కువగా తినేవారికి కలిగే హానికర సైడ్ ఎఫెక్ట్‌లను తగ్గించుకోవచ్చు. శరీరంలోని విష పదార్థాలు బయటికి సులువుగా వెళ్లిపోతాయి. ఎంత సేపు నిద్రపోయినా ఉదయాన లేవగానే మత్తుగా ఉండేవారు పరగడుపున నీరు తాగితే ఆ మత్తును తగ్గించుకునేందుకు వీలుంది. ఇది శరీరానికి ఉత్తేజాన్నివ్వడమే కాక, నిద్ర అలసట నుంచి దూరం చేస్తుంది. శరీరానికి త్వరగా శక్తి అందుతుంది. మలబద్ధకం తొలగిపోతుంది. జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. తిన్న ఆహారం సులువుగా జీర్ణమవుతుంది. గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు తొలగిపోతాయి. చర్మం ఎల్లప్పుడూ ప్రకాశవంతంగా ఉంటుంది.

చరిత్రలో జనవరి 5



ప్రపంచ పాల దినోత్సవం

1531 : మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు బాబర్ మరణం (జ.1483).

1592 : మొఘల్ సామ్రాజ్యపు ఐదవ చక్రవర్తి షాజహాన్ జననం (మ.1668).

1893 : భారత దేశం లో ప్రముఖ గురువు పరమ హంస యోగానంద జననం (మ.1952)(చిత్రంలో)

1902 : స్వాతంత్ర్య సమరయోధుడు ఆర్. కృష్ణసామి నాయుడు జననం (మ.1937).

1931 : తెలుగు మరియు కన్నడ సినిమా దర్శకుడు కె.ఎస్.ఆర్.దాస్ జననం (మ.2012).

1955 : పశ్చిమ బెంగాల్ మొదటి మహిళా ముఖ్యమంత్రిణీ మమతా బెనర్జీ జననం.

1973 : హిందీ నటుడు,నిర్మాత, సహాయ దర్శకుడు ఉదయ్ చోప్రా జననం.

1985 : స్వాతంత్ర్య సమరయోధులు, కవి, సంస్కృతాంధ్ర పండితులు గరికపాటి మల్లావధాని మరణం (జ.1899).

1986 : భారతీయ రూపదర్శి మరియు బాలీవుడ్ నటి దీపిక పదుకొనే జననం.

యోగానంద 1893, జనవరి 5 న ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్‌పూర్లో ఒక సాంప్రదాయ బెంగాలీ కుటుంబంలో జన్మించాడు. ఆయన జన్మనామం ముకుందలాల్ ఘోష్, తండ్రి భగవతీ చరణ్ ఘోష్ బెంగాల్ - నాగపూర్ రైల్వేలో ఉపాధ్యక్షుడి స్థాయి ఉద్యోగి. తల్లి గృహిణి. భగవతీ చరణ్ దంపతులకు మొత్తం ఎనిమిది సంతానం. వీరిలో నాలుగోవాడు ముకుందుడు. కొడుకుల్లో రెండో వాడు. ఆయన తమ్ముడు సనందుడి మాటలను బట్టి యోగానంద చిన్నవయసు నుంచే ఆధ్యాత్మికతలో వయసుకు మించిన ఆసక్తిని, పరిణతిని కనబరిచేవాడు. యవ్వనంలో ఉండగా ఆయన తన ఆధ్యాత్మిక తృష్ణను తీర్చుకోవడానికి ఎంతో మంది భారతీయ సన్యాసులను కలిశాడు. చివరకు ఆయనకు 17 ఏళ్ళ వయసులో, 1910 సంవత్సరంలో యుక్తేశ్వర్ గిరిని తన గురువుగా కనుగొనడం జరిగింది. ఆయన గురువుతో కలిసిన మొట్టమొదటి కలయిక జన్మజన్మలకీ గుర్తుండిపోతుందని తన ఆత్మకథలో రాసుకున్నాడు. కలకత్తాలోని స్కాటిష్ చర్చి కళాశాల నుండి ఆర్ట్స్ లో ఇంటర్మీడియట్ పరీక్షలో ఉత్తీర్ణుడై 1915, జూన్ లో కలకత్తా విశ్వవిద్యాలయానికి అనుబంధ కళాశాల అయిన సీరాంపూర్ కళాశాలనుండి ఇప్పటి బి.ఏ డిగ్రీకి సమానమైన డిగ్రీని పొందాడు. అప్పట్లో దాన్ని ఏ.బి డిగ్రీగా వ్యవహరించేవారు. అక్కడ చదివే రోజుల్లో యోగానంద సీరాంపూర్‌లోని యుక్తేశ్వర ఆశ్రమంలో సమయాన్ని గడిపేవాడు.

తిరుమల చరితామృతం

సాధు సుబ్రహ్మణ్యశాస్త్రిగారి గ్రంథ సమాచారం ప్రకారం చివరి మహంతు ప్రయాగదాసు గారి కాలంలో 1928-29లో కృష్ణ దేవరాయలిచ్చింది అని చెప్పబడే బంగారు కిరీటాన్ని కరిగించారు. కొత్త కిరీటం నిర్మించాలన్న సంకల్పం విరమించి, కరిగించిన బంగారం ట్రెజరీలోనే వుంచేశారు- అదే నిజమయితే, ఆఖరుగా మిగిలిన ఆ కిరీటం కూడా కరిగించబడింది!

...... నాకు ఈ తిరుమల చరితామృతం రాయాలన్న కోరిక కలగడానికి కారణం కూడా ఒక రకంగా ఈ కృష్ణ దేవరాయల నగల వివాదమే. ఆలయంలోని పాలకులకు, సీనియరు అధికారులకు కదా తిరుమల చరిత్ర సరిగ్గా తెలియదు. తెలిస్తే ఈ వివాదం వచ్చేదేకాదు... ఆలయం సిబ్బందికి, పాలకులకు, అధికారులకు ప్రభుత్వంలో పనిచేసే వారికి, పత్రికల వారికి... ఇలా చాలా మందికి ప్రసిద్ధి ఆలయ చరిత్ర తెలియదు... చరిత్రపై చాలా సమగ్రంగా చర్చించి పుస్తకాలు చాలా వున్నాయి. కాని అవి పరిశోధన గ్రంథాలుగా వుండి సామాన్యులకు అందుబాటులో లేవు.

ఈ నా శీర్షిక చదివాకనైనా స్వామివారి భక్తులు తెలుసుకోవాలి- ఈ ఆలయ పరిపాలనా వ్యవస్థ చాలా కట్టుదిట్టమైంది. మనం స్వామివారికిచ్చిన నగలూ, కానుకలూ మీడియాల్లో వ్రాసినట్లు స్వాహా కావడం లేదు. ప్రపంచంలోకెల్లా తిరుమల దేవాలయసంస్థ ఒక విశిష్టమైనది. వ్యక్తుల బలహీనతల వల్ల జరిగిన ఒకటిరెండు చిన్న చిన్న విషయాల్ని భూతద్దంలో పదే పదే చూపి, మహోన్నతమైన ఈ వ్యవస్థపై నమ్మకం పోగొట్టేందుకు కారకులవుతున్న వారు నమ్మకపోయినా, వాస్తవాలను భక్తులు తెలుసుకొంటే చాలు.

శ్రీనివాసుడు ధనికుల దేవుడు!

ఈ తిరుమల యాత్ర చేసి సామాన్య, భక్తులకి తరచుగా కొండమీద కనిపించే దృశ్యం- "విఐపి. వచ్చారు. అందుకే క్యూ కదలటం లేదు". ఎవరా విఐపి? పక్కనున్నవాళ్లు చెబుతారు - కింగ్ ఫిషర్ విజయమాల్యా వచ్చారనో, ఐశ్వర్యారాయ్, అభిషేక్ బచ్చన్ వచ్చారనో, రజనీకాంత్, ప్రొద్దుట్నుంచీ గుళ్లోనే వున్నాడనో, సచిన్ టెండూల్కర్ కోసం క్యూ నిలిపేశారనో, ఇంకెవరో రాజకీయ ప్రముఖుడొచ్చాడనో,

శ్రీనివాసుడు ధనికుల దేవుడు!



అంబానీ కుటుంబం అభిషేకం చేసుకుంటున్నారనో...!

ఇది విని క్యూలో వున్న భక్తులందరికీ ఆవేదన, ఆగ్రహం పెల్లుబుకుతుంటాయి. అక్కడ్నుంచి "దేవుడుకూడా డబ్బు గలవాళ్లనే ముందు చూస్తాడు" అని ఒకడు, "కాదు కాదు, దేవుణ్ణి ఇలా డబ్బు గల వాళ్లకి, అధికారం వున్నవాళ్లకి అప్పగించేసి దేవస్థానం వాళ్లు పాపం సంపాదించుకుంటున్నారు" అని మరొకళ్లు.... ఇలా పుంఖానుపుంఖాలుగా వ్యాఖ్యానాలు చేస్తుంటారు. ఆ క్షణంలో -గంటల తరబడి క్యూలో నిరీక్షిస్తున్న వాళ్లకి ఈ వ్యాఖ్యానాలు "నిజమే" అని అనిపించవచ్చు. నిజం ఏమిటి? శ్రీనివాసుడు డబ్బు, పలుకుబడి గల వారినే ఎక్కువ అనుగ్రహిస్తాడా? తన విగ్రహం ఎదురుగా ఎవరు ఎక్కువసేపు కూర్చొని, నిల్చొని తనకేసి చూసి కన్నీళ్లు కారుస్తారో వాళ్ల పాపాల్ని తుడిచేసి, మోక్షాన్ని ప్రసాదిస్తాడా?

భగవంతుడికి 'సమ' అని పేరు. అందరికీ సమంగా చూసేవాడు కనుక 'సమ' అని పేరు. ధనికూడా, పేదవాడా, బ్రాహ్మణుడా, చండాలుడా, అధికారం కలవాడా, సామాన్యుడా అన్న భావన ఆయనకు లేదు. ఆయనకు కావాల్సిందల్లా భక్తి. ఎవరు ఎంత భక్తి చేస్తే అంత అనుగ్రహం చేస్తాడు. నీవు ఎంత ఆయనకు సమర్పణ చేశావన్నది ఆయనకు లెక్కకాదు. నీవిచ్చినది తృణమో, పణమో - ఎంత భక్తితో ఇచ్చావన్నది ముఖ్యం.

మరి ధనికుల దేవుడని పేరెందుకు వచ్చింది? ... చెప్పేవారు చాలా కారణాలు చెప్తారు. 19వ శతాబ్దం వరకూ చరిత్ర కూడా ఇలాంటి భావం ప్రచారంలోకి రావడానికి కారణమైంది. పూర్వకాలంలో రాజులు, మంత్రులు, ఇతర ముఖ్యులు తిరుమల ఆలయానికి దర్శనానికి బయల్దేరే ముందు తమ ప్రతినిధుల్ని అన్ని ఏర్పాట్లు చేయడానికి తిరుపతి, తిరుమల పంపేవారట. వారికి, వసతి, భోజనం, దర్శనం గౌరవ మర్యాదలు, వారి వారి హోదాలకు తగ్గట్టు, వారు నివేదించబోయే కానుక లకు తగ్గట్లు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేసేవారట. రెంటర్లు, అమల్దార్ల కాలంలో సరే సరి. వారి ఆశయమే వీలై నంత సొమ్ము సంపాదించడం కదా? అందుకే కొంతమంది ఆలయ సిబ్బంది కొండ క్రింద నుండే, యాత్రికుల గుంపులో కలిసిపోయి, ఎవరు గొప్పవారో, ఎవరు ధనికులో, ఎవరు ఆలయంలో ఎక్కువ సొమ్ము ఖర్చు చేయగల సమర్థులో, ఎవరు మొక్కులు తీర్చుకోవడానికి పెద్ద పెద్ద ముడుపులు (ధనం, నగల)తో వస్తున్నారో ఆరాతీసి, ముందుగానే ఆలయ అధికారులకు సమాచారం అందేట్లుచూసి, వారికి సకల మర్యాదలు, వారి హోదాకు తగ్గట్టు ఏర్పాట్లు చేయడం జరిగేవి.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఆంధ్రప్రదేశ్/జాతీయం
విశాఖపట్నం
శుక్రవారం 5-1-2018

40 బస్తాల ధాన్యం దగ్ధం



శ్రీకాకుళం జిల్లా : శ్రీకాకుళం జిల్లా, పలాస నియోజకవర్గ మందస మండలం,సవర రాజుపురం గ్రామంలో 40 బస్తాల ధాన్యం కాలి బూడిద య్యాయి. ఈ ధాన్యం మాజీ ఎంపిపి కామేష్‌కు చెంది నవిగా భావిస్తున్నారు. కల్లంలో ఉన్న ధాన్యంను అధికార పక్షం పార్టీ వారు నిప్పుపెట్టినట్లు సమాచారం.

ఏటీఎంలను సవరించండి




ముంబై :
పెద్ద నోట్ల రద్దు తర్వాత చిల్లర కొరతను తగ్గించడానికి రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.200 నోట్లను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ నోట్లను ప్రస్తుతం బ్యాంకుల ద్వారా మాత్రమే అందిస్తున్నారు. అయితే త్వరలోనే ఈ నోట్లు ఏటీఎంలలోకి రానున్నాయి. ప్రజలకు రూ.200 డినామినేషన్ నోటును అందుబాటులోకి తీసుకు రావడానికి ఏటీఎంలను రీక్యాలిబరేట్ చేయాలని ఆర్‌బీఐ, బ్యాంకులను ఆదేశించింది. తక్కువ డినామినేషన్ కరెన్సీ సరఫరాను ప్రోత్సహించేందుకు త్వరలో ఈ ప్రక్రియ పూర్తిచేయాలని పేర్కొంది. రెగ్యులేటరీ ఆదేశాలను అమల్లోకి తీసుకురావడానికి బ్యాంకింగ్ పరిశ్రమ దాదాపు రూ.1000 కోట్లకు పైగా ఖర్చు చేస్తుందని ఈ విషయం తెలిసిన ఇద్దరు వ్యక్తులు చెప్పారు. బ్యాంకులు, ఏటీఎం తయారీదారులు ఎంత వీలైతే అంత త్వరగా రూ.200 నోట్లను ఏటీఎంల ద్వారా అందించడం ప్రారంభించాలని ఆర్‌బీఐ ఆదేశించినట్టు ఓ బ్యాంకరు చెప్పారు.

ఈ ఆదేశాలను పూర్తిగా అమలు చేయడానికి 5 నుంచి 6 నెలల సమయం పడుతుందని తెలిసింది. ఇప్పటికే ఏటీఎంల రీక్యాలిబరేట్ ప్రారంభమైనట్టు హిటాచి పేమెంట్ సర్వీసెస్ ఎండీ లోని ఆంటోని చెప్పారు. దీనికి ఖర్చు అధికంగానే ఉండనుందని, కానీ ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు పోనున్నట్టు చెప్పారు. రూ.200 నోట్లను ఎక్కువగా అందించడం కోసం ఆర్‌బీఐ కూడా రూ.2000 నోట్ల ప్రింటింగ్‌ను ఆపివేసింది. ఈ విషయంపై ఆర్‌బీఐ ఇంకా స్పందించలేదు. పెద్ద నోట్లు రూ.500, రూ.1000 రద్దు తర్వాత సెంట్రల్ బ్యాంకు ఎక్కువగా రూ.2000 నోట్లను ప్రవేశపెట్టింది. దీంతో చిల్లర నోట్ల కొరత ఏర్పడింది. అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఏటీఎం ద్వారా విత్‌డ్రా చేసుకునే నగదు విలువ కూడా పెరిగినట్టు తెలిసింది. 2016 సెప్టెంబర్‌లో రూ.2.22 లక్షల కోట్ల నగదును ఏటీఎంల ద్వారా విత్‌డ్రా చేసుకుంటే, 2017 సెప్టెంబర్‌లో రూ.2.44 లక్షల కోట్ల నగదు విత్‌డ్రా అయింది.

'జన్మభూమి'లో రాజకీయాలకు తావులేదు

సీఎం నారా చంద్రబాబు నాయుడు



అమరావతి:
జన్మభూమి గ్రామసభలు అభివృద్ధి వేదికలే తప్ప రాజకీయ వేదికలు కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రకరకాల వ్యక్తులు వేర్వేరు అజెండాలతో గ్రామసభలకు వస్తారన్న ఆయన..., ఎవరు ఏ ఉద్దేశాలతో గ్రామసభలకు వచ్చినా మనం బాధ్యతతో వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. పులివెందులలో వైకాపా ఎంపీ పార్టీ కండువాతో గ్రామసభకు వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. జన్మభూమి - మావూరు మూడో రోజు నిర్వహణపై జిల్లాల కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి జన్మభూమి కంటే మెరుగైన వేదిక లేదని.. ఇంతకన్నా మంచి అవకాశం రాదని వెల్లడించారు. అంకితభావంతో, సేవా దృక్పథంతో జన్మభూమిలో అందరూ పాల్గొనాలని... సమాజం పట్ల మనకున్న బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. రాజకీయ యంత్రాంగం, అధికార యంత్రాంగం కలిసి పనిచేస్తేనే ప్రజల్లో సంతృప్తి సాధ్యమని అభిప్రాయపడ్డారు. అన్ని శాఖలు బాధ్యతగా వ్యవహరిస్తూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

నియోజకవర్గానికి 2వేల చొప్పున 4లక్షల పెన్షన్లు కొత్తగా అందజేస్తున్నామన్న ముఖ్యమంత్రి.. వీటితో కలిపి రాష్ట్రంలో పెన్షన్ లబ్ధిదారుల సంఖ్య 50లక్షల 50వేలకు చేరుతుందని తెలిపారు. గ్రామసభలకు హాజరయ్యే సిబ్బందికి వర్కింగ్ లంచ్ ఇవ్వాలని... ప్రజలకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఏడో తేదీన అన్ని పట్టణాలు, మేజర్ పంచాయితీల్లో 5కె రన్ నిర్వహించాలన్నారు. జన్మభూమి-మావూరు కార్యక్రమాలలో యువతను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు.

ఎఫ్‌బీలో వారిద్దరూ టాప్!

న్యూఢిల్లీ:
2017 సంవత్సరానికి ఫేస్‌బుక్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన పార్లమెంటేరియన్లుగా ప్రధాని నరేంద్ర మోదీ, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ నిలిచినట్లు ఆ సంస్థ తెలిపింది. లోక్‌సభ సభ్యుల్లో మోదీ, రాజ్యసభ సభ్యుల్లో సచిన్ అగ్రస్థానంలో నిలిచారని వెల్లడించింది. ఈ ర్యాంకుల్ని ఫేస్‌బుక్‌లో సాగిన చర్చలు, లైక్‌లు, షేరింగ్, కామెంట్ల ఆధారంగా కేటాయించినట్లు పేర్కొంది. ఈ జాబితాలో బీజేపీ చీఫ్ అమిత్ షా, ఆ పార్టీ నేత అర్మే సినా, ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ, ఆప్ ఎంపీ భగవంత్ మన్ కూడా చోటుదక్కించుకున్నట్లు ఫేస్‌బుక్ తెలిపింది. ఇక అత్యున్నత సంస్థల జాబితాలో ప్రధాని కార్యాలయం 1.37 కోట్ల మంది ఫాలోవర్లతో అగ్రస్థానంలో, రాష్ట్రపతి భవన్ 48.8 లక్షల ఫాలోవర్లతో రెండోస్థానంలో నిలిచినట్లు వెల్లడించింది.



యోగి టాప్: ముఖ్యమంత్రుల్లో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ తొలిస్థానంలో, రాజస్థాన్ సీఎం వసుంధరా రాజే తర్వాతి స్థానంలో నిలిచారని ఫేస్‌బుక్ తెలిపింది. రాజకీయ పార్టీల్లో బీజేపీ, ఆప్, కాంగ్రెస్‌లు వరుసగా తొలి మూడుస్థానాల్లో నిలిచినట్లు పేర్కొంది.

జయలలిత శరీరంలోకి రసాయనాలు

విచారణ కమిటీకి తెలిపిన డాక్టర్ సుధా శేషయ్యన్

ఎంబామింగ్‌లో భాగంగానే జయలలిత ఎడమ దవడపై రంధ్రాలు చేసినట్టు మద్రాస్ మెడికల్ కాలేజీ (ఎంఎంసీ) అనాటమీ విభాగం చీఫ్ డాక్టర్ సుధా శేషయ్యన్ విచారణ కమిటీకి తెలిపారు. జయలలిత మృతిపై ఏర్పాటైన జస్టిస్ అర్ముగస్వామి కమిటీ ఎదుట హాజరై సాక్ష్యం చెప్పారు. జయకు అత్యంత సన్నిహితురాలైన ఆమెకు జయ మరణించిన రోజు రాత్రి పది గంటలకు ఆసుపత్రి నుంచి ఫోన్ వచ్చింది. ప్రజలు సందర్శించే వరకు మృతదేహం చెడిపోకుండా, దుర్వాసన రాకుండా ఎంబామింగ్ చేయడానికి తనను రమ్మన్నారని ఆమె పేర్కొన్నారు. తన వైద్య బృందంతో ఆసుపత్రికి చేరుకుని మృతదేహంలోకి రసాయనాలు ఎక్కించేందుకు జయ ఎడమ దవడపై నాలుగు రంధ్రాలు చేసినట్టు వివరించారు. మెథనాల్ సహా వివిధ రసాయనాలు కలిగిన ఐదున్నర లీటర్ల మిశ్రమాన్ని జయ శరీరంలోకి ఇంజెక్షన్ల ద్వారా ఎక్కించినట్టు తెలిపారు.


తీవ్ర అస్వస్థతకు గురైన జయలలిత చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో



చేరారు. 75 రోజుల చికిత్స తర్వాత డిసెంబరు 5, 2016న తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపై నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు హైకోర్టు రిటైర్డ్ జడ్జి అర్ముగస్వామి నేతృత్వంలో విచారణ కమిటీ ఏర్పాటైంది. ఇప్పటికే పలువురిని ప్రశ్నించిన కమిటీ విచారణను వేగవంతం చేసింది.

కొత్త రూ.10 నోట్లు, కలర్ ఏమిటో తెలుసా?

ముంబై :
రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కొత్త రూ.10 నోట్లు జారీచేయడానికి సిద్ధమవుతోంది. చాకోలెట్ బ్రౌన్ రంగులో మహాత్మా గాంధీ సిరీస్‌లో ఈ నోట్లను ప్రవేశపెట్టబోతున్నట్టు తెలిసింది. ఈ కొత్త నోటుపై కొణార్క్ సన్ టెంపుల్ పిక్చర్ ఉండబోతుందట. సెంట్రల్ బ్యాంకు ఇప్పటికే ఈ కొత్త నోట్లను 1 బిలియన్ పీసులను ప్రింట్ చేసినట్టు ఈ విషయం తెలిసిన అధికారులు చెప్పారు. కొత్త రూ.10 నోటుకు సంబంధించి డిజైన్‌ను కూడా ప్రభుత్వం గత వారంలోనే ఆమోదించిందని తెలిపారు. ప్రస్తుతం మారుస్తున్న పాత రూ.10 నోటు డిజైన్‌ను 2015లో రూపొందించారు. గతేడాది ఆగస్టులో మహాత్మాగాంధీ సిరీస్‌లో ఆర్‌బీఐ కొత్త రూ.200, రూ.50 నోట్లను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.



నకిలీలకు వ్యతిరేకంగా ఆర్‌బీఐ కొత్త డిజైన్‌లో తక్కువ డినామినేషన్ నోట్లను పునఃప్రవేశపెడుతోంది. ఈ క్రమంలోనే కొత్త రూ.10 నోట్లు, కొత్త డిజైన్‌లో మార్కెట్‌లోకి వచ్చేందుకు సన్నద్ధమవుతున్నాయి. నకిలీలను, అవినీతిని నిర్మూలించడానికే 2016 నవంబర్ 8న ప్రభుత్వం పెద్దనోట్లు రూ.1000, రూ.500ను రద్దు చేసింది. చలామణిలో ఉన్న 86 శాతం కరెన్సీని వెనక్కితీసుకుంది. అప్పటి నుంచి కొత్త నోట్లను ప్రవేశపెట్టడం, పాత వాటి స్థానంలో కొత్తవి తీసుకురావడం చేస్తున్నాయి. డిసెంబర్ 8 నాటికి ఆర్‌బీఐ 16.96 బిలియన్ పీసుల రూ.500 నోట్లు, 3.6 బిలియన్ పీసుల రూ.2000నోట్లను ప్రింట్ చేసినట్టు ఆర్థికమంత్రిత్వ శాఖ లోక్‌సభలో తెలిపింది. ఈ నోట్ల మొత్తం విలువ రూ.15.79 ట్రిలియన్లు.


ముంబైలో మరో ఘోర ప్రమాదం

ముంబై :
వాణిజ్య రాజధానిలో మరో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. గురువారం వేకువ ఝామున చోటు చేసుకున్న ఈ ఘటనలో నలుగురు మృత్యువాత పడినట్లు సమాచారం. మరోల్ చర్చ్ రోడ్‌లోని మైమూన్ అపార్ట్‌మెంట్‌లో అర్ధరాత్రి దాటాక ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది ఏడుగురిని రక్షించినట్లు అధికారి హరి శెట్టి తెలిపారు. 45 నిమిషాల్లో మంటలను అదుపులోకి తెచ్చినట్లు ఆయన వెల్లడించారు.

కాగా, ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.. దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు మొన్నమధ్య జరిగిన కమలా మిల్స్ కాంపౌండ్ ఘటన తరహాలోనే ఇక్కడ కూడా ఊపిరి ఆడకనే బాధితులు ప్రాణాలు వదిలినట్లు అధికారులు వెల్లడించారు. డిసెంబర్ 29న లోవర్ పరేల్ ప్రాంతంలో కమలా మిల్స్ కాంపౌండ్‌లోని పబ్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో 14 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

గాల్లో తన్నుకున్న పైలట్స్

న్యూఢిల్లీ:



లండన్ నుంచి ముంబై వస్తున్న జెట్ ఎయిర్‌వేస్ విమానంలో ఇద్దరు పైలట్లు కొట్లాటకు దిగారు. ఇద్దరు పైలట్ల మధ్య సఖ్యత కుదరక విమానం కాక్‌పిట్‌లో గొడవకు దిగినట్లు జెట్ ఎయిర్‌వేస్ సంస్థ వెల్లడించింది. పైలట్ల ఘర్షణ విషయాన్ని తెలుసుకున్న జెట్ ఎయిర్‌వేస్ ఇద్దరి లైసెన్స్‌లను రద్దు చేసినట్లు తెలుస్తోంది. ఇద్దరి మధ్య కొడవ జరుగుతుండగా మహిళా కో- పైలట్‌ను పైలట్ చెంపదెబ్బ కొట్టినట్లు తెలుస్తోంది. పైలట్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సంస్థ తెలిపింది. జెట్ ఎయిర్‌వేస్ విమానం లండన్ నుంచి ముంబై రావడానికి 9 గంటల సమయం పడుతోంది. జెట్ ఎయిర్‌వేస్ విమానంలో 324 మంది ప్రయాణికులు ఉన్నారు. పైలట్లు ఘర్షణకు దిగడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. పైలట్ల మధ్య గొడవ సద్దుమనగడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. జనవరి 1న ఈ సంఘటన చోటు చేసుకుంది.

రైలులో కొండచిలువ



కేరళ:
కొండచిలువను పట్టుకుని దానిని సంచిలో వేసుకున్న ఓ వ్యక్తి దానితో పాటు రైలెక్కాడు. అయితే దిగేటప్పుడు మాత్రం ఆ సంచిని మర్చిపోయాడు. ఆ పాము 150 కిలోమీటర్లు ప్రయాణించినా ఎవరూ ఆ సంచిని పట్టించుకోలేదు. చివరకు బ్యాగులో ఏదో కదులుతున్న విషయాన్ని గుర్తించిన ఓ ప్రయాణికుడు అధికారులకు సమాచారం అందించడంతో, వారొచ్చి సంచిని తనిఖీ చేశారు. అందులో కొండచిలువ ఉండడంతో అందరూ ఆశ్చర్యపోయారు. కేరళలో జరిగిందీ ఘటన. అలప్పుజాకు చెందిన జిజో జార్జ్ (29) ఈనెల 1న పాలక్కాడ్‌లో అక్రమంగా ఓ కొండచిలువను పట్టుకున్నాడు. దానిని తన సంచిలో వేసుకుని పాలక్కాడ్‌లో ఒట్టప్పాలం-ఎర్నాకులం రైలు ఎక్కాడు. సంచిని సీటు కింద పెట్టిన జార్జ్ ఎర్నాకుళంలో దానిని మర్చిపోయి రైలు దిగాడు. కొండచిలువను పెట్టిన సంచిలోనే తన ఐడీ కార్డులు, ఇతర వస్తువులు కూడా ఉన్నాయి. కొండ చిలువ ఉన్న సంచి రైలుతోపాటు అలాగే 150 కిలోమీటర్లు ప్రయాణించింది. అయినా ఎవరూ పట్టించుకోలేదు. చివరికి ఓ ప్రయాణికుడు దానిని గమనించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. వారు అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారొచ్చి బ్యాగును తెరిచి చూసి ఆశ్చర్యపోయారు. అందులో బతికి ఉన్న కొండ చిలువ ఉండడంతో దానిని తీసుకెళ్లి కొట్టాయం అడవుల్లో వదిలేశారు. బ్యాగులోని ఐడీ కార్డుల ఆధారంగా అలప్పుజాలోని ఆయన ఇంటిలో జార్జ్‌ను అదుపులోకి తీసుకున్నారు. న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్‌లో భాగంగా కొండచిలువను చంపి కూర వండుకునేందుకే దానిని పట్టుకున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

రైలు టికెట్‌కు ఆధార్ అక్కర్లేదు

ఢిల్లీ:
టికెట్ల బుకింగ్ సమయంలో ఆధార్ తప్పనిసరి కాదని రైల్వే శాఖ సహాయ మంత్రి రాజెన్ గోహైన్ తెలిపారు. లోక్‌సభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయనీ ప్రకటన చేశారు. టికెట్ల బుకింగ్ సమయంలో ఆధార్ సమర్పణ ఐచ్ఛికమేనని, దీనిని తప్పనిసరి చేసే ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టం చేశారు. అయితే రాయితీపై వృద్ధులకు జారీ చేస్తున్న టికెట్లకు మాత్రం ఆధార్ సమర్పించడాన్ని గతేడాది జనవరిలో ప్రవేశపెట్టినట్టు తెలిపారు. అంతే తప్ప మిగతా వారు టికెట్ల బుకింగ్ సమయంలో వారి ఇష్ట పూర్వకంగానే ఆధార్ సమర్పించవచ్చని వివరించారు. మంత్రి ప్రకటన అలా ఉంటే క్షేత్రస్థాయిలో మాత్రం మరోలా ఉంది. ఆధార్ కార్డు ఉంటేనే టికెట్ల బుకింగ్‌కు అనుమతిస్తున్నారు. అలాగే ప్రయాణాల సమయంలోనూ ఆధార్‌ను దగ్గర పెట్టుకోవాల్సిన పరిస్థితి ఉంది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

రెండోరోజుకు చేరిన ఆర్టీసీ కార్మికుల సమ్మె

శ్రీకాకుళం/టెక్కలి, న్యూస్‌లీడర్:
శ్రీకాకుళం జిల్లా టెక్కలి లో ఆర్టీసి కార్మికులు రెండు రోజులు సమ్మెలో కుర్చున్నారు. ఒటిలు తగ్గించడం చట్టప్రకారం డుటీలు వెయ్యాలని అన్ని సిక్ ల పైన జీతాలు ఇవ్వాలని 2గంటలు పైబడి ఉన్న ఒటి షెడ్యూల సురద్దు అన్ని డిపోలలో కాలం చెల్లిన టిమ్ మిషన్ల స్థానం లో కొత్త టిమ్ లు వెంటనే తెప్పించాలని మహిళల కండక్టర్ లకు స్పేర్ డుటి వెయ్య రాదు విజయనగరం, పాలకొండ ,శ్రీకాకుళం డిపోలలో సూపర్ వైజర్ యొక్క పక్షపాతి దొరణి విడాలి .ప్రతీ కార్మికునికి నెలకు మూడు రోజులు సెలవులు ఇవ్వాలి రన్నింగ్ టైమ్స్ పెంచాలి. ఈ రిలే నిరాహారదీక్ష లో పాల్గొన్న ఎన్ఎమ్యు, కార్మికులు, డిపోసెల్ కణితి దశరథ ,వర్కింగ్ ప్రెసిడెంట్ బసవల ధనుంజయ రావు గురు నాద రావు ,రమణ లచ్చన్న పాల్గున్నారు.



జగన్‌ది బ్రేకుల యాత్ర

మంత్రి గంటా

చోడవరం, న్యూస్‌లీడర్:
ప్రతిపక్ష నాయకుడు జగన్మోహనరెడ్డి చేస్తున్నది పాదయాత్ర కాదని, బ్రేకుల యాత్ర అని మంత్రి గంటా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. జగన్ ఒక రాజకీయ నిరక్షరాస్యుడన్నారు. గురువారం ఉదయం చోడవరంలోని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మాతృమూర్తి సావిత్రమ్మ మృతి చెందడంతో పరామర్శించేందుకు ఆయన వచ్చారు. అనంతరం మంత్రి గంటా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించేందుకు ఏపీపీఎస్సీకి అప్పగించామని, తద్వారా ద్వారా 14వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. నిరుద్యోగుల కోరిక మేరకు టెట్‌ను మూడు వారాలపాటు వాయిదా వేసినట్లు చెప్పారు. విద్యారంగానికి రాష్ట్రంలో అత్యధిక నిధులు కేటాయించి నాణ్యమైన విద్యను అందించేందుకు నాలెడ్జి రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు అత్యధిక నిధులు ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఐదువేల కోట్ల నిధులతో పాఠశాలలో మౌలిక వసతులు, తరగతి గదులు, ప్రహారీగోడలు, పాఠశాలలు అభివృద్ధి పరుస్తామన్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 20 నుంచి 40కోట్లు మంజూరు చేస్తామన్నారు. హైస్కూలు, కస్తూరిబా పాఠశాలల్లో డిజిటల్ తరగతులు నిర్వహిస్తామన్నారు. యూనివర్శిటీలో ఖాళీ ఉన్న పోస్టుల భర్తీని ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. రూ.440కోట్లతో యూనివర్శిటీలు అభివృద్ధి చేస్తామన్నారు. ఇటీవల కార్పొరేట్ కళాశాలల్లో ఆత్మహత్యలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడంతోపాటు సమూలమైన మార్పులు తీసుకొస్తామన్నారు. ఈ ఏడాది నుంచి ఇంటర్‌లో గ్రేడింగు విధానం ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లాలం భాస్కరరావు, గోవాడ ఫ్యాక్టరీ ఛైర్మన్ గూనూరు మల్లునాయుడు, పినపోలు వెంకటేశ్వర్లు, ఎస్.వెంకటరమణ, సాలాపు నర్సింహమూర్తి, రేవళ్ల రమేష్, సాలాపు నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాజా పరామర్శిస్తున్న మంత్రి గంటా

రిలే నిరాహార దీక్షలు



శ్రీకాకుళం/సీతంపేట, న్యూస్‌లీడర్: బోయ,వాల్మీకీలను యస్.టి జాబితాలో చేర్చు తు న్నట్లు అసెంబ్లీలో తీర్మా నం చేసిన నిర్ణయాన్నీ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి సంఘాల ఐక్యవేదిక అధ్వర్యం లో సీ తంపేట ఐటి డీఏ ముఖద్వారం వద్ద రిలేనిరాహార దీక్షలు ప్రారంభించారు. మొదటిరోజు దోనుబాయి పంచాయితీ చెందిన ఆది వాసి గిరిజనులు పాల్గొన్నారు. ఈసి బిరాన్ని పాలకొండ ఎమ్మెల్యే కళావతి సందర్శించి తన సంపూర్ణ మ ద్ద తు తె లిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ ట్టి పరిస్తిలోను బోయ,వాల్మీకీలను యస్ టి జాబితాలో చేర్చకుండా గిరిజనం అంతా ఐక్యంగా ఉద్యమించాలనిఅన్నారు.తన వైపు నుంచి సహకారం అందజేస్తా నని తెలి పారు. ప్రభుత్వం ఈ నిర్ణయం విరమించేవారకు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రంలో నిమ్మక కాంతారావు, హిమరిక ప్రసాద్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక సేవా శిబిరం



శ్రీకాకుళం, న్యూస్‌లీడర్:
ప్రభుత్వ మహిళా కళాశాల, శ్రీకాకుళం ఎన్.ఎస్.ఎస్ యూనిట్-2 విభాగం వారి అధ్వర్యంలో శ్రీకాకుళం మండలం 'పప్పంగి' గ్రామంలో ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవాశిబిరం ప్రారంభమైంది. ఈ సభాకార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు డా॥ కె.శ్రీరాములు అధ్యక్షత వహించి ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పప్పంగి గ్రామసర్పంచ్ ఉన్నతపాఠశాల హెడ్‌మాస్టర్ దాలి నాయుడు వ్యవహరించి మాట్లాడుతూ కళాశాలలో ఈ నెల 3 నుండి 9వ తేదీ వరకు ప్రత్యేక సేవా శిబిరాలు, వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా॥ ఆశజ్యోతి ఫెడరిక్, ఐ. క్యూ. ఎ.సి.కో-ఆర్డినేటర్ డా॥శంకరనారాయణ, జి.కె.సి. కో-ఆర్డినేటర్ పి. శంకరనారాయణ ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కుమారి కె. కరుణ, కళాశాల సీనియర్ అధ్యాపకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వాలెంటీర్ల విజయ కేతనం

డాక్టర్ ఎన్.వి.ఎస్. సూర్యనారాయణ



విజయనగరం, న్యూస్‌లీడర్:
ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో యూనివర్సిటీ అస్థయి యువజనోత్స వాలలో భాగంగా జరిగిన వివిధ పోటీలలో విజయనగరానికి చెందిన జాతీయ సేవాపథకం వాలెంటీర్లు వివిధ అంశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి విజయనగర ఖ్యాతిని నిలబెట్టారని జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్. సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలోగ ల టి.ఎల్.ఎన్ సభా హాల్‌లో జరిగిన 'యూనివర్సిటీ స్థాయి' పోటీలలో పాల్గొనడానికి వివిధ జిల్లాలనుంచి వచ్చిన సుమారు నూరు మంది 'జిల్లా స్థాయి విజేతలకు' జరిగిన హెూరాహెూరి కంపిటేషన్లలో మంచి ప్రదర్శన చేసి మొత్తం 13 పోటీలలో మన విజయనగరానికి చెందిన వలేంటీర్లు ఆరుగురు ప్రథమ స్థానంలోనిలచి తదుపరి తిరుపతిలో జరిగే 'రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు' అర్హత సాధించడం మన జిల్లాకెంతో గర్వకారణమని డాక్టర్. సూర్యనారాయణ తెలిపారు. యూనివర్సిటీ స్థాయి విజేతలకు ఏయూ ఉపకులపతి ఆచార్య జి. నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉమ మహేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఆచార్య ఆర్.డి.సంపత్ కుమార్‌ల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేసి విజేతలను పలువురు అభినందించారు.

పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు


విజయవాడ:
ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

తిరుపతి - విశాఖపట్నం - తిరుపతి (ఏసీ ప్రత్యేక రైలు) : రైలు నెంబరు 07487 ఏసీ ప్రత్యేక రైలు ఈ నెల 7, 14, 21, 28 ఫిబ్రవరి 4, 11, 18, 25 తేదీల్లో తిరుపతిలో రాత్రి 10.30కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.45కి విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణం లో ఇదే రైలు 07488 నెంబరుతో ఈ నెల 8, 15, 22, 29 ఫిబ్రవరి 5, 12, 19, 26 తేదీల్లో విశాఖపట్నంలో రాత్రి 7.20కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.10కి తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ స్టేషన్లలో ఆగుతుంది.

కాచిగూడ - విశాఖపట్నం : రైలు నెంబరు 07016 ప్రత్యేక రైలు ఈ నెల 6, 13, 20, 27 తేదీల్లో కాచిగూడలో సాయంత్రం 6.45కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.50కి విశాఖ పట్నం చేరుకోనుంది. ఈ రైలు మల్కాజిగిరి, చర్ల పల్లి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెన పల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లి గూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, తుని, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో ఆగుతుంది.

విశాఖపట్నం - తిరుపతి : రైలు నెంబరు 07479 ప్రత్యేక రైలు విశాఖపట్నంలో ఫిబ్రవరి 7, 14, 21, 28వ తేదీల్లో రాత్రి 7.05కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.25కి తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు దువ్వాద, అనకాపల్లి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజ మండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగనుంది.

తిరుపతి - కాచిగూడ : రైలు నెంబరు 07146 ప్రత్యేక రైలు ఈ నెల 8, 15, 22 మార్చి 1వ తేదీల్లో తిరుపతిలో సాయంత్రం 5 గంటలకు బయ లుదేరి మరుసటి రోజు ఉదయం 6.30కి కాచి గూడ చేరుకుంటుంది. ఈ రైలు రేణిగుంట, శ్రీకాళ హస్తి, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, మధిర, ఖమ్మం, మహబూబాబాద్, వరం గల్, ఖాజీపేట, జనగాం స్టేషన్లలో ఆగుతుంది.



హైదరాబాద్ - విశాఖపట్నం - హైదరాబాద్ రైలు నెంబరు 07148 ప్రత్యేక రైలు ఈ నెల 10, 12 తేదీల్లో హైదరాబాద్‌లో సాయంత్రం 5.45కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8.15కి విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు 07147 నెంబరుతో ఈ నెల 11, 13 తేదీల్లో విశాఖపట్నంలో సాయంత్రం 6.50కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.45కి హైదరాబాద్ చేరుకోనుంది. ఈ రైలు దువ్వాద, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్ స్టేషన్లలో ఆగుతుంది.

6నుంచి సీపీఎం మహాసభలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈ నెల 6నుంచి సీపీఎం విశాఖజిల్లా 22వ మహాసభలు 3రోజుల పాటు అచ్యుతాపురంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోటేశ్వరరావు, వీవీ. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పి.పద్మావతి తెలిపారు ఈ సందర్భంగా ఎల్లమ్మతోటలో గల కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు.

దివ్యాంగులకు ప్రత్యేక వైద్య శిబిరాలు

ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ : పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల వికలాంగులకు ఆర్పీ పేట ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం వద్ద చేపట్టిన ప్రత్యేక సదరం క్యాంపునకు అనూహ్య స్పందన లభించింది గతంలో దివ్యాంగులు తమ సదరం ధ్రువీకరణ సర్టిఫికెట్లు పొందడానికి కేజీ హెచ్ రీజనల్ కంటి ఆస్పత్రి ప్రభుత్వ మానసిక వైద్యశాలలకు వెళ్లి పలు ఇబ్బందులు పడేవారు వికలాంగులు పడుతున్న ఇబ్బందులు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు దృష్టికి పలువురు తీసుకురావడంతో వారి కోసం ఆర్పీ పేటలో ప్రత్యేక సదరం క్యాంపు నిర్వహించారు ఈ సదరం క్యాంపునకు కేజీహెచ్ నుంచి వివిధ విభాగాలకు చెందిన వైద్యులు హాజరై వికలాంగుల ధ్రువపత్రాల కోసం వచ్చిన వారికి పరీక్షలను నిర్వహించారు .పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల పది వార్డుల నుంచి రెండొందల మంది హాజరయ్యారు వీరికి డాక్టర్లు బృందం



ప్రత్యే సదరం క్యాంపులో వికలాంగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రత్యేక పరీక్షలు నిర్వహించి 80 మందికి సదరము సర్టిఫికెట్ల్ ల కోసం సిఫార్స్ చేశారు ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నడవలేని చూపులేని వికలాంగులు కేజీహెచ్‌కు సదరం సర్టిఫికెట్ల్ ల కోసం వెళ్లి నానా అవస్థలు పడే పడేవారన్నారు . వీరికి సర్టిఫికెట్ల మం జూరును సులభతరం చేయ దానికి వికలాంగులు చెంతకే ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడానికి చర్యలు తీసుకున్నామన్నారు భవిష్యత్తులో దివ్యాం గులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తామ న్నారు. వారి ధ్రువపత్రాలు మంది నుంచి మంజూరు చేసే విధంగా చర్య లు తీసుకుంటామన్నారు .ఈ ప్రత్యేక సదరం క్యాంపుకు విశేష స్పందన లభించడంతో స్థానికులు మరియు దివ్యాంగులు ఎమ్మెల్యేని ప్రత్యేకంగా అభినందించారు .ఈ కార్యక్రమంలో స్థానికులు మహిళలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

చిట్టీల పేరుతో రూ.4 కోట్లకు కుచ్చు టోపీ



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ : చిట్టీల పేరుతో మోసానికి పాల్పడి సుమారు 4 కోట్ల వరకు కుచ్చు టోపీ పెట్టి ఓ వ్యక్తి పరారయినా ఘటన ఏర్పోర్ట్ జోన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుచ్చిరాజుపాలెంలో నివాసం ఉంటున్న కొట్యాడ దేముడు (42) గత ఆరేళ్లుగా చిట్టీలు నిర్వహిస్తున్నాడు. చుట్టు పక్కల పరిచయాలు పెంచుకొని నమ్మదలచి వారందరినీ కూడగట్టి చిట్టీలు వేయడం కాకుండా వడ్డీ వ్యాపారులు కూడా నిర్వహించాడు. కొంతకాలంగా నమ్మకంగా ఎవరి డబ్బులు వారికి ఇచ్చేవాడు. ఇటీవల చాల మంది నుంచి సుమారు రూ .4 కోట్లు వరకు పోగు చేశాడు. సంక్రాంతికి డబ్బులు అవసరమై చాలామంది అడుగుతారని ఉద్దేశంతో గతంలో 24 న పని ఉందని చెప్పి భార్య పిల్లలను తీసుకుని పరారయ్యాడు. ఈ నెల 5న పలువురు బాధితులకు చిట్టీ డబ్బులు ఇవ్వాల్సి ఉండటంతో గత రెండు రోజుల నుంచి దేవుడు ఇంటికి బాధితులు తిరుగుతున్నారు. తాళం వేసి ఉండటంతో ఇంటి యజమాని వాకబు చేయగా గత నెల 24న వెళ్లి తిరిగిరాలేదని ఆయన చెప్పారు .స్థానిక ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న తన భార్య పిల్లల గురించి వాకబ్ చేయగా భార్య పాఠశాల మానేసిందని పిల్లలు టీసీ తీసుకుని వెళ్లిపోయినట్లుగా తెలుసుకుని అవక్కాయ్యారు. దీంతో మోసపో యామని తెలుసుకున్న బాధితులు బుధవారం ఎయిర్పోర్ట్ జోన్ పోలీసులుకు పిర్యాదు చేసారు .బాధితుల నుంచి పూర్తి వివరాలు తీసుకున్న సిఐ ఎన్వి ప్రభాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. ఇప్పటివరకు 20మంది బాధ్య తలు వచ్చారని దేవుడు పక్కా ప్రణాళికతో కుటుం బ సభ్యులతో పరారయ్యాడని సీఐ తెలిపారు .కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లుగా సిఐ తెలిపారు .

అత్యాచారం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి



కేజీహెచ్ హాస్పటల్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ కృష్ణమూర్తి మాట్లాడుతున్న సీఆర్‌పీఎఫ్ అధ్యక్షుడు గొండుసీతారం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: దువ్వాడ వీఎస్ఈజెడ్‌లో గార్డినింగ్ పనిచేసు కుంటున్న గిరిజన బదిర యువతి డ్రైవర్ లైంగిక దాడిలో గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాలికను ఏపీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు సివేరి సోము, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారం, సౌత్ ఏపీపీ రామ్మోహన్ రావు, సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శకుంతల, ఫోరం జిల్లా అధ్యక్షుడు సత్యకుమార్ ఆస్పత్రిలో ఆమెను కలిసి పరామర్శించారు. ఆమెఆరోగ్య పరిస్థితిని కేజీహెచ్ హాస్పటల్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, ఆర్ఎంలు డాక్టర్ శాస్త్రి, డాక్టర్ సాధనతతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం సివేరి సోమ మాట్లాడుతూ నిందితులపై నిర్భయ కేసును నమోదుచేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విషయం బయటకు రాకుండా మానానికి వెలకట్టి సెటిల్‌మెంట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా



కూర్మానపాలెం, న్యూస్‌లీడర్ : దువ్వాడ వీఎస్ఈజెడ్‌లో గార్డినింగ్ పనిచేసు కుంటున్న గిరిజన బదిర యువతి డ్రైవర్ లైంగిక దాడికి పాల్పడిన డ్రైవర్ను కఠినంగా శిక్షించాలని, బాధితురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని నష్ట పరిహారం చెల్లించాలని దళిత హక్కుల పోరాట సమితి కూర్మానపాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద దర్నా చేసారు. ఈ ధర్నాను ఉద్దేశించి దళిత హక్కుల పోరాట సమితి కార్యదర్శి మాట్లాడుతూ మూగ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ చట్టం పరిధిలో అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో చింతయ్య, అనురాధ, విజయలక్ష్మి తుపాన్‌కుమార్‌తో పాటు పలువురు గిరిజన మహిళా సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో



దువ్వాడ వీఎస్ఈజెడ్‌లో గార్డినింగ్ పనిచేసు కుంటున్న గిరిజన బదిర యువతిని ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు కలిసారు ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ గంటా హైమావతి, సభ్యులు కేశల అప్పారావు, పీవీపీ. ప్రసాద్, జిల్లా బాల సంరక్షణ అధికారి సత్యనారాయణ, సిబ్బంది మనోహరరావు బాలికకు ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇస్తూ ప్రభుత్వం నుంచి రావలసిన నష్టపరిహారాన్ని త్వరగా అందేలా తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రజా సంఘాల ఆందోళన



కూర్మన్నపాలెం : దువ్వాడ సెజ్‌లో అత్యంత అమానవీయంగా గిరిజన మూగ బాలికపై జరిగిన అత్యాచార ఘటనను నిరసిస్తూ సెజ్ గేటు వద్ద వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి), గిరిజన సంఘం, ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ డ్రైవర్‌ను కఠినంగా శిక్షించాలని, బాధితురాలికి రూ.30 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) రాష్ట్ర అధ్యక్షులు కోడూరు అప్పలనాయుడు, జిల్లా, నగర నాయకులు బి.నూకప్పారావు, వెంకయ్య, గిరిజన సంఘం నాయకులు పృథ్వీరాజ్, వరలక్ష్మి, ఐద్వా నాయకులు వేణు, ఎంటి.సత్యవతి, మంగవేణి తదితరులు పాల్గొన్నారు. ప్రజా సంఘాల ఆందోళనకు మాజీ గిరిజన శాఖ మంత్రి పసుపులేటి బాలరాజు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి సోమ, ఐఎన్‌టియుసి స్టీల్‌ప్లాంట్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ తదితరులు మద్దతు తెలిపారు. బాలికకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామన్నారు.

ఉద్యోగులకు విదేశాలకు వెళ్లే అభ్యర్థులకు

డిపార్టుమెంట్ ఓవర్సీస్ ట్రైనింగ్ తప్పని సరి

ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ అండ్ఇండియా సెంటర్ ప్రారంభంలో మంత్రి పితాని సత్యనారాయణ



ఎన్ఏడీ,న్యూస్ లీడర్ : భారత ప్రభుత్వం విదేశీ వ్యవహారాల శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ అయిన ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ (ఓఎంసీఏపీ) సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ మరియు ఇండియా సెంటర్ వారి సహకారంతో విశాఖపట్నం ఆర్ అండ్ బి జంక్షన్ హోటల్ మేరియట్ లో వర్క్ షాపును కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ ముఖ్య అతిధిగ విచ్చేసి ప్రారంభించారు .ఆంధ్రప్రదేశ్ నుంచి ఉద్యోగులు నిమిత్తం విదేశాలకు వలసలు వెళ్లిన వారికి సంబంధించిన సంవత్సరాల నాటి సమైక్య పరిచి ఒక సమగ్రమైన కార్యాచరణ రూపొందాలని తద్వారా చట్ట వ్యతిరేక పద్ధతిలో జరుగుతున్న వలసలను సమగ్ర పద్ధతిలో , రక్షిత మైన పద్ధతులు నిర్వహించుటకు వర్క్ షాప్ దోహదపడుతుందని ఆయనన్నారు. దీని ద్వారా విదేశాలలో ఉద్యోగుల అవకాశాల మీద అవగాహన ముఖ్యంగా కల్పనకు మన రాష్ట్రం నుండి చట్ట వ్యతిరేక మార్గాల ద్వారా వెళుతున్న మహిళలు ఎదుర్కొన్న సమస్యలు దానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి చేపట్టిన ఎన్నారై పాలసీ మొదలగు విషయములు అవగాహన కల్పించ బడుతుందన్నారు . ఉద్యోగులకు ఇతర దేశాలకు వెళ్లే అభ్యర్థులకు డిపార్టుమెంట్ ఓవర్సీస్ ట్రైనింగ్ తప్పనిసరిగా చేపట్టాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు దీనిపై ఉద్యోగులను రీట్విట్ చేసి సంవత్సర అవగాహన కల్పించడం ఈ వర్క్ షాప్ ఉద్దేశం అన్నారు. ఈ వర్క్ షాపులను విదేశాలకు ఉద్యోగాలకు పంపించేవారు ఇక ఈ వర్మాపులో పాల్గొంటారని ఆయన అన్నారు .తదనంతరము రీజనల్ పాస్పోర్టు ఆఫీసర్ ఎన్ ఎల్ పి చౌదరి పలు సమస్యలు సమస్యలు మాట్లాడారు .ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ డీజిఎం ఓఎంసీఏపీ జీఎం ఓఎంసీఏపీ కెబిసి భాస్కర్, మధుసూదనరావు తదితరులు పాల్గున్నారు .

మీకు అండగా వుంటాం

ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు



గోపాలపట్నం, న్యూస్‌లీడర్ : తెలుగుదేశం పార్టీ మీకు తోడుగా వుంటుందని కష్టాల్లో అండగా వుంటామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ఇంటికి పెద్దకొడుకు నవుతానన్న మాటలు నిజం చేస్తున్న ముఖ్యమంత్రికి ఆశీర్వచనాలు అందివ్వాలని పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు అన్నారు. గురువారం ఉదయం 68వ వార్డు ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన రెడ్డి సింహాచలం కుటుంబానికి రూ.80వేలు, అలాగే లక్ష్మీనగర్ ప్రాంతానికి చెందిన మెల్లేఞ శ్రీనివాసరావు కుటుంబానికి రూ.80 వేల చెక్కును ఆయనవారికి అందజేసారు. తెలుగుదేశం ప్రభుత్వం వీరి కుటుంబాలకు అండగా వుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నగర టీడీపీ కార్యదర్శి బాలసుబ్రమణ్యం, పిడుగు మంగలక్ష్మి, నానేపల్లి సత్తిరాజు, కనకకుమార్, గోవిందమ్మ, ఉమా, సూర్యకుమారి, కొల్లి అప్పారావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



చెత్తను శుద్ధి చేసే యంత్రాలను సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ తదితరులు పాల్గొన్నారు.
- న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

చదువుల తల్లి సావిత్రిభాయి పూలే



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకుని దళిత సేన ఆధ్వర్యంలో నౌరోజీ రోడ్డులో గల దళిత సేన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. చింతా సూర్యంఈ కార్యక్రమంలో దళితసేన రాష్ట్ర అధ్యక్షులు పాల్తేటి పెంటా రావు, ఎన్.నాగమణి, ఈశ్వరరావు, ఇప్పక సూర్యం, ప్రభాకర్, విశ్వ వాణి పాల్గొన్నారు.

శ్రీరామచంద్ర స్వామికి పునర్వసు అభిషేకాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దత్తత దేవాల యమైన శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో స్వామివారికి శా స్త్రోక్తంగా పంచా మృతా భిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో 14మంది ఉభయ దాతలు పాల్గొన్నారు. అభిషేకం అనంతరం స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి భక్తుల దర్శనానికి అనుమతిచ్చారు. ఇదే విధం గా ఈ పునర్వసు జూన ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్నామని ఈ పూజకు ప్రత్యేక రుసుము రూ.300లు వుంటుందని ఆలయ కార్య నిర్వాహణాధికారి జ్యోతి మాధవి తెలిపారు.

గజల్ విషయంలో

మాట మార్చిన మంత్రి మాణిక్యాలరావు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ తన శాఖలో జరుగుతోన్న పరిణామాలపైనే పట్టులేని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు స్నేహితుడిని వెనకేసుకు రాబోయే నాలుక్కరుసుకున్నారు. విజయవాడ దుర్గగుడిలో డిసెంబర్ 26న తాంత్రికపూజలు జరిగాయే లేదో వివరణ ఇవ్వడానికి మంత్రి సతమతమవుతోన్న తరుణంలో హైదరాబాద్‌లో గజల్ శ్రీనివాస్‌కు ఎదురైన లైంగిక ఆరోపణలపై స్పందించారు. గజల్ శ్రీనివాస్ కేసులో ఏదో కుట్ర దాగి ఉందని, గజల్ చిన్నప్పటి నుంచి తెలుసు అని మంత్రి మాణిక్యాలరావు బుధవారం విలేకరుల సమావేశంలో అన్నారు. రెండోరోజు గజల్ శ్రీనివాస్ వీడియోలు చూసి షాకయ్యానని, తానన్న మాటలు ఉపసంహరించు కుంటున్నట్లు పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గజల్ శ్రీనివాస్‌కు అనుకూలంగా తాను మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకుంటున్నానని చెప్పారు. తన వ్యాఖ్యల అనంతరం కొందరు కలిశారని, తర్వాత వీడియోలు చూసి షాకయ్యానని చెప్పారు. తాను మాట్లాడిన దానికి సిగ్గు పడుతున్నట్లు కూడా తెలిపారు. అంతే గాక గజల్ శ్రీనివాసు ఇన్నాళ్లు నాణేనికి ఓ వైపే చూసానని, ఈ విధంగా ప్రవర్తించే వ్యక్తని అనుకోలేదన్నారు. ఇటువంటి వ్యక్తులు సమాజంలో ఉండకూడదు...' ఆయనపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఏయూ క్యాంపస్, న్యూస్‌లీడర్, స్వచ్ఛ భారత్ కార్యక్రమము ఒక లక్ష్యం పరిశుభ్రమైన విశాఖనగరం గా ఉంచాలని జి.వి.యం.సి ప్రైమరి పాఠశాల హెడ్ మాష్టార్ ఐ.అప్పారావు అన్నారు. విశాఖపట్టణంలోని ప్రకాశరావు పేట జి.వి.యం.సి ప్రైమరి పాఠశాల వారు విద్యార్థులచే ర్యాలీ చేపట్టారు. పాఠశాల హెడ్ మాష్టార్ ఐ.అప్పారావు మాట్లాడుతూప్రజలు పరిశుభ్రత పాటించు అవశ్యకత ఎంతో ఉందన్న ఆయన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ఈ కార్యక్రమం చేపట్టుతున్నట్లు చెప్పారు. ప్రజలు ప్రతి ఒక్కరు ఈ విషయమై తప్పని సరిగా స్వచ్ఛ భారత ప్రమాణాలు పాటించలన్నారు.తడి పొడి చెత్తను విడి విడిగా వేసి జి.వి.యం.సి. స్వచ్ఛ ఆటో టిప్పర్ ద్వార అందించి మన స్వచ్ఛ భారతాన్ని చాటి చెప్పాలన్నారు. అంతేకాక విద్యార్థులు, ప్రతి పౌరుడు విధిగా పరిశుభ్రత ప్రమాణాలు భాధ్యతగా సహకరించాలని జీవీఎంసీ స్కూల్ యొక్క ప్రధాన ఉద్దేశ్యంగా చెప్పారు.ప్రతి ఇంట్లో మరు గుదొడ్ల నిర్మాణమై అవగాహన కల్పించడం,ఆరు బయట మలవిసర్జన చేయకూడదనే సందేశం కోరకు ఈ కార్యక్రమం చేపట్టుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎ.బి.సి.డి.స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి యల్ అర్జున్, జి.వి.యం.సి ప్రైమరి పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి ఆర్టీసీ అదనపు బస్సులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల తాకిడిని దృష్ట్యా నగరానికి ప్రయాణికుల తాకిడి ఎక్కువగా వుంటుందని ముందస్తుగా విశాఖ ప్రాంతీయ రహదారి రవాణా సంస్థ (ఆర్టీసీ) విశాఖ నుంచి సుదూర ప్రాంతాలకు తిరిగే రెగ్యులర్ బస్సులలో ముందస్తు రిజర్వేషన్లు పూర్తికావస్తున్న దరిమిలా ప్రయాణికులు అవసరాలను తీర్చే నిమిత్తం ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్టు ఆర్టీసీ ప్రాంతీయ రీజనల్ మేనేజర్ సుదేష్ కుమార్ ఒక ప్రకటలో తెలిపారు శ్రీకాకుళం, నరసన్నపేట, టెక్కలి, సోంపేట, పాలకొండ, పార్వతీపురం, పలాస పట్టణాలకు 100 అదనపు బసులు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 995 922 5602, 9177101947 నెంబర్లకు సంప్రదించాల్సిందిగ ఆయన కోరారు.

అనాథశ్రమానికి రిలయన్స్ జియో సాయం



నిత్యావసర సరుకులు అందజేస్తున్న రిలయన్స్ జియో ఉద్యోగులు

విశాఖపట్నం:న్యూస్‌లీడర్ : రిలయన్స్ జియో ఉద్యోగులు తమ మానవత్వాన్ని చాటి చెప్పారు. నెలవారీ తమకొచ్చే వేతనాల్లో కొంత భాగాన్ని సమాజానికి సాయం చేసేందుకు ముందుకొచ్చారు. ఈమేరకు ఉద్యోగులు దేవరాపల్లి మండలం తారువా గ్రామంలో గల అనాథ బాలల హోంకు తమ వేతనాల్లో కొంత మొత్తాన్ని సుమారు 60 వేలు రూపాయలు సాయం అందించారు. జియో జనరల్ మేనేజర్, ఏరియా బిజినెస్ హెడ్ శాంతి గౌరీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఈ విరాళాన్ని ఆశ్రమం నిర్వాహకులకు అందచేశారు.వీటిలో ఆశ్రమంలో వుంటున్న బాలికల సౌకర్యార్థం ప్రత్యేకంగా వసతి గృహం ఏర్పాటుకు 45 వేలు రూపాయలు, ఇతర నిత్యావసర వస్తువులు కోసం 15 వేల రూపాయలు వ్యయం చేయనున్నట్లు గౌరీ ప్రసాద్ తెలిపారు. ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు. జియో ఉద్యోగులు తమ వేతనాలు అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంపాదించిన దాంట్లో కొంత సామాజిక పనులకు కూడా వెచ్చించడం పట్ల పలువురు అభినందిస్తున్నారు. గౌరీ ప్రసాద్ నేతృత్వంలో జియో ఉద్యోగులు ఒక్కో ఉద్యోగి నెలకు రూ.100 చొప్పున కేటాయించి పోగుచేసిన నగదుతో ఏదో ఒక జిల్లాలో ప్రతీ నెల ఎక్కడో ఒక దగ్గర సామాజిక కార్యక్రమానికి వెచ్చిస్తున్నారు.

విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ


విశాఖపట్నం,న్యూస్‌లీడర్: విద్యార్థుల భవిష్యత్తు కాంక్షిస్తూ 8 నుండి 10వ తరగతి చదువుతున్న టాప్ టెన్ విద్యార్థులకు అందిస్తున్నట్లు ఫిట్జీ డైరక్టర్ ఆర్ యల్ త్రిక పేర్కొన్నారు. తమ సంస్థ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ అవకాశం కల్పిస్తున్నామన్నారు. స్కాలర్‌షిప్‌తో పాటు ఐఐటి జీనియస్ టైటిల్‌తో సత్కరించి ఎడైనా ఐఐటీలో చదువుకునే అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఐఐటీ,జేఈఈలో శిక్షణ మాత్రమే కాకుండా మంచి విలువలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యమని వెల్లడించారు. ఫిబ్రవరి 4 వ తేదిన దేశవ్యాప్తంగా పరీక్షల్లో పాల్గొనాలని, దాని కోసం పేపర్ అప్లికేషన్ లేదా ఆన్‌లైన్ ద్వారా అందజేయాలని కోరారు. ఫలితాల ద్వారా ఫిబ్రవరి 17, 18 తేదీలలో హైదరాబాద్‌లో ఇంటర్వ్యూ జరుగుతుందని తెలి పారు.

అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కల్యాణం



పెందుర్తి, న్యూస్‌లీడర్: ఆధ్యాత్మిక వేత్త పిళ్లా రవికుమార్, కమల దంపతుల ఆధ్వర్యంలో స్థానిక ప్రహ్లాదపురం, గౌతమీ విధిలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం అంగరంగవైభవంగా నిర్వహించారు. అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని వాటి అనుబంధ సంస్థ పర్యవేక్షణలో జరిగిన కల్యాణ మహోత్సవంలో ముందుగా స్వామివారిని కోలాటం, సన్నాయి మేళాలు, గోవిందనామస్మరణలతో గరుడవాహన ఊరేగింపు నిర్వహించారు. అలాగే అభిషేకాలు, పంచామృతాభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఈ సంధ్భంగా పిళ్లా రవికుమార్ మాట్లాడుతూ లోక కల్యాణార్థం ఈ కార్యక్రమాలు నిర్వహించామని ఇది రెండోసారి జరిపించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలనిన్నారు. ఈ కార్యక్రమంలో పిళ్లా స్వామినాయుడు, అమ్మాజి, శారపు రామకృష్ణారెడ్డి, దమయంతి, అధిక సఖ్యలో భక్తులు ఈ కల్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంచిపెట్టారు.

31న సంపూర్ణ 'బ్లూ మూన్' గ్రహణం



వాషింగ్టన్: ఆకాశంలో ఈ నెల 31న అరుదైన దృశ్యం ఆవిష్కృతమవ్వనుంది. ఒకే నెలలో రెండోసారి కనిపించే నిండు చంద్రుడు(బ్లూ మూన్) సంపూర్ణంగా గ్రహణ ప్రభావానికి గురికానున్నాడు. ఇలా బ్లూ మూన్ సంపూర్ణ గ్రహణం ఏర్పడనుండటం గత 150 ఏళ్లలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. చివరిసారిగా 1866 మార్చి 31న ఈ అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. అలస్కా హవాయి, వాయువ్య కెనడా ప్రజలు సంపూర్ణ బ్లూ మూన్ గ్రహణాన్ని ప్రారంభం నుంచి అంతం వరకు పూర్తిగా వీక్షించవచ్చు. మొత్తం 77 నిమిషాలపాటు ఈ ఖగోళ పరిణామం కనువిందు చేస్తుంది.

పిచ్చివాళ్ల మాటలు పట్టించుకోకండి

వాషింగ్టన్ : వైట్‌హౌజ్ మాజీ ఉద్యోగి స్టీవ్ బన్నాన్ ఓ పుస్తకంలో చేసిన వ్యాఖ్యలు అమె రి కాలో పెను కలకలమే రేపుతోంది. అధ్యక్ష భవన సమాచారాన్ని బహిర్గత పరచటంతోపాటు.. అవినీతి, అసమర్థత పాలన అంటూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై అతను తీవ్ర విమర్శలు పుస్తకం లో చేశాడు. ముఖ్యంగా అధ్యక్ష ఎన్నికల సం దర్భంగా ట్రంప్ తనయుడు, ఓ రష్యన్ లాయ ర్‌తో భేటీ అయ్యారని.. అది ముమ్మాటికీ దేశ వ్యతిరేక చర్యేనని బన్నాన్ అందులో పేర్కొన్నాడు. దీంతో ప్రతిపక్షాలు, బిలినియర్లు ట్రంప్ ను నిల దీయగా.. అధ్యక్షుడు ట్రంప్ స్పందించాల్సి వ చ్చింది. "స్టీవ్ బన్నాన్ నన్ను, నా అధ్యక్ష పదవిని ఏం చేయలేదు. అతని ఉద్యోగం మాత్రమే కా దు.. మతిని కూడా పోగొట్టుకున్నాడు. వాడొక పిచ్చోడు. వాడికి మైండ్ దొబ్బింది. పట్టించుకోకండి" అంటూ ట్రంప్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, 'ఫైర్ అండ్ ఫ్యూరీ : ఇన్‌సైడ్ ద ట్రంప్ వైట్ హౌజ్' అనే ఆ పుస్తకాన్ని బన్నాన్ అందించిన సమాచారం మేరకు మైకేల్ వోల్ఫ్ అ నే జర్నలిస్ట్ ప్రచురిస్తున్నాడు. ఇదే పుసక్తంలో ట్రంప్ నోటి నుంచి వచ్చిన కొన్ని సంచలన వ్యాఖ్యలను..

రష్యాతో ట్రంప్ కుటుంబం కొన సాగించిన సత్సంబంధాలు గురించి కూడా ఆ యన ప్రస్తావించాడంట. వచ్చే వారమే ఆ పుస్తకం ముద్రణ కానుంది.కాగా, అభ్యంతరాలు వ్య క్తం అయినప్పటికీ.. ఏరి కోరి శ్వేతసౌధం ముఖ్య వ్యూహకర్తగా బన్నాన్‌ను నియమించుకున్న ట్రంప్.. అధ్యక్ష ఎన్నికల్లో మనీలాండరింగ్ ఆరో పణలు రావటంతో గత ఆగస్టులో అతన్ని పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఈ మేరకు అతను ఎఫ్‌బీఐ నుంచి విచారణ ఎదు ర్కుంటున్నాడు కూడా.





ఐపీఎల్-2018
ఏ జట్టులో ఎవరెవరు?



ముంబయి: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)కు గురువారం తెర లేవనుంది. ఏ జట్టులో ఎవరెవరు ఆటగాళ్లు ఉంటారో.. వేలానికి ఎవరు వెళ్తారన్న దానిపై రేపు ఒక అంచనా రానుంది. ఎందుకంటే గురువారం ముంబయిలో ఐపీఎల్ పాలకవర్గానికి ఫ్రాంఛైజీ యాజమాన్యాలు తమ నివేదికలను అందించనున్నాయి. ఇందులో తమ వద్ద అట్టి పెట్టుకునే ఆటగాడి వివరాలను పేర్కొననున్నాయి. దీంతో యావత్తు క్రికెట్ అభిమానులు దీని కోసం ఎదురుచూస్తున్నారు. ఐపీఎల్‌కు ఉన్న క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకుని వేలాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసే నిర్వాహకులు ఈ అట్టిపెట్టుకునే విధాన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలని నిర్ణయించుకున్నారు. రేపు సాయంత్రం స్టార్ స్పోర్ట్స్‌లో ఇది ప్రసారం కానుంది. ముంబయిలో ఈ కార్యక్రమం జరగనుంది.

తైవాన్ కోర్టు సంచలన తీర్పు

పెంచి పెద్దవాడిని చేసినందుకు తల్లికి రూ.4.8 కోట్లు చెల్లించాలని కుమారులకు ఆదేశం!

తైవాన్ అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పు చెప్పింది. కుమారుడిని పెంచి, పెద్దచేసి, విద్యాబుద్ధులు నేర్పినందుకు గాను తైవాన్ కరెన్సీలో 22.33 మిలియన్లు (రూ.4.8 కోట్లు) చెల్లించాలని ఆదేశించింది. ఈ మేరకు కింది కోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థిం చింది.ఓ మహిళ 1990లో తన భర్తతో విడా కులు తీసుకుంది. అనంతరం తన ఇద్దరు కుమా రులను పెంచి పెద్ద చేసింది. అయితే ఆమె వృద్ధురాలయ్యాక కొడుకులు ఇద్దరూ ఆమెను పట్టించుకోవడం మానేశారు. అయితే కుమారుల వయసు 20 ఏళ్లు ఉన్నప్పుడు తల్లితో వారు ఓ ఒప్పందం కుదుర్చుకున్నారు. తమ ఆదాయంలో 60 శాతాన్ని తల్లికి ఇస్తామని పత్రాలు రాసుకున్నారు.ఒప్పందం కుదుర్చుకుని తర్వాత మర్చిపోయిన కుమారులకు తల్లి పలుమార్లు గుర్తు చేసింది. అయితే తమను ఇబ్బందులకు గురిచేయవద్దంటూ వారి గాళ్‌ఫ్రెండ్స్ లాయర్ల ద్వారా తల్లికి నోటీసులు పంపించారు.



దీంతో 'లో' ఎనిమిదేళ్ల క్రితం కోర్టును ఆశ్రయించింది. కుమారులిద్దరి నుంచి చెరో 5 మిలియన్ తైవాన్ డాలర్లను ఇప్పించాల్సిందిగా కోరింది.కేసును విచారించిన కింది కోర్టు ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లించాల్సిందేనని తీర్పు చెప్పింది. అయితే కుమారులను పెంచడం తల్లి బాధ్యత అని, దానిని ఆర్థిక పరమైన అంశంగా చూడకూడదంటూ వారు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. బుధవారం కేసును విచారించిన న్యాయస్థానం కింది కోర్టు తీర్పును సమర్థించింది.

తల్లికి రూ.4.8 కోట్లు చెల్లిం చాల్సిందిగా ఆదేశించింది. ఇద్దరూ చెల్లించగలిగే స్థితిలోనే ఉన్నారు కాబట్టి ఇచ్చి తీరాల్సిందేనని స్పష్టం చేసింది.

ప్రపంచ కప్‌లో భారత అంపైర్లకు చోటు

దుబాయ్: భారత అంపైర్లు అనిల్ చౌదరి, సీకే నందన్‌కు అరుదైన అవకాశం దక్కింది. జనవరి 13 నుంచి న్యూజిలాండ్‌లో జరగనున్న అండర్-19 ప్రపంచకప్ పోటీలకు అంపైర్లగా విధులు నిర్వహించే సువర్ణ అవకాశం వారికి దక్కింది. తాజాగా ఐసీసీ అండర్-19 ప్రపంచకప్‌కు అంపైర్లు, మ్యాచ్ రిఫరీల వివరాలను ప్రకటించింది. అనిల్ చౌదరి ఇటీవల భారత్-శ్రీలంక మధ్య జరిగిన సిరీస్‌కు మ్యాచ్ రిఫరీగా వ్యవహరించిన సంగతి తెలిసిందే.ఐసీసీ ఎంపిక చేసిన అంపైర్లు ఎవరెవరో చూద్దాం: రాబర్ట్ బైలీ, బ్రాత్‌వైట్, అనిల్ చౌదరి, నిగెల్ దుగుడ్, షాన్ జార్జ్, షాన్ హైగ్, మార్క్ హాత్రోన్, డేవిడ్, మార్టినెస్, సీకే నందన్, ఇయాన్ రమేష్, అసన్ రాజా, షోజబ్ రాజా, టిమ్ రాబిన్‌సన్, లాంగ్‌టన్ రుసెరే, పాల్ విల్సన్.మ్యాచ్ రిఫరీస్: జెఫ్ క్రోవి, దేవ్‌దాస్ గోవింద్ జీ, ల బ్రూయే.టోర్నీలో మొదటి మ్యాచ్ న్యూజిలాండ్-వెస్టిండీస్ మధ్య జరగనుంది. ఈ మ్యాచ్‌కి ఫీల్డ్ అంపైర్లగా షాన్ జార్జ్, అసన్ రాజా వ్యవహరించనున్నారు. ఇప్పటి వరకు భారత్, ఆసీస్ మాత్రమే అండర్-19 ప్రపంచకప్ టోర్నీలో మూడు సార్లు విజేతగా నిలిచాయి. ముంబయి ఆటగాడు పృథ్వీ షా నాయకత్వంలోని భారత జట్టు డిసెంబరు 27న న్యూజిలాండ్ బయల్దేరిన సంగతి తెలిసిందే. ఈ జట్టుకు కోచ్ బాధ్యతలను రాహుల్ ద్రవిడ్ నిర్వహిస్తున్నాడు. టోర్నీలో భాగంగా భారత్ తన తొలి మ్యాచ్‌ను జనవరి 14న ఆసీస్‌తో ఆడనుంది.



క్లింటన్ ఇంటికి దగ్గరలో అగ్ని ప్రమాదం



న్యూయార్క్ : అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ చప్పాక్వా(చాప్ -ఉహ్-క్వా) లోని నివాసానికి సమీపంలో అగ్ని ప్రమాదం సంభవించిందని, ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదని అమెరికా పోలీసు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. క్లింటన్ అధికారిక సభ్యులు మాట్లాడుతూ క్లింటన్ నివాసానికి సమీప గృహంలో ఈ ప్రమాదం సంభవించిందని తెలిపారు. క్లింటన్ ఈ గృహ సముదాయంలోకి 1999లో మారినట్లు తెలిపారు.

న్యూయార్క్‌లో మైనస్ 35 డిగ్రీల ఉష్ణోగ్రత



వాషింగ్టన్: చలి ప్రభావంతో అమెరికాలో పలు ప్రాంతాలు గజ గజలాడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లోనైతే అంటార్కిటికా కంటే చల్లని వాతావరణం నెలకొంది. పులిమీద పుట్రలా మరో పెద్ద తుపాను ముంచుకు వస్తోంది. దేశంలో దాదాపు సగ భాగం పూర్తిగా మంచు దుప్పట్లోనే ఉంది. న్యూయార్క్‌లో ఉష్ణోగ్రత మైనస్ 35 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. అంటార్కిటికాలో ఇది మైనస్ 16 డిగ్రీలే కావడం గమనార్హం. అతి తీవ్ర చలిగాలుల కారణంగా పలుచోట్ల 12 మంది కన్నుమూశారు.పశ్చిమ ఐరోపాలోనూ.... పశ్చిమ ఐరోపానూ చలిగాలులు వణికిస్తున్నాయి. దీనికితోడు గంటకు 160 కి.మీ. వేగంతో వీస్తున్న ప్రచండ గాలుల తీవ్రతకు రైళ్లు సయితం పట్టాలు తప్పుతున్నాయి. విమానాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, జర్మనీ, బ్రిటన్, ఐర్లాండ్ తదితర దేశాల్లో లక్షలాది ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఇంగ్లాండ్‌లో మూడు జాతీయ రహదారుల్ని మూసివేయాల్సి వచ్చింది.

పాక్ నటిస్తోందా?

అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి
ఉగ్ర సంస్థల ఆస్తుల సీజ్ కు కదిలిన ప్రభుత్వం

పాకిస్థాన్:అమెరికా హెచ్చరికల ఫలితమో లేక వివిధ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడో లేక స్వదేశీ ప్రజలకు పాలకులపై విశ్వాసాన్ని పెంచాలన్న ఆలోచనో తెలియదుగానీ, పాకిస్థాన్ ప్రభుత్వం ఉగ్రవాదులు, వారి సంస్థలపై చర్యలు ప్రారంభించినట్లు కనిపిస్తోంది. పాకిస్థాన్ లో వాస్తవ పరిస్థితి ఏంటో తెలియదుగానీ, హఫీజ్ సయీద్ నిర్వహించిన జమాతే ఉద్ దవాతో పాటు లష్కరే తోయిబా వంటి సంస్థల ఆస్తులను సీజ్ చేసే పనులను మొదలు పెట్టినట్లు వార్తలు వస్తున్నాయి. ఉగ్రవాదాన్ని ఆపాల్సిందేనని, అప్పటివరకూ ఒక్క రూపాయి కూడా ఆ దేశానికి ఇచ్చేది లేదని, 48 గంటల్లోగా చర్యలు ప్రారంభించాలని స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు పాక్ పై పెను ప్రభావాన్నే చూపాయని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు ఇప్పుడు అంచనా వేస్తున్నారు. అమెరికా హెచ్చరికలతో తమ ధోరణిని మార్చుకున్నట్లు ప్రపంచానికి తెలియజేయాలన్న ఆలోచనలో పడ్డ పాక్, ఇప్పటికే హఫీజ్ సయీద్ సొంత ఉగ్రవాద సంస్థ జమాతే ఉద్ దవా, ఇకపై ఎటువంటి విరాళాలనూ స్వీకరించరాదని ఆదేశాలు జారీ చేసింది. అంతే కాదు, ఆ సంస్థ ఆస్తులను ప్రస్తుతం సీజ్ చేస్తున్నామని ప్రకటించింది. అయితే ఏఏ ఆస్తులను సీజ్ చేశామన్న విషయాన్ని మాత్రం ఇంకా పాక్ వెల్లడించకపోవడం గమనార్హం.



వేర్వేరు సంవత్సరాల్లో పుట్టిన కవలలు!

ఇద్దరి మధ్య తేడా 18 నిమిషాల
కాలిఫోర్నియాలో అరుదైన ఘటన



అమెరికా:వాళ్లిద్దరూ కవలలే... కేవలం 18 నిమిషాల తేడాతో జన్మించారు. కానీ వారి పుట్టినతేదీల మధ్య ఏడాది తేడా!.. ఇలా జరగడానికి కారణం కొత్త సంవత్సరం.అవును... అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన మరియా ఎస్పరెంజాకు ఇద్దరు కవలలు పుట్టారు. డిసెంబర్ 31, 2017 అర్ధరాత్రి 11:58 గంటలకు బాబు జన్మించగా, జనవరి 1, 2018 ఉదయం 00:16 గంటలకు పాప జన్మించింది.వీరికి జోయాక్విన్ జూనియర్ ఓంటివెరోస్, ఐతానా డె జీసస్ ఓంటివెరోస్ అని పేర్లు పెట్టారు. నిజానికి వీళ్లిద్దరూ జనవరి 27న జన్మించాల్సి ఉందట. అయితే డిసెంబర్ 31నే మరియాకు పురిటి నొప్పులు రావడంతో డెలానో రీజినల్ మెడికల్ సెంటర్‌కి తీసుకువచ్చారట. అక్కడి డాక్టర్లు ఆమెకు డెలివరీ చేశారట. తమ 35 ఏళ్ల కెరీర్‌లో ఇలాంటి అరుదైన ఘటన చూడలేదని అక్కడి డాక్టర్లు అన్నారు.అలాగే వారి ఆసుపత్రి సంప్రదాయంలో భాగంగా కొత్త సంవత్సరంలో జన్మించిన మొదటి శిశువులకు 3000 డాలర్లు బహుమతిగా ఇచ్చినట్లు వారు తెలిపారు.

చైనా టార్గెట్ అదే

అమ్ములపొదిలోకి హైపర్‌సోనిక్ మిసైల్..
విజయవంతంగా పరీక్షించిన డ్రాగన్ కంట్రీ




చైనా :అత్యంత సూటిగా, వేగంగా లక్ష్యాలను తాకగల హైపర్ సోనిక్ క్షిపణి డీఎఫ్-17 చైనా అమ్ములపొదిలో చేరింది. నవంబరు 1న తొలిసారి, వారం తర్వాత మరోసారి దీనిని పరీక్షించింది. భారత్, అమెరికాలే లక్ష్యంగా దీనిని అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. అలాగే జపాన్‌లోని కొన్ని కీలక ప్రాంతాలను కూడా ఇది ఛేదించగలదు.ఈ హైపర్ సోనిక్ గ్లైడెడ్ వెహికల్ (హెచ్‌జీవీ)ని 2020 నాటికి సైన్యంలోకి చేర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. మంగోలియాలోని జియాక్యువాన్ ప్రాంతంలో క్షిపణిని పరీక్షించారు. ఖండాంతర క్షిపణుల కంటే వేగంగా, తక్కువ ఎత్తులో ఇవి ప్రయాణించడం వల్ల నిఘా విమానాలకు ఇవి చిక్కే అవకాశం లేదు. పరీక్ష దశలో ఇది గంటకు 1400 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించింది.ప్రపంచంలోని మూడు అతిపెద్ద అణ్వస్త్ర దేశాలైన అమెరికా, రష్యా, చైనాలు హెచ్‌జీవీ టెక్నాలజీని ఎప్పుడో సొంతం చేసుకున్నాయి. భారత్, జపాన్ దేశాల్లోని లక్ష్యాలను ఇవి ఛేదించే అవకాశం ఉండడంతో ఈ రెండు దేశాలకు వీటితో ముప్పు పొంచి ఉన్నట్లే. ఈ క్షిపణిని ఇంటర్‌సెప్టర్ క్షిపణులు కూడా అడ్డుకోలేవని, కాబట్టి లక్ష్యాన్ని తునాతునకలు చేస్తాయని చైనాకు చెందిన ఓ సైనిక విశ్లేషకుడు పేర్కొన్నారు. భారత్‌లోని అణు కేంద్రాలు, రియాక్టర్లు కూడా దీని పరిధిలోకి వస్తాయని ఆయన తెలిపారు.

డాలర్లతో జెరూసలేంను కొనలేరు



రమల్లా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్వీట్‌పై పాలస్తీనా నేతలు ఘాటుగా స్పందించారు. 'మీరు డాలర్లతో కొనడానికి.. జెరూసలేంను మేము అమ్మకానికి పెట్టలేద'ని పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా బ్లాక్ మెయిలింగ్ చర్యలకు భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. పాలస్తీనా అథారిటీకి ప్రతి ఏడాది ఇచ్చే 300 మిలియన్ డాలర్ల నిధుల్లో కోత పెడతానంటూ ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిదే. ట్రంప్ హెచ్చరికలపై స్పందించిన ఆ దేశం.. ఎట్టి పరిస్థితుల్లోనూ జెరూసలేంను వదులుకోమని తెగేసి చెప్పింది. జెరూసలేంపై అమెరికా నిర్ణయంతోనే ఇరు దేశాల మధ్యనున్న సంబంధాలు దెబ్బతిన్నాయని.. ఇప్పుడు కొత్తగా జరిగే నష్టమేమీ లేదని చెప్పడం గమనార్హం.జెరూసలేం అనేది.. పాలస్తీనా శాశ్వత రాజధాని. మా రాజధాని ప్రాంతాన్ని డాలర్లు లేదా బంగారంతో ఎవరూ కొనలేరని మహమ్మద్ అబ్బాస్ అధికార ప్రతినిధి నబిల్ అబు రెహమాన్ ఘాటుగా సమాధానం చెప్పారు. బ్లాక్ మెయిలింగ్‌కు తాము ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగమని పాలస్తీనా ఉన్నతాధికారిణి హనమ్ అశ్రవి స్పష్టం చేశారు. వివాదాస్పద ప్రాంతంలో అశాంతి, అల్లర్లు జరగడానికి ట్రంప్ చర్యలే కారణమని ఆమె ఆరోపించారు.ఇదిలావుండగా.. పాలస్తీనా అథారిటీకి నిధులు నిలిపేస్తామన్న ట్రంప్ వ్యాఖ్యలను ఇజ్రాయిల్ ప్రభుత్వం స్వాగతించింది. అమెరికా చర్యలను నిరసించేవారు.. ఆ దేశ నిధులను కూడా వద్దనుకోవాలని ఇజ్రాయిల్ మంత్రి మిరి రెగేవ్ అన్నారు.

ఏ హాల్లో ఏ సినిమా





వీ మ్యాక్స్-1		ఒక్క క్షణం
వీ మ్యాక్స్-2		జవాన్
వీ మ్యాక్స్-3		2 కంట్రీస్
లీలామహల్	(2562480)	ప్రాజెక్ట్
శ్రీకన్య	(2720709)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీరామ		2 కంట్రీస్
మెలోడి	(2565994)	హలో
సంగం	(2747150)	హలో
శరత్	(2747151)	-----
జగదాంబ	(2564796)	మిడిల్ క్లాస్ అబ్బాయి
రమాదేవి	(2564796)	FERDINAND
శారద	(2564796)	మిడిల్ క్లాస్ అబ్బాయి
జ్యోతి	(2788788)	2 కంట్రీస్
కిన్నెర	(6525600)	ఒక్క క్షణం

కామేశ్వరి	(6525600)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీకాంతి	(6641030)	ఇది మా ప్రేమకథ
శ్రీ వెంకటేశ్వర	(2565566)	గృహం
వెంకటేశ్వర	(2565566)	హలో
గోకుల్	(2562482)	మిడిల్ క్లాస్ అబ్బాయి
పరమేశ్వరి	(2558186)	ప్రాజెక్ట్
ఊర్వశి	(6060999)	హలో
శ్రీలక్ష్మీనరసింహ	(104ఏరియా)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీలక్ష్మీనరసింహ(మిని)	(104ఏరియా)	ఒక్క క్షణం
సుకన్య (గోపాలపట్నం)	(2520994)	హలో
సౌజన్య (గోపాలపట్నం)	(2520994)	హలో
నరసింహ	(2520974)	ఒక్క క్షణం
శ్రీ నరసింహ	(2520974)	2 కంట్రీస్
శంకర		మిడిల్ క్లాస్ అబ్బాయి
సత్యం		ఒక్క క్షణం
మౌర్య		ఇఈ
దుర్గా (మధురవాడ)	(2529966)	సప్తగిరి ఎల్ఎల్‌బి
తాతా	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి
సప్తగిరి	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి

గాజువాక ఏరియా

కన్య		జవాన్
శ్రీకన్య స్క్రీన్	(2517976)	2 కంట్రీస్
శ్రీకన్య హెవెన్		మిడిల్ క్లాస్ అబ్బాయి
మినీ మోహిని		10
మోహిని(70 ఎంఎం)	(2517575)	సప్తగిరి ఎల్ఎల్‌బి
మోహిని(35ఎంఎం)	(2517575)	ప్రేమిక
లక్ష్మి	(2517034)	ఒక్క క్షణం
లక్ష్మీకాంత్	(2517034)	ఆక్సిజన్
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం)	(2587445)	2 కంట్రీస్
అరుణ (పెదగంట్యాడ)		ఒక్క క్షణం
లిఖిత (శ్రీహరిపురం)		మిడిల్ క్లాస్ అబ్బాయి
విశేష్		ఒక్క క్షణం
బాలాజీ డ్రైవిన్ (షీలానగర్)		మిడిల్ క్లాస్ అబ్బాయి
బాలాజీ స్క్రీన్ 2		మిడిల్ క్లాస్ అబ్బాయి
బాలాజీ స్క్రీన్ 3		హలో

అనకాపల్లి

షిర్డిసాయి	(324333)	సీత
పర్తిసాయి	(324333)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీసత్య	(222335)	నెపోలియన్
రాజా		ఒక్క క్షణం
సత్యనారాయణ		హలో
సత్యనారాయణ స్క్రీన్ 2		మళ్ళీరావా..
వెంకటేశ్వర (రామకృష్ణ)		ప్రాజెక్ట్
రామచంద్ర		2 కంట్రీస్

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం | శుక్రవారం 5-1-2018



రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణబాబు, తదితరులు



క్యాష్ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న విల్లా శ్రీనువాసరావు

కొక్కొరొక్కో ద్వితీయ బ్రాంచ్ ప్రారంభం

హాజరైన ఎమ్మెల్యే గణబాబు, లీడర్ ఎడిటర్ వీవీ రమణమూర్తి, ప్రముఖులు

ఎన్ఏడీ,న్యూస్ లీడర్: ఎన్ఏడీ జంక్షన్ బుచిరాజు పాలెం సమీపం లో నూతనంగా ఏర్పాటు చేసిన కొక్కొరొక్కో హెటల్ నూతన బ్రాంచిని గురువారం పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు పి గణబాబు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. తదనంతరం మరో ముఖ్య అతిధిగా హాజరైన లీడర్ పత్రిక సంపాదకులు వీవీ రమణ మూర్తి వంటసాలను , క్యాష్ కౌంటర్ ను విల్లా శ్రీనివాసరావు ప్రాంరభించారు .అనంతరం యాజమ్యా ప్రతినిధులు మాట్లాడుతూ తమ హెటల్‌లో అధునాతన టెక్నాలజీ తో విశాలమైన గదులతో , ఎలక్ట్రానిక్ సేఫ్ హై స్పీడ్ ఇంటర్నెట్ అందుబాటులో ఉన్నాయన్నారు. కార్లు , ద్విచక్ర వాహనాలకు విశాలమయిన పార్కింగు స్థలం కేటాయించామన్నారు. ఉత్సవ్ పేరుతో పుట్టిన రోజు వేడుకలు బి టూ బి సమావేశాలు నిర్వాహణకు సమావేశ మందిరాలు అనువుగా ఉంటాయన్నారు. . ఈ సందర్భముగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ టూరిజానికి మారుపేరు విశాఖ అని అయన అన్నారు .స్మార్ట్ సిటీ లో విశాఖ లో ఈ తరహా హోటల్ లు ఎన్ఏడీ జంక్షన్ లో ఏర్పాటు చేయడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు వైస్సార్సీపీ మళ్ల విజయప్రసాద్ ' వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ,తిప్పల నాగిరెడ్డి ,కంపా హనోక్, జి. రవిరెడ్డి ,పక్కి దివాకర్ ,ఎల్లపు వెం కటేశ్వరరావు, గొందిసి అప్పారావు ,ఫోటో మేనేజింగ్ డైరెక్టర్స్ సుధీర్, కృష్ణారావు, దెండేటి శ్రీనివాసరావు (పీఎంఎస్), అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు .



రకుల్ అలాంటి బికినీ వేసిందా?

కొత్త ఏడాది వేడుకలు జరుపుకోవడం బోలెడంత ఉత్సాహం ఇస్తుంది. అదే.. ఏదైనా స్పెషల్ ప్లేస్ కి వెళ్లి ఈ సంబరాలు జరుపుకుంటే ఆ జోష్ వేరు. ఇక ఫ్రెండ్స్ తో కలిసి గోవాకు వెళ్లి న్యూ ఇయర్ ప్లాన్ చేసుకుంటే ఎలా ఉంటుంది? మన టాలీవుడ్ సెలబ్రిటీలు అదే పని చేశారు కానీ.. పైకి చెప్పడం లేదంతే. టాలీవుడ్ అందాల భామలు లావణ్య త్రిపాఠి.. రాశి ఖన్నా.. రకుల్ ప్రీత్ సింగ్‌లతో పాటు.. వరుణ్ తేజ్ కూడా గోవా వెళ్లాడట. మరికొంతమంది కూడా ఈ ట్రిప్‌లో ఉన్నారు కానీ.. ఎవరూ ఈ విష యాన్ని అఫీషియల్‌గా చెప్పలేదు. కానీ వరుణ్ తేజ్.. లావణ్య త్రిపాఠి.. రాశి ఖన్నాలు తమ గోవా టూర్ కి సంబంధించిన కొన్ని పిక్స్ షేర్ చేశారు. ఒకటే వ్యూ పాయింట్ నుంచి.. ఒకే యాంగిల్‌లో.. దాదాపుగా ఒకే టైంలో షేర్ చేసిన పిక్చర్స్ చూస్తే.. వీళ్ల ప్లానింగ్ ఎలాంటిదో అర్ధమవుతుంది. అయితే.. ఈ ఫోటోలలో గ్రీన్ టాప్ తో ఉన్న పర్సన్ లావణ్య అనే సంగతి చెప్పేశారు. కానీ అసలు విషయం ఏంటంటే.. ఆ పక్కనే బ్యాక్ అందాలు చూపిస్తున్న బికినీ బ్యూటీ ఎవరనే సంగతి తేలలేదు. కానీ నెటిజన్స్ మాత్రం.. ఈ ఫిగర్ రకుల్ దే అంటూ ఓ క్లారిటీకి వచ్చేశారు. ఆ నడుం ఒంపులు.. జుట్టును ముడి వేసిన హెయిర్ స్టైల్.. రకుల్ ప్రీత్ కే సొంతం అని తేల్చేశారు.

ఆ సినిమాలో కూడా పూజతోనే పూజ

ముకుంద సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయిన యాడ్స్ బ్యూటీ పూజా హేగ్డే మొన్నటి వరకు కొంచెం తక్కువగానే అవకాశాలు దక్కినా ఈ మధ్య కొన్ని భారీ బడ్జెట్ సినిమాలను అందుకుంటోంది. ఇప్పటికే బెల్లం కొండ హీరోతో సాక్ష్యం అనే సినిమాలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. అంతే కాకుండా మహేష్ అండ్ వంశీ పైడిపల్లి సినిమాలో కూడా సలెక్ట్ అయ్యింది. ఆ సినిమా దిల్ రాజు ప్రొడక్షన్ లో తెరకెక్క నుంది. ఇకపోతే ఇప్పుడు మరో మూవీ కూడా ఈమె ఖాతాలో పడినట్లు టాక్.

రెండో రోజుకు మేజర్ పోర్టు క్రీడలు



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: మేజర్ పోర్టు స్పోర్ట్సు కంట్రోల్‌బోర్డు, విశాఖ పోర్టు స్పోర్ట్సు కౌన్సిల్ సంయుక్త ఆద్వర్యంలో పోర్టుస్టేడియంలో జరుగు తన్న క్రీడాపోటీలు గురు వారానికి రెండోరోజుకు చేరుకున్నాయి. మొదటి రోజు జరిగిన టేబుల్‌టెన్నీస్, కేరమ్స్, చెస్ పోటీలలో వివిద పోర్టుల నుంచి వచ్చిన క్రీడాకారులు పోటీలలో తలప డ్డారు. టేబుల్ టెన్నీస్‌లో చెన్నయ్, దీనదయాల్(కండ్ల), కల కత్తా, ముంబై, న్యూమంగుళూరు, విశాఖపట్నం పోర్టులు పోటీలలో పాల్గొన్నాయి. మొదటిలీగ్‌లో విశాఖ ఎన్నోర్,చెన్నయ్ లపైముంబయ్ ఎన్నోర్ చెన్నయ్ లపై, చెన్నయ్ పన్నో రుపై, కండ్ల ఎన్ఎంపీటీ పై,కలకత్తా ఎన్‌పీటీ,కండ్ల లపై గొలుపొం దారు. విశాఖపోర్టుటీం కలకత్తాటీంతో,ముంబై పోర్టు కండ్ల టీంతో గురువారం సెమీఫైనల్స్‌లో తలపడ్డాయి. కేరమ్స్‌లో ఏడు పోర్టుల అభ్యర్ధులు తలపడగా ముంబై పోర్టు జవహర్‌లాల్ పోర్టుటీం తోనూ, చెన్నయ్ పోర్టు విశాఖ పోర్టుటీం తోనూ సెమీఫైనల్స్ తలపడు తున్నాయి. చెస్ చాంపియన్ షిప్ పోటీలలో ఎనిమిది టీంలు తలప డ్డాయి. మొదటిరోజు నాలుగురౌండ్లు ముగిసే సమయానికి విశాఖపోర్టు 12 .1/2 గేవమ్ పాయిం ట్లు,ఎనిమిది మ్యాచ్ పాయింట్లు సాదించి ముందంజలో నిలబడింది. గురువారం గెలుపొందిన టీంలనకు శుక్రవారం ఫైనల్స్ నిర్వహించి మెడల్స్ ప్రధా నోత్సవం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 11ప్రధానపోర్టుల ఆద్వర్యంలో ప్రతిసంవత్సరం వివిదరకాల పోటీలునిర్వహించి గెలుపొంది నవారికి మెడల్స్,షీల్డులు బహూకరిస్తామ న్నారు.దీనిలో బాగంగా 2018లో విశాఖపోర్టు ఆద్వర్యంలో ఈనెల 3వతేదీనుంచి5వతేదీవరకూ మూడు రోజులపాటు కేరమ్స్,చెస్, టేబుల్‌టెన్నీస్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం ముగింపుకార్య క్రమానికి పోర్టుచైర్మన్ కృష్ణబాబు హాజరవుతారన్నారు.

బ్రాండిక్స్‌ను సందర్శించిన పాత్రికేయులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ బ్రాండిక్స్‌ను సీనియర్ పాత్రికేయులు సందర్శించారు. సంస్థ భాగస్వామి దొరైస్వామి ఆహ్వానం మేరకు ఎస్. వెంకట నారాయణ, కె. రామచంద్రమూర్తి, రమేష్ బుధవారం విశాఖ జిల్లా అచ్యుతాపురంలోని సంస్థకు చెందిన వివిధ విభాగాలను సందర్శించి, అవి పనిచేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా




సంస్థకు చెందిన పలు అనుబంధ పరిశ్రమలలో తయారవు తున్న ఉత్ప త్తుల వివరాలను తెలుసు కున్నారు. పర్యటనలో భాగంగా పయనీర్, క్వాంటమ్, సీడ్స్, పరిశ్రమలను, సౌర విద్యుత్ ప్లాంటుతో పాటు వ్యర్థాలను శుద్ధిచేసే ప్లాంటును సందర్శించారు. సంస్థలో పనిచేస్తున్న మహిళలతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. సంస్థ సిఎస్ ఆర్ కింద చేపట్టిన వివిధ సామాజిక సేవా కార్యమ్రాలను పరిశీలించారు. డైరెక్టర్ దొరైస్వామి సేవా కార్యక్రమాల వివరాలను తెలిపారు. వికలాంగుల పాఠశాలలో మరుగుదొడ్లను నిర్మించామని, కంటి వైద్య శిబిరం, బాలికల వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆశ్రమ పాఠశాల కరస్పాండెంట్ పట్నాయక్ సంస్థకు అందుతున్న నిధుల వివరాలను తెలిపారు. దాతల సహకారంతో 85 మంది దివ్యాంగులను, అనాధలను కావలసిన వాటిని సమకూరుస్తున్నామని ఆయన వివరించారు.

త్వరలో అల్లరి అల్లుడుగా చైతూ...




గత ఏడాది మొదట్లో మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన రారండోయ్ వేడుక చూద్దాం అనే సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న అక్కినేని నాగ చైతన్య ఆ తరువాత యుద్ధం శరణం సినిమాతో ఊహించని విధంగా డిజాస్టర్ అందుకున్నాడు. అయితే 2018లో మాత్రం అలాంటి కథలను సెలెక్ట్ చేసుకోవద్దని కంటెంట్ ఉన్న కథలపై ఎక్కువగా దృష్టి పెడుతున్నాడు. అంతే కాకుండా హిట్ ఫార్ములాను చాలా ఈజీగా క్యాచ్ చేస్తున్నాడట. అదే తరహాలో ఆలోచించి మారుతి సినిమాని ఫైనల్ చేశాడు. అయితే ఆ సినిమా అత్తా అల్లుడి మధ్యన సాగుతోందని దర్శకుడు ముందే చెప్పేశాడు. అలాగే శైలజా రెడ్డి అల్లుడు అనే టైటిల్ ని కూడా ఫిక్స్ చేసినట్లు చాలా వార్తలు వచ్చాయి. ఇక అసలు విషయానికి వస్తే.. సినిమా కథ గురించి ఒక రూమర్ మాత్రం గట్టిగా వినిపిస్తోంది. అందుకు ఈ కంటెంట్ కథ కూడా అనుమానాలను రేపుతోంది. ఈ సినిమా కంటెంట్ గతంలో నాగార్జున నటించిన అల్లరి అల్లుడు సినిమా తరహాలో ఉండబోతోందట. 1993లో కోదండ రామిరెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన ఆ సినిమా మంచి కలెక్షన్స్ ని రాబట్టింది. సినిమాలో నాగ్ అల్లుడిగా ఊర మాస్ రచ్చ చేయగా వాణిశ్రీ పొగరు అత్తగా సూపర్ అనేలా నటించారు. సినిమా మొత్తంగా మంచి విజయాన్ని అందుకొని నాగ్ కెరీర్ కు మరో ఊపును ఇచ్చింది. అయితే అదే ఫార్మాట్ లో చైతు కూడా అత్తగా కనిపించే రమ్యకృష్ణ తో పోటీ పడటానికి సిద్ధమవుతున్నాడట. ఈగో ఉన్న వ్యక్తిగా చైతు క్యారెక్టర్ ఈ సినిమాలో ఉంటుందట. మరి నాగ్ హిట్టు కొట్టినట్లు ఆ ఫార్మాట్ తో చైతు హిట్టు కొడతాడో లేదో చూడాలి.



లెస్బియన్ గా నిత్యా మీనన్

సౌత్ లో స్టార్ హీరోయిన్స్ గా ఉన్న వారిలో చాలా మంది ఇండస్ట్రీకి వచ్చి పదేళ్లు దాటింది. వారు దాదాపు కొంతమంది సౌత్ లో ఉన్న స్టార్ హీరోలందరితో నటించేశారు. త్రిష - నయనతార - అనుష్క వంటి స్టార్ హీరోయిన్స్ వెండితెరకు పరిచయం అయ్యి చాలా ఏళ్లు కావస్తోంది. స్టార్ హీరోలతో ఇప్పటికి సినిమాలను చేస్తూ కెరీర్ ను సక్సెస్ ఫుల్ గా కొనసాగిస్తున్నారు. అయితే వీరు వచ్చిన టైమ్ కి కొంచెం దగ్గరగా నిత్యా మీనన్ కూడా వచ్చింది. అమ్మడు 1996లోనే చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి 2006 నుంచి లీడ్ యాక్టర్ గా రానిస్తోంది. అయితే సీనియర్ హీరోయిన్స్ స్థాయిలో ఎక్కువగా స్టార్ హీరోలతో ఈ బ్యూటీ వర్క్ చేయలేదు గాని ఎక్కువగా ఇంపార్టెంట్ రోల్స్ ని మాత్రమే చేసింది. అంతే కాకుండా ఎన్నడు ఆఫర్స్ లేకుండా కనిపించలేదు. ఇప్పటివరకు సినిమాలను చేస్తూనే వస్తోంది. అంతే కాకుండా ఆమె పాత్రలు కూడా చాలా డిఫెరెంట్ గా ఎంచుకుంటూ వస్తోంది. ఇక రీసెంట్ గా మరొక విభిన్నమైన పాత్రను ఎంచుకోవడానికి సిద్ధమైంది. నిత్యాకు స్టోరీకి తగ్గట్టు పాత్ర నచ్చితే చాలు ఏ మాత్రం నో చెప్పదు. అయితే ఎవరు ఊహించని ఒక పాత్రకు అమ్మడు ఒకే చేసిందట. తరువాత సినిమాలో లెస్బియన్ క్యారెక్టర్ లో కనిపించనుందట. ఆ సినిమాలో మరో తెలుగు హీరోయిన్ కూడా అదే క్యారెక్టర్ చేయనుందట. దీంతో ఇద్దరి మధ్య లిప్ లాక్స్ శృంగారానికి సంబందించిన సీన్స్ ఉంటాయని తెలుస్తోంది. అయితే గే - లెస్బియన్ సినిమాలను తెరకెక్కించవద్దని సుప్రీమ్ కోర్టు గతంలో నిషేధం విధించింది. మరి ఆ సినిమాకు సెన్సార్ అందుతుందో లేదో చూడాలి

ఏంది వెంకీ.. ఏంటీ సంగతి?



టాలీవుడ్ కి నాలుగు పిల్లర్లుగా దశాబ్దాల పాటు నిలిచిన నలుగురు హీరోలు.. ఇప్పుడు ఫామ్ లోకి వచ్చేశారు. వరుస సినిమాలే కాదు.. హిట్స్ తో అలరిస్తున్నారు. అయితే.. వీరిలో వెంకటేష్ మాత్రం తన సినిమాల ఎంపికలో ఎప్పటికప్పుడు షాక్ ఇస్తున్నాడు. గురు సినిమా సక్సెస్ అయినా వెంకీ కొత్త సినిమా స్టార్ట్ చేయలేదు. తేజ దర్శకత్వంలో మూవీ చేస్తున్నా.. అది మార్చికి గాని స్టార్ట్ కాదట. మరోవైపు వరుసగా మల్టీస్టారర్స్ కు సైన్ చేసేస్తున్నాడట వెంకీ. ఇప్పుడు వెంకీ చేతిలో మూడు మల్టీస్టారర్ ప్రాజెక్టులు ఉన్నాయని అంటున్నారు. వెంకటేష్- వరుణ్ తేజ్ లతో అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఎఫ్2 చిత్రం తెరకెక్కనుంది. మరోవైపు.. నాగ చైతన్యతో కలిసి ఓ మల్టీ స్టారర్ కు సై అన్నాడట వెంకటేష్. ఇప్పుడు వెంకీ- నాని కాంబినేషన్ లో మరో మల్టీ స్టారర్ ఒకే అయిందని.. పెద్ద దర్శకుడే ఈ ప్రాజెక్టు హ్యాండిల్ చేయనున్నాడని.. త్వరలోనే ఈ చిత్రంపై అఫీషియల్ అనౌన్స్ మెంట్ రానుందని తెలుస్తోంది. అసలు టాలీవుడ్ లో మల్టీస్టారర్ ట్రెండ్ కి అద్యుడు వెంకటేష్. సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టులో మహేష్ కు అన్నయ్యగాను.. గోపాల గోపాల చిత్రంలో పవన్ కళ్యాణ్ తో కలిసి.. మసాలా మూవీలో రామ్ తోను కలిసి మల్టీస్టారర్స్ చేశాడు వెంకటేష్. అంటే ఇప్పటికే మూడు మల్టీస్టారర్ మూవీస్ చేసిన వెంకీ.. ఇప్పుడు మరో మూడు ఈ తరహా చిత్రాలనే లైన్ లో పెట్టాడన్న మాట.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
శుక్రవారం 5-1-2018

పోలీసుల వలయంలో జన్మభూమి సభలు అమానుషం : సీపీఐ ధ్వజం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: గట్టి పోలీసు బందోబస్తు మధ్య జన్మభూమి సభలు నిర్వహించడం అమానుష మని సీపీఐ గ్రేటర్ విశాఖ కార్యవర్గ సభ్యుడు వైఎస్ భద్రం విమర్శించారు. గురువారం గోవిందరావు భవన్‌లో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న జన్మభూమి సభలలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వడంలేదని, ఎవరైనా ప్రశ్నిస్తే పోలీసులచే బలవంతంగా కూర్చోబెట్టడం, లేకుంటే బయటకు గెంటేయడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో తాకాశి వెంకటేశ్వరరావు, కోన లక్ష్మణ, కోరిబిల్లి శంకర్రావు, శ్రీరాందాసు అబ్బులు, ఇంజరపు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ఘనత చంద్రబాబుదే

❖ జన్మభూమిలో అందించిన దరఖాస్తుకు చంద్రబాబు పర్యవేక్షణ ❖ ఎమ్మెల్యే పీలా


జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: పేదరికంలో ఉన్నవారందరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. గురువారం భీమునిగుమ్మంలో నిర్వహించిన 8, 11, 12, 13, 9 వార్డులలో జరిగిన జన్మభూమి సభలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమిలో వచ్చే ప్రతీ దరఖాస్తుకు పరిష్కారమార్గం ఉంటుందని, జన్మభూమి సభలు పేద ప్రజలకు గొప్ప వేదిక అని ఆయన అన్నారు. పేదలకు అండగా సేవలందిస్తున్న వంద పడకల ఎన్టీఆర్ వైద్యాలయాన్ని 250 పడకల వైద్యాలయంగా అభివృద్ధి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. పేదలకు ఉచితంగా రెండు లక్షల యాభైవేల రూపాయల ఖర్చుతో కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. ఎనిమిది కోట్ల సీఎం సహాయ నిధి నుంచి ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. సీఎం సహాయ నిధి నుంచి నియోజకవర్గంలో 26 మంది మూగ, చెవిటివారికి ఆపరేషన్ల నిమిత్తం ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల చొప్పున ఖర్చు చేయడం జరిగిందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవడానికి రూ.350లు విలువ గల సంక్రాంతి కానుకలు ఇవ్వడం జరిగిందన్నారు. గత ఎంపీల వలే కాకుండా ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అనకాపల్లి రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వేస్టేషన్‌గా తీర్చిదిద్దారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విశాఖ జీవీఎంసీకి 195 కోట్ల రూపాయలు కేటాయించారని, ఇందులో అనకాపల్లి జీవీఎంసీ జోన్‌కు 25కోట్లు కేటాయించారని, ఈ నిధులతో ప్రతీ ఇంటికి ఉచితంగా తాగునీరు సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బయో మెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టి 11లక్షల 50వేల రేషన్ కార్డులను రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది 750కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను డ్వాక్రా మహిళలకు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పీలా అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ షేక్ సుభాని, ఈఈ ఉదయ్‌కుమార్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, అర్బన్ జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, బొలిశెట్టి శ్రీనివాసరావు, కొణతాల వెంకటరావు, బీఎస్ఎంకే జోగినాయుడు, కొణతాల రత్నకుమారి, తాకాశి ఉమామహేశ్వరరావు (బాబు) బోడి వెంకటరావు, సబ్బవరపు గణేష్, భీశెట్టి హేమ, కాయల ప్రసన్న, పొలిమేర ఆనంద్, టీపీఆర్వో రజని, తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్ఎన్ అగ్రహారంలో...

మండలంలోని సీహెచ్ఎన్ అగ్రహారం గ్రామంలో జరిగిన జన్మభూమి - మాఊరు సభలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సభలో అందించిన ప్రతీ అర్జీని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యవేక్షణ చేస్తారన్నారు. పేదరిక నిర్మూలనే ఆయన ధ్యేయమన్నారు. 2014 వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు, 1400 రేషన్ కార్డులు అందజేశామన్నారు. చంద్రన్న భీమాలో ప్రతీ ఒక్కరు చేరాలని, చంద్రన్న భీమా పేదలకు ఒక వరమని ఆయన అన్నారు. హాస్టల్‌లో మరమ్మతులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, విద్యతో ప్రగతి సాధన ఉంటుందని, ప్రతీ ఒక్కరూ విద్యను అభ్యసించాల్సిన ఎమ్మెల్యే పీలా అన్నారు.


సంక్రాంతి కానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే పీలా

గొందుపాలెం, కోడూరులో...

మండలంలోని గొందుపాలెం గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో ఎంపీటీసీ శెట్టి వెంకటరమణ విరుచుకు పడ్డారు. సర్పంచులకు, ఎంపీటీసీలకు సమాచారం లేకుండా జన్మభూమి సభలను నిర్వహించడం ఎంత వరకు సమంజసమని అధికారులను నిలదీశారు. గత ఎన్నికల ముందు నిరుద్యోగ భృతి ఇస్తామని మాట ఇచ్చి చంద్రబాబునాయుడు కనీసం ఈ జన్మభూమిలో నిరుద్యోగ భృతి విధి విధానాల గురించి మాట్లాడక పోవడం అన్యాయమని నిరుద్యోగులు సభలో నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యకళ, తహశీల్దార్ సత్యనారాయణ, సర్పంచ్ భవానీ, వైస్ ఎంపీపీ అప్పలరాజు, ఎంపీడీవో వెంకటరమణ, ప్రాజెక్టు డైరెక్టర్ రామకృష్ణ, ఏడీఏ శ్రీదేవి, ఏవో మహేశ్వరరావు, అర్జా ప్రేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కట్టడాల క్రమబద్ధీకరణకు మూడు నెలల గడువు


స్టేషన్‌రోడ్డులో కొలతలు కొలుస్తున్న ఏసీపీ అమ్మాజీరావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా స్టేషన్‌రోడ్డులో గురువారం ఉదయం ఏసీపీ అమ్మాజీరావు తమ సిబ్బందితో కలిసి కొలతలను వేశారు. 50అడుగులకే స్టేషన్‌రోడ్డు విస్తరణ పనులను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రైవేట్ కన్సల్‌టెన్సీ టోటల్ స్టేషన్ సర్వే ద్వారా స్టేషన్‌రోడ్డు విస్తరణకు సంబంధించిన మ్యాప్‌ను తమకు అందజేయడం జరిగిందని, ఈ మ్యాప్‌ను అనుసరించి గ్రౌండ్‌పై ఫిజికల్ వెరిఫికేషన్ చేయడం జరుగుతుందని అమ్మాజీరావు తెలిపారు.

బీపీఎస్‌కు మరో మూడు నెలలు గడువు...

కట్టడాల క్రమబద్ధీకరణకు బీపీఎస్‌లో మరో మూడు నెలలు రాష్ట్ర ప్రభుత్వం గడువు ఇవ్వడం జరిగిందని ఏసీపీ అమ్మాజీరావు అన్నారు. వాస్తవంగా 2017 డిసెంబర్ 31తో గడువు పూర్తయినప్పటికీ మరో మూడు నెలలు పొడిగించడం జరిగిందని, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని అమ్మాజీరావు కోరారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ తిరుపతిరావు, అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా మంజూరైన పింఛన్లపై విజిలెన్స్ విచారణ జరిపించాలి: సీపీఐ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఆధార్‌కార్డులో వయసులు మార్చి తప్పు వయో నిర్ధారణ, డాక్టర్ సర్టిఫికెట్లను అనర్హులను వృద్ధాప్య పింఛన్లకు ఎంపిక చేశారని వీటిపై విజిలెన్స్ విచారణ జరిపి తక్షణమే వారిని తొలగించాలని సీపీఐ పార్టీ డిమాండ్ చేసింది. అధికార పార్టీకి చెందిన కిందస్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు సిఫార్సులతో అవగాహన కుదుర్చుకొని ఆధార్‌కార్డులలో వయస్సులు మార్చుకొని అనర్హులకు పింఛన్లకు ఎంపిక చేయడం అన్యాయమన్నారు. ఈవిధంగా ఒక్కొక్కరి నుంచి మూడు వేల నుంచి నాలుగువేల రూపాయల వరకు అధికారపార్టీ నాయకులు వసూలు చేశారన్నారు. భారీ కుంభకోణంకు తెరతీసిన మీసేవా కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు వైఎస్ భద్రం, తాకాశి వెంకటేశ్వరరావు, కోన లక్ష్మణ్, కోరిబిల్లి శంకర్, శ్రీరాందాసు అబ్బులు పాల్గొన్నారు.

అద్దె భవనాల్లోనే అంగన్వాడీ కేంద్రాలు

కనీస సదుపాయాలులేక తప్పని పాట్లు


అద్దె భవనంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రం


ఎటువంటి సదుపాయాలులేని అంగన్వాడీ కేంద్రం

తుమ్మపాల(అనకాపల్లి), న్యూస్‌లీడర్: మాతా శిశు సమగ్రాభివృద్ధి పథకాన్నే అంగన్వాడీ పథకం అంటారు. దళితులు, గిరిజనులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు నగరాల్లో మురికి వాడల్లో ప్రజల సంక్షేమానికి 1975లో కేంద్ర ప్రభుత్వం ఏకీకృత శిశు అభివృద్ధి సేవా పథకాన్ని ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగానే గర్భిణీలు, బాలింతలు, ఆరేళ్లలోపు చిన్నారులకు పౌష్టికాహారం, రోగ నిరోధకశక్తి పెంపు, ఆరోగ్య తనిఖీలు, పోషక విలువలతో కూడిన ఆహారం, ఉచిత విద్యను పిల్లలకు అందించడం ఈ ఐసీడీఎస్ సంస్థ ముఖ్య ఉద్దేశం. కాని కొన్ని ప్రాంతాలలో వీటి వ్యవహారాలు భిన్నంగా ఉంటున్నాయి. మండలంలోని తుమ్మపాల పంచాయతీ పరిధిలో గల ఆరు అంగన్వాడీ కేంద్రాలలో ఒకటి స్వంత భవనంలో, మిగిలిన ఐదింటిని అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం సరైన వసతులు కల్పించడంలేదని చెప్పాలి. కేంద్రాలలో కార్యకర్తలు, ఆయాలు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నా ప్రభుత్వం వీరి కష్టానికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదనేది వీరి అభిప్రాయం. చిన్నారులకు గాని గర్భిణీలకు గాని, ఈ కేంద్రాలలో ఉన్నప్పుడు ఏమైనా కాలకృత్యాలు తీర్చుకోవడానికి సరైన సదుపాయాలులేవని తల్లిదండ్రుల వాదన. ఇక్కడ ఉన్న ఏ కేంద్రాలలో కూడా కరెంటు గాని, మంచినీటి బోరుగాని ఉన్న దాఖలాలు లేవు. ఈ కేంద్రాలలో అందించే సరుకులు, సామగ్రి, తదితర వస్తువులు మీద దృష్టిపెట్టే ప్రభుత్వం, చిన్నారుల అవసరాలకు ఉపయోగపడే బాత్‌రూమ్‌లు, తాగునీటి సౌకర్యాల మీద దృష్టి ఎందుకు పెట్టడంలేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయలోపం వలన ఇలా జరుగుతుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు. నేటి చిన్నారులే రేపటి పౌరులని, ఈ చిన్నారుల తాలుకా సంరక్షణ అంగన్వాడీ కేంద్రాలలో సక్రమంగా ఉండేలా చూసి దేశ సమగ్రతను కాపాడాలని వీరు అధికారులను కోరుతున్నారు.

అద్దె భవనాలలో ఉంటున్నాం



మా అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడం వలన అద్దె భవనాలలోనే కేంద్రాలు నిర్వహించాల్సి వస్తుంది. నిర్వహణ లోపం వలన గాని, అద్దె విషయాలలో గాని ఏమైనా సమస్యలు ఎదురైతే కేంద్రాలను అక్కడికి ఇక్కడికి మార్చాల్సి వస్తుంది. దీనివల్ల కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు ఇబ్బంది పడవలసి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలి.

ఒమ్మి సోములమ్మ,
అంగన్వాడీ కార్యకర్త.

చిన్నారులకు సదుపాయాలు సమకూర్చడంలేదు



కేంద్రాలకు వచ్చే బాలింతలు, చిన్నారులకు సరైన మౌలిక సదుపాయాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. కేంద్రాలలో వెచ్చించే సమయాలలో కాలకృత్యాల కోసం వీరు నానా అవస్థలు పడుతున్నారు. చిన్నారులు బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తున్నప్పుడు ఇరుగుపొరుగువారితో మాటలు కాస్తున్నాం. దీని వలన కేంద్రాలలో చేయాల్సిన పనులపై దృష్టిపెట్టలేకపోతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిన్నారులకు వసతులు కల్పించాలి.

కొత్తపల్లి సృజన,
అంగన్వాడీ కార్యకర్త.

చెరకు రైతు ఆవేదన పాలకులకు పట్టదా!

గిట్టుబాటుధర లేక రైతుల ఇక్కట్లు
కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు లేక ఇబ్బందులు


లారీపై లోడుచేస్తున్న చెరకు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి 1932లో స్థాపించిన ఏటికొప్పాక సుగర్ ఫ్యాక్టరీ చెరకు రైతును సంతృప్తిపరచడంలో వెనుక వరుసలో ఉందనే చెప్పాలి. జిల్లా నాలుగు కోపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలలో అధిక రికవరీ సాధిస్తూ ముందంజలో ఉండే ఏటికొప్పాక సుగర్స్ రికవరీ సాధిస్తూ ముందంజలో ఉంటే ఏటికొప్పాక సుగర్స్ రికవరీలోను, కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పనలోను వెనుకబడిందని చెరకు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరకుకు గిట్టుబాటుధరలేక ఇప్పటికే రైతులు చాలా వరకు చెరకు వీడి వరి పంటపై మక్కువ చూపుతున్నారు. ఫ్యాక్టరీలో షేర్లు ఉన్న రైతులు కొంత చెరకు నాట్లు వేసినా దానిని కొనుగోలు కేంద్రానికి చేరవేయాలంటే కాడి ఎద్దులు ఒక బండి ఉండాలి. గతంలో ప్రతీ రైతు వద్ద ఈ సదుపాయం ఉండేది. గత పది సంవత్సరాల నుంచి పశువుల ధరలు పెరగడంతో వాటిని కొని పోషించే శక్తిలేక అద్దె బళ్లపై ఆధారపడి టన్నుకు 400 అద్దె చెల్లించి కొనుగోలు కేంద్రానికి చెరకును చేరవేస్తున్నారు. ఈ కొనుగోలు కేంద్రాల వద్ద ఎడ్ల బళ్లతో వచ్చిన చెరకును లారీని లోడ్ చేయాలంటే 15అడుగుల ఎత్తుకు చెరకు కట్టలను విసరాల్సి వస్తుంది. దీంతో రైతు తీవ్ర అనారోగ్యానికి గురికావలసి వస్తుంది. లారీ లోడ్ సులభతరంగా చేయాలంటే ట్రంచ్ ఏర్పాటు చేయాలి కాని ఆ ట్రంచ్‌లు కొన్ని కాటాలకే ఇచ్చారు. ఫ్యాక్టరీ అధికంగా చెరకు సరఫరా చేసే కట్టుపాలెం కాటాకు ఈ సౌకర్యంలేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ లారీలు లోడ్‌వేయడానికి కళాసీలు కొరత, లారీలు సకాలంలో రాక రాత్రి సమయాల్లో రైతులు చలిలోనే ఇబ్బందులు పడుతూ ఏ సమయానికి లారీ వస్తుందా తన బండి తూయించుకుపోదామని రైతులు ఆత్రుతకు తగ్గట్టు అక్కడ ఫ్యాక్టరీ యాజమాన్యం పనితీరు సరిగాలేక సకాలంలో రైతుకు సేవలు చేయడంలో విఫలమవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


కాట వద్ద ఉన్న చెరకు

లారీ లోడ్ చేయడానికి ట్రంచ్‌లేక ఇబ్బంది



నాటు బళ్లు వచ్చినా చెరకును లారీకి లోడ్ చేయాలంటే చాలా కష్టంతో కూడుకున్న పని. లారీ లోడ్ ఎత్తు పెరిగిన కొలదీ 15అడుగుల ఎత్తు చెరకు కట్టలు పైకి విసరాలంటే ప్రేగులు తెగిపోతున్నంత పని అయిపోతుంది. ఫ్యాక్టరీ పాలకులు, అధికారులు రైతుల ఇబ్బందుల దృష్ట్యా లారీ లోడ్ చేయడానికి ట్రంచ్ నిర్మాణం చేస్తే బాగుంటుంది.

శానాపతి జోగినాయుడు,
రైతు, గోకివాడ.

రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలి



రాష్ట్ర ప్రభుత్వం కంపెనీలు, నూతన టెక్నాలజీ మీద దృష్టిపెడుతుంది తప్ప రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో దృష్టిసారించలేదు. వాణిజ్యపంట అయిన చెరకుకు గిట్టుబాటు ధరలేక పెట్టిన పెట్టుబడులు రైతుల చేతికి రాక చెరకు పంటను వదలి వస్తుంది. ఇలాగే కొనసాగితే సుగర్ ఫ్యాక్టరీలు మూతపడి రైతు రోడ్డున పడాల్సి వస్తుందని, దీనిపై ప్రభుత్వం దృష్టిసారించి రైతులకు గిట్టుబాటు, కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలి.

బొడ్డేడ సత్యన్నారాయణ,
రైతు, నారాయణపురం.

ఘనంగా కొణతాల జన్మదిన వేడుకలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలను గురువారం ఉదయం కొణతాల అభిమానులు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల లక్ష్మీనారాయణరావు (పెదబాబు) మాట్లాడుతూ ప్రతీ ఏటా కొణతాల జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలను ఆయన అభిమానులు నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. ముందుగా ఆయన చేతులమీదుగా పేదలకు దుప్పట్లు, బియ్యం పంపిణీ చేశారు. కొణతాల అభిమానులు రింగురోడ్డులో గల కొణతాల క్యాంపు కార్యాలయం వద్ద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయంలో ఉత్తరాంధ్ర సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు కాండ్రేగుల చందు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నకర్రి బాసు, యశ్వంత్, నానీ, ప్రవీణ్, నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలసాల కిషోర్, మాజీ కౌన్సిలర్లు, పీలా నాగశ్రీను (గొల్లబాబు), పెతకంశెట్టి జగన్మోహన్, మడగల శ్రీనివాసరావు, సిరసపల్లి ఆదిబాబు, కటకం లక్ష్మణరావు, సకలా గోవిందరావు, పొలమరశెట్టి గిరినాయుడు, పెట్ల వెంకటరావు, చదరం నాగేశ్వరరావు (ఎంపీటీసీ), బుద్ద శ్రీనివాసరావు, పలకా రవి, మంత్రి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


పేదలకు దుప్పట్లు, బియ్యం పంపిణీ చేస్తున్న వర్తక సంఘం అధ్యక్షులు పెదబాబు


ఎన్టీఆర్ వైద్యాలయంలో రోగులకు రొట్టెలు పంపిణీ చేస్తున్న కొణతాల అభిమానులు

విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: విద్యుత్‌శాఖలోని కాంట్రాక్టు కార్మికులు రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల అనకాపల్లి డివిజన్ చైర్మన్ ఎల్.నూకరాజు (జమీల్)డిమాండ్ చేశారు. డివిజన్ పరిధిలోగల కాంట్రాక్టులు కార్మికులు ర్యాలీ నిర్వహించి ఏడీఈ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీఐటీయూసీ యూనియన్ రాష్ట్ర కమిటీ మెంబర్ పి.శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ దార అప్పారావులు మాట్లాడుతూ జెన్‌కో, ట్రాన్స్‌కో డిస్ట్రిబ్యూషన్ కంపెనీల్లో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులందరినీ విద్యుత్ సంస్థలో విలీనం చేసుకొని డిపార్టుమెంట్ నేరుగా జీతాలివ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. అనుభవం, వయస్సును పరిగణలోకి తీసుకొని దశలవారీగా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, విధి నిర్వహణలో కార్మికులు మరణిస్తే 20లక్షలు ఎగ్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. బిల్లు కలెక్టర్లు, మీటర్ రీడర్లకు పీస్ రేటు విధానం రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. విద్యుత్ రంగంలో సర్వీస్ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని ప్రవేశపెటే నిర్ణయాన్ని నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీటర్ యూనియన్ నాయకులు బార శ్రీను, ఫరూఖ్, సిఫ్టు ఆపరేటర్ల యూనియన్ నాయకులు రాజశేఖర్, నాగరాజు పెద్ద సంఖ్యలో కాంట్రాక్టు కార్మికులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు.

డైట్‌లో 5నుంచి వసంతోత్సవాలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: పట్టణంలోని డైట్ ఇంజనీరింగు కళాశాలలో ఈ నెల ఐదు, ఆరు, తేదీల్లో 11వ వసంత ఉత్సవాన్ని డైట్ ఉత్సవం అనే పేరుతో నిర్వహించడం జరుగుతుందని దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగు కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ తెలిపారు. ఈ ఉత్సవాన్ని డైట్ ఉత్సవ్ అని దామోదర సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ ఉపకులపతి ప్రొఫెసర్ వి.కేశవరావు ప్రారంభిస్తారని తెలిపారు. ఐదవ తేదీన జరిగే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ వల్లి కుమారి విశిష్ట అతిథిగా పాల్గొంటారన్నారు. ఆరవ తేదీన జరిగే ముగింపు వేడుకలకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా, అనకాపల్లి శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ విశిష్ట అతిథిగా పాల్గొంటారని తెలిపారు. డైట్ ఉత్సవ్‌లో భాగంగా విద్యార్థులకు పలు సాహిత్య, సాంస్కృతిక, క్రీడా పోటీలు నిర్వహించామని, వాటిలో గెలుపొందిన వారికి పలు ఖరీదైన ఎలక్ట్రానిక్ గ్రాడ్జెట్స్‌ను బహుకరిస్తామన్నారు. రెండు రోజులపాటు జరిగే కార్యక్రమాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,కళాశాల పూర్వపు విద్యార్థులు,ఉపాధ్యాయులు, అతిథులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లుపూర్తి చేయడం జరిగిందని అధిక సంఖ్యలో పాల్గొని విద్యార్థులచే జరుపబడు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించాల్సిందిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అమరేంద్ర, వివిధ విభాగాల అధిపతులు కోరారు.



డైట్ ఇంజనీరింగు కళాశాల

ఘనంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం


అధ్యాపకులను సత్కరిస్తున్న విద్యార్థులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక దాడి వీరునాయుడు కళాశాలలో బుధవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేష్ మాట్లాడుతూ ఏ దేశంలో మహిళలు ఎక్కువగా ఉన్నత రంగంలో ఉంటారో ఆ దేశం అభివృద్ధిబాటలో నడుస్తుందన్నారు. ఈ రోజుల్లో మహిళలు దేశాన్ని శాసించే స్థాయిలో ఉండడం గర్వించదగ్గ విషయమని, సావిత్రిబాయి పూలే గొప్పతనాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మహిళా అధ్యాపకులను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.దయామాధురి, జె.ఉష, పి.జ్యోత్స్న, కె.శ్యామల, బి.సంధ్యారాణీ, ఎస్.దుర్గా భవానీ, కె.ప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కృతి, సాంప్రదాయాలను మరువరాదు

చైర్‌పర్సన్ రమాకుమారి


హారతినిస్తున్న చైర్‌పర్సన్ రమాకుమారి

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: మన భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలలో పండగలు గొప్పవరవడిని సంతరించుకున్నాయి. వీటిలో అతి పెద్ద పండగ సంక్రాంతి పండగ అని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. గురువారం తెల్లవారు జామున పాతవీధి పెదరామస్వామి గుడి వద్ద నుంచి మేలుకొలుపుల బృందం తులసీనగర్‌లో గల తన నివాసానికి నగర సంకీర్తనలతో రావడంతో భగవంతునికి ఫలాలు సమర్పించి హారతినిచ్చి వారితో పాటు కలసి నగర సంకీర్తనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమాకుమరి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలలో సంక్రాంతి పండగ నెలరోజులు జరుపుకొనే పెద్ద పండగ అని అన్నారు. నెలగంట మొదలుకొని గ్రామాలలో మేలుకొలుపులు, హరిదాసుల సంకీర్తనలు, దూదూభసవన్నలు, రంగవల్లికలు, గొబ్బెమ్మలు అతిథులను ఆహ్వానిస్తాయని తెలిపారు. సంక్రాంతి అందరూ మెచ్చే ఆనందాన్ని పెంచే పెద్ద పండగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ అనకాపల్లి డివిజన్ ప్రచారక్ ఎ.గంగాధర్, భక్తులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖ రూరల్

విశాఖపట్నం
శుక్రవారం 5-1-2018

సంత స్థలంలో షెడ్లు ఏర్పాటు

మునగపాక, న్యూస్‌లీడర్: మేజర్ పంచాయతీ మునగపాక సంత స్థలంలో షెడ్లు నిర్మాణాలు చేపడుతున్నట్లు సర్పంచ్ టెక్కలి రమణబాబు చెప్పారు. పంచాయతీ నిధులతో ఇక్కడ నిర్మించే షెడ్ల నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. మార్కెట్‌లో వ్యాపారాలు చేసేవారి సౌకర్యార్థం ఈ షెడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు రమణబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధికార ప్రతినిధి, ఆదారి కాశీబాబు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గ్రామసభను అడ్డుకున్న కేవీకే నిర్వాసితులు

పరిహారం ఇవ్వాలని డిమాండ్


జన్మభూమి సభలో ఆందోళన చేస్తున్న నిర్వాసితులు

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:
మండలంలోని కొండిపూడి గ్రామంలో గురువారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభను స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం భూనిర్వాశితులు అడ్డుకున్నారు. సమావేశాన్ని సర్పంచ్ అద్రావు సత్యనారాయణ అధ్యక్షతన ఎంపీడీఓ కొండలరావు నిర్వహిస్తుండగా సభ మధ్యలో భూ నిర్వాశితులు వచ్చి అడ్డుకున్నారు.తమ వద్ద నుండి రెండేళ్ల క్రితం కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకి భూములు తీసుకుని ఇప్పటి వరకు పరిహారం ఇవ్వలేదని, భూమిలోకి కూడా తమను వెళ్లనివ్వలేదని తామెలా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు దీనిపై అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చాకనే సభను నిర్వహించాలని అడ్డుకున్నారు. సభను అడ్డుకోవడం బాధ్యం కాదని ఏమైనా సమస్యలు ఉంటే తమకు రాతపూర్వకంగా ఇవ్వాలని ఎంపీడీఓ ఆందోళన కారులకు సర్దిచెప్పినా వారు వినలేదు. చాలా సేపు సభ మధ్యలోనే ఆందోళనతో నినాదాలు చేశారు.కృషి విజ్ఞాన కేంద్రం భూనిర్వాశితులకు




ఎంపీడీఓతో వాగ్వాదానికి దిగుతున్న నిర్వాసితులు

తక్షణమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారులంతా సర్ది చెప్పడంతో తమ ఆందోళనను విరమించారు. నిర్వాశితులకు తక్షణమే పరిహారం విడుదల చేయాలని అధికారులకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మొక్కుబడిగా గ్రామసభను నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జి.భీమవరానికి జన్మభూమిలో 15వ స్థానం


జి.భీమవరం గ్రామస్థులను అభినందిస్తున్న దృశ్యం

కశింకోట, న్యూస్‌లీడర్:
జన్మభూమి నిర్వహణలో విశాఖజిల్లా కశింకోట మండలంలోని జి.భీమవరం గ్రామానికి 15వ స్థానం దక్కింది. ఈ మేరకు వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబునాయుడు వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు ఆటల పోటీలు, మహిళలకు ముగ్గులు పోటీలు, వ్యాసరచన పోటీలు, మా ఊరి పంట, ప్రతిజ్ఞలు, అభ్యుదయ రైతులకు సత్కారం వంటి కార్యక్రమాలను నిర్వహించినందుకు గాను జి.భీమవరం గ్రామానికి 15వ స్థానం వచ్చిందని తహసీల్దార్ జ్ఞానవేణి చెప్పారు. ఈ నేపథ్యంలో అధికారులను అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అభినందించారు. రాష్ట్రంలో అనకాపల్లి నియోజకవర్గాన్ని జి.భీమవరం గ్రామం 15వ స్థానంలో నిలబడడంపట్ల సర్పంచ్ డి.అదియ్యమ్మ, వైస్ సర్పంచ్ అద్దంకి సతీష్, ఎంపీటీసీ సత్తిబాబు మరియు జన్మభూమి కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే జి.భీమవరం గ్రామస్థులను గురువారం ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎంపీ సోదరుడు ముత్తంశెట్టి మహేష్, తాడి రామకృష్ణ, పలకా సత్యనారాయణ గొన్నాబత్తుల వెంకటరమణ తదితరులు అభినందించారు.

కరెంట్ బిల్లుపై మహిళ ఆందోళన

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల మండలంలో కేజే పురం గ్రామానికి చెందిన పి.అప్పలనర్స అనే మహిళకు 4వేల760 రూపాయలు విద్యుత్ బిల్లు రావడంతో ఆమె ఆందోళనకు గురైంది. గురువారం ఉదయం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తాను ఒంటరిగా జీవిస్తున్నానని ఒక బల్బు, ఒక ఫ్యాన్ మాత్రమే వినియోగించుకుంటామన్నారు. ఇప్పటి వరకు ప్రతీనెల 60 నుంచి 70 రూపాయలు మాత్రమే విద్యుత్ బిల్లు వచ్చేదని, అయితే ఈ నెల ఒకేనెల ఇంత మొత్తంలో బిల్లు రావడమేంటని ప్రశ్నించారు. సంబంధిత అధికారులను సంప్రదించిన ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పేదరాలైన తనకు న్యాయం జరిగేలా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

నక్కపల్లి, న్యూస్‌లీడర్: ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని జన్మభూమి అధికారి పి.ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం కాగిత గ్రామంలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ప్రభుత్వం పేదలందరికీ అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ దేవవరపు దివానం మాట్లాడుతూ పార్టీ పరంగా పథకాలు మంజూరు చేస్తున్నారని దీనిపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎంపీడీవో మాట్లాడుతూ మార్చి నాటికి అర్హతగల ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రాబోవు సంవత్సరంలో ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుందని ఎంపీడీవో మహేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ వార్డు సభ్యుడు అనపర్తి పాందు మాట్లాడుతూ 2014 నుంచి ప్రభుత్వం ఎస్సీ ఏ అభివృద్ధి చేసిందో చెప్పాలని అధికారులను నిలదీశారు. గ్రామ కార్యదర్శి గ్రామంలో ప్రజలకు అందుబాటులో లేదని సమస్య పరిష్కారించాలంటే ఇబ్బందిగా ఉందని గ్రామస్థులు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. అలాగే గ్రామంలో ఇళ్లస్థలాలు లేక చాలా ఇబ్బందిపై దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని సీహెచ్ నర్సయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో-ఆప్షన్ మెంబరు కొండబాబు, ఎంపీటీసీ వరలక్ష్మి, ఏపీవో నానిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చీడికాడలో.. పేదకోసం ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ప్రజలవద్దకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని దగ్గరుండి పరిష్కరించడమే జన్మభూమి లక్ష్యమని ఎంపీపీ కుచ్చు కళావతి అన్నారు. గురువారం అప్పలరాజుపురంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించి మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఆమె అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిల్లో అధికారులు వారానికి ఒకరోజైన గ్రామాల్లో పర్యటించి ప్రజలకు చికిత్సలు అందించాలన్నారు. చంద్రన్న భీమా కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని ఆమె అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్‌ఎం గ్లాడ్స్, జెడ్పీటీసీ పి.సత్యవతి, సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి


జన్మభూమి వేదికపై ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అనిత

కోటవురట్ల, న్యూస్‌లీడర్ :
ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి, మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తుందని పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. గురువారం మండలంలో లింగాపురం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫించన్లు ,కొత్త రేషన్ కార్డులు ఇళ్లు, కావాలసిన వారు జన్మభూమి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. మండల శాఖ అదికారులు అందరూ మీ గ్రామానికి వచ్చి యున్నారని మీ సమస్యలు ఏమైనా గాని ఒక ధరఖాస్తు ద్వారా అధికారులకు అందజేయాలన్నారు. లింగాపురం గ్రామంలో రూ 90 లక్షలు రైతు రుణమాఫీ జరిగిందన్నారు. ప్రతి పేద వాడు నెలకు రూ 10 వేల సంపాదించుకొనేలా చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు జేస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అన్నారు. కొత్తగా అర్హులైన ఫించను దారులకు ఫిబ్రవరి నుండి ఫించను అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం రేషన్ కార్డులు ,విధ్యార్థులకు ఉపకార వేతనాలు ఆమె చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి .అయ్యపురెడ్డి వరహాలమ్మ, ఎం.పి.టి.సి, రమణ, తహాశీల్దారు శ్రీనివాస్ ,ఎం.పి.డివో కళ్యాణి, సమన్వయ అధికారి శ్రీధర్ , గ్రామ సర్పంచ్ పోలమ్మ మండల టిడిపి అధ్యక్షుడు లాలం కాశీ నాయుడు వివిధ శాఖల అదికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

వాడ్రాపల్లిలో పేదలకు దుప్పట్లు పంపిణీ


పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మునగపాక, న్యూస్‌లీడర్:
మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో పేదలకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని అనకాపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు కొణతాల లక్ష్మీనారాయణ(పెదబాబు) చేతులమీదుగా వీటిని పంపిణీ చేశారు. కొణతాల అభిమాని దాడి చిన్నారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలసాల కిషోర్, పెంటకోట రమణబాబు, కాండ్రేగుల చందు, ఆదారి గణపతి అచ్చియ్యనాయుడు, నేమాల పూర్ణశంకరరావు, దాడి నాగరాజు, సింహాద్రి, కొణతాల అభిమానులు పాల్గొన్నారు.

కట్టడాల క్రమబద్ధీకరణకు

మూడు నెలల గడువు


స్టేషన్‌రోడ్డులో కొలతలు కొలుస్తున్న ఏసీపీ అమ్మాజీరావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా స్టేషన్‌రోడ్డులో గురువారం ఉదయం ఏసీపీ అమ్మాజీరావు తమ సిబ్బందితో కలిసి కొలతలను వేశారు. 50అడుగులకే స్టేషన్‌రోడ్డు విస్తరణ పనులను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రైవేట్ కన్సల్‌టెన్సీ టోటల్ స్టేషన్ సర్వే ద్వారా స్టేషన్‌రోడ్డు విస్తరణకు సంబంధించిన మ్యాప్‌ను తమకు అందజేయడం జరిగిందని, ఈ మ్యాప్‌ను అనుసరించి గ్రౌండ్‌పై ఫిజికల్ వెరిఫికేషన్ చేయడం జరుగుతుందని అమ్మాజీరావు తెలిపారు.

బీపీఎస్‌కు మరో మూడు నెలలు గడువు...

కట్టడాల క్రమబద్ధీకరణకు బీపీఎస్‌లో మరో మూడు నెలలు రాష్ట్ర ప్రభుత్వం గడువు ఇవ్వడం జరిగిందని ఏసీపీ అమ్మాజీరావు అన్నారు. వాస్తవంగా 2017 డిసెంబర్ 31తో గడువు పూర్తయినప్పటికీ మరో మూడు నెలలు పొడిగించడం జరిగిందని, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని అమ్మాజీరావు కోరారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ తిరుపతిరావు, అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా మంజూరైన పింఛన్లపై విజిలెన్స్ విచారణ జరిపించాలి: సీపీఐ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ఆధార్‌కార్డులో వయసులు మార్చి తప్పు వయో నిర్ధారణ, డాక్టర్ సర్టిఫికేట్లను అనర్హులను వృద్ధాప్య పింఛన్లకు ఎంపిక చేశారని వీటిపై విజిలెన్స్ విచారణ జరిపి తక్షణమే వారిని తొలగించాలని సీపీఐ పార్టీ డిమాండ్ చేసింది. అధికార పార్టీకి చెందిన కిందస్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు సిఫార్సులతో అవగాహన కుదుర్చుకొని ఆధార్‌కార్డులలో వయస్సులు మార్చుకొని అనర్హులకు పింఛన్లకు ఎంపిక చేయడం అన్యాయమన్నారు. ఈవిధంగా ఒక్కొక్కరి నుంచి మూడు వేల నుంచి నాలుగువేల రూపాయల వరకు అధికారపార్టీ నాయకులు వసూలు చేశారన్నారు.భారీ కుంభకోణంకు తెరతీసిన మీసేవా కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు వైఎస్ భద్రం, తాకాశి వెంకటేశ్వరరావు, కోన లక్ష్మణ్, కోరిబిల్లి శంకర్, శ్రీరాందాసు అబ్బులు పాల్గొన్నారు.

డైట్‌లో 5 నుంచి వసంతోత్సవాలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
పట్టణంలోని డైట్ ఇంజనీరింగు కళాశాలలో ఈ నెల ఐదు, ఆరు, తేదీల్లో 11వ వసంత ఉత్సవాన్ని డైట్ ఉత్సవం అనే పేరుతో నిర్వహించడం జరుగుతుందని దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగు కళాశాల కరస్పాం డెంట్ దాడి రత్నాకర్ తెలిపారు. ఈ ఉత్సవాన్ని డైట్ ఉత్సవ్ అని దామోదర సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ ఉపకులపతి ప్రొఫెసర్ వి.కేశవరావు ప్రారంభిస్తారని తెలిపారు. ఐదవ తేదీన జరిగే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ వల్లి కుమారి విశిష్ట అతిథిగా పాల్గొంటారన్నారు. ఆరవ తేదీన జరిగే ముగింపు వేడుకలకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా, అనకాపల్లి శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ విశిష్ట అతిథిగా పాల్గొంటారని తెలిపారు.

అన్నివర్గాల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం


గర్భిణీలకు సామూహిక సీమంతాలు చేస్తున్న దృశ్యం

మునగపాక, న్యూస్‌లీడర్:
అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ ఎంపీపీ ఆదారి మంజు అన్నారు. మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో నిర్వహించారు. దీనిలో భాగంగా ముందుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గర్భిణీలకు సామూహిక సీమంతాలు చేశారు. అనంతరం ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు వివరించారు. అలాగే ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఎంపీడీవో డి.శాంతకుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, తహసీల్దార్ జి.రాంబాబు, మళ్ల వరహా నరసింగరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కొణతాల జన్మదిన వేడుకలు


ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మునగపాక, న్యూస్‌లీడర్:
మాజీ మంత్రి కొణతాల జన్మదిన వేడుకలను గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే జన్మదిన కేక్‌కట్‌చేసి అందరికీ పంపిణీ చేశారు. అదేవిధంగా వాడ్రాపల్లి గ్రామంలోని పేదలకు అనకాపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు కొణతాల లక్ష్మీనారాయణ(పెదబాబు) చేతులమీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఇంకా పలు గ్రామాల్లో భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు పెంటకోట రమణబాబు, రైతు సంఘం కార్యదర్శి ఆదారి గణపతి అచ్చియ్యనాయుడు, సుజల స్రవంతి సాధన సమితి ఉపాధ్యక్షులు కాండ్రేగుల చందు, మాజీ సర్పంచ్ నేమాల పూర్ణశంకరరావు, వేగి కృష్ణ, వెలగా జగన్నాథరావు, వేగి పరదేశినాయుడు, దాడి వీరబాబు, బొడ్డేడ శ్రీరామ్, పెంటకోట శ్రీను, కొణతాల అభిమానులు పాల్గొన్నారు.

మాడుగులలో.. మాడుగుల బస్టాండ్ ఆవరణలో గురువారం ఉదయం చీడికాడ జెడ్పీటీసీ పి.సత్యవతి, పీవీజీ కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన పేరున కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. అనంతరం కొణతాల రామకృష్ణపేరున మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలోను, దేవీ ఆలయంలోను ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొణతాల అభిమానులు దంగేటి సూర్యారావు, కోటి వరహాలరాజు, కనిశెట్టి నగేష్, గౌరీపట్నపు జగన్నాథరావు, భీమరశెట్టి పైడియ్యనాయుడు, యల్లపు రాము, పుట్టా బలరామ్ పాల్గొన్నారు.

సురభి నాటక ప్రదర్శనలకు విశేష ఆదరణ


జై పాతాళభైరవి నాటకంలోని దృశ్యం

మునగపాక, న్యూస్‌లీడర్:
మండలంలోని మునగపాక గ్రామంలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న ప్రఖ్యాతిగాంచిన సురభి నాటక ప్రదర్శనలకు విశేష ఆదరణ లభిస్తోంది. దీనిలో భాగంగా బుధవారం రాత్రి ప్రదర్శించిన జై పాతాళ భైరవి నాటకం కళాభిమానులను మైమరపించే విధంగా ప్రదర్శించారు. ఈ నాటకంలోని భారీ గుహ సెట్టింగ్, గగుర్పాటు కలిగించే సన్నివేశాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ నాటక ప్రదర్శనలు తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో కళాభిమానులు విచ్చేస్తున్నారు. అలాగే విధంగా నాటక ప్రదర్శనలలో భాగంగా ఆఖరి రోజు గురువారం రాత్రి 7 గంటలకు మాయాబజార్ అనే నాటకం ప్రదర్శించబడుతుందని నిర్వాసిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి(సురభి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పెంటకోట రమణబాబు, ఆదారి గణపతి అచ్చియ్యనాయుడు, కాండ్రేగుల చందు, నేమాల పూర్ణశంకరరావు, పెంటకోట రాము తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు నిరాకరిస్తే చర్యలు

ఎన్టీఆర్ వైద్య సి.ఇ.ఒ డాక్టర్ రవి

ఎస్ .రాయవరం, న్యూస్‌లీడర్:
ఎన్టీఆర్ వైద్యసేవలు అనుసంధానం కలిగిన ఆసుపత్రులు అన్ని రకాల జబ్బులకు వైద్యం అందించాలి, లేకుంటే చర్యలు తీసు కుంటామని ఎన్టీఆర్ వైద్య సి.ఇ.ఒ డా.రవి హెచ్చరించారు. బుధవారం పెదగుమ్ములూరు గ్రామంలో జరిగిన 5వ విడత జన్మభూమి కార్యక్రమానికి ప్రత్యేకాధికారిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డుదారులకు అన్ని రకాల చికిత్సలు అందించాలని, నిరాకరించిన ఎడల 104 నెంబరుకి ఫిర్యాదు చేయవచ్చన్నారు. అటువిమ్మట సంబంధిత ఆసుపత్రులను ప్యానెల్ నుండి తప్పించి తగుచ ర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాయకరావు పేట నియోజకవర్గంలో సుమారు 35 కిలోమీటర్ల జాతీల రహ దారి కలిగి ఉన్నందున తరుచూ రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయి. కాబట్టి దగ్గరలో ట్రామా సెంటర్ కలిగిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామన్నారు. అంతకు ముందు వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ పథకాల అమలు తీరు వివరించారు. గత జన్మభూమిలో వచ్చిన అర్జీలు, వాటి పరిష్కారానికై ఆయ శాఖాధికారులను ఎమ్మెల్యే అనిత అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఈ జన్మభూమిలో వచ్చిన ఫిర్యాదులపై ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి వినోద్‌రాజు, జడ్పీటీసి సభ్యులు బి.వరలక్ష్మి, సర్పంచి వి.కొండమ్మ, ఎంపిటీసి సభ్యులు బి.మాధురీదేవి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి పుష్పవతి, మండల ప్రత్యేకాధికారి కోటేశ్వర రావు, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఒ డి.స్వ రూపారాణి మరియు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ముందుకే సదరం శిబిరం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల

అచ్యుతాపురం, న్యూస్‌లీడర్:
అచ్యుతాపురం మండల కేంద్రంలో గురువారం శ్రీ ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో సదరం శిబిరం జరిగింది. ఈ శిబిరానికి ఎలమంచిలి నియోజకవర్గ పరిధిలోగల దివ్యాంగులకు ధృవపత్రాలు అందించదానికి ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. సదరం ధృవపత్రాలులేక పింఛన్లు, ఇతర రాయితీలు పొందలేకపోతున్నారని, గతంలో వీరంతా కేజీహెచ్‌కు వెళ్లి ధృవపత్రాలు తెచుకోవాల్సి వచ్చేదని ప్రజలందరికీ దగ్గరగా ఉండాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమానికి కేజీహెచ్‌కు చెందిన వివిధ శాఖల వైద్యులు వచ్చి తనిఖీలు నిర్వహించి అర్హత కలిగిన వారందరికీ ధృవ ప్రతాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చేకూరి శ్రీనివాసరాజు, జెడ్పీటీసీ జనపరెడ్డి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఎంపీటీసీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం



మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల రాజవీధిలో గురువారం ఉదయం ఎంపీటీసీ పాము లక్ష్మి నిధులు లక్షా 50వేల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నారు. ఈ పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం ఎంపీపీ నిధులతో పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని దీనిలో భాగంగానే ఇక్కడ సీసీ రోడ్డును నిర్మిస్తున్నామన్నారు. గతుకులతో నిండిన ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయడంపట్ల ఎంపీటీసీకి ఆ వీధి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి అప్పారావు, టైలర్ రమణ తదితరులు పాల్గొన్నారు.